RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

ఎడిటర్ : బూర్ల వెంకన్న కరీంనగర్ సంపుటి :17 సంచిక :286 బుధవారం, ఫిబ్రవరి 11, 2026, పేజీలు -20 వెల :5/-

## ఒవైసీ బ్రదర్స్ కి కల్వకుంట్ల
## కవిత కౌంటర్

తెలంగాణ పత్రిక ప్రతినిధి
అధికారం ఎక్కడ ఉంటే ఒవైసీ సోదరులు అక్కడ ఉంటారు కేసీఆర్ పదేళ్లు అధికారంలో ఉన్నప్పుడు కేసీఆర్‌తో ఉన్నారు. రేవంత్ అధికారంలోకి రాగానే ఆయనకు మద్దతు ఇస్తున్నారు. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్ కి మద్దతు ఇవ్వడం కోసం అభ్యర్థిని కూడా పెట్టలేదు

## వేములవాడ శివరాత్రి ఉత్సవాలకు
## సిఎంకు ఆహ్వానం



తెలంగాణపత్రిక ప్రతినిధి: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారి మహా శివరాత్రి జాతర మహోత్సవానికి ఆహ్వానించారు. మంత్రి కొండా సురేఖ, దేవాదాయ శాఖ కమిషనర్ హరీష్, ఆలయ ఈవో రమాదేవి, ఆలయ అర్చకులు. కలసి ఆహ్వాన పత్రిక అందచేశారు. అలాగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి 'కీసరగుట్ట మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు-2026' ఆహ్వానం అందజేసారు. ఈ రెండు ప్రాంతాల్లో శివరాత్రి ఉత్సవాలు విశేషంగా జరుగుతాయి. అందువల్ల వీటికి హాజరు కావాలని మంత్రి కొండా సురేఖ, దేవాదాయ శాఖ కమిషనర్ హరీష్ కోరారు.

## తెలంగాణలో నేడు మున్సిపల్
# ఎన్నికలు

తెలంగాణపత్రిక ప్రతినిధి: తెలంగాణ రాష్ట్రంలో బుధవారం మున్సిపల్ ఎన్నికలు జరుగ నున్నాయి. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల సంఘం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. అయితే నారాయణపేట్ జిల్లా మక్తల్ మున్సిపాలిటీలో ఆరోవార్డు ఎన్నికను రాష్ట్ర ఎన్నికల సంఘం వాయిదా వేసింది. బీజేపీ అభ్యర్థి ఎరుకలి మహదేవ్ ఆత్మహత్యతో ఎన్నికను రద్దు చేస్తున్నట్టు తెలిపింది. ఎన్నికలకు ఒక్క రోజు ముందే అభ్యర్థి ఆత్మహత్య చేసుకోవడం కలకలం రేపుతోంది. ఘటనా స్థలానికి వచ్చిన పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఇకపోతే ఎన్నికల సిబ్బంది తమ సరంజామాతో తమకు కేటాయించిన - మిగతా2లో



## ఇప్పుడు కెనడా వంతు
## వచ్చింది

తెలంగాణ పత్రిక ప్రతినిధి: కెనడా పై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విరుచుకుపడ్డారు. ఇప్పటి వరకు అమెరికా నుంచి పొందిన అన్ని ప్రయోజనాలకు ప్రతిఫలంగా తిరిగి తమకు మూల్యం చెల్లించాలని లేదంటే కఠిన - మిగతా2లో



## మహదేవప్ప మృతి అత్యంత
## బాధాకరం

మంత్రి బెదిరంపులే కారణమన్న రామచంద్ర రావు



తెలంగాణ పత్రిక ప్రతినిధి: మక్తల్‌లో భాజపా అభ్యర్థి మహదేవప్ప ఆత్మహత్య ఘటన తీవ్రంగా కలచి వేసిందని బిజెపి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు అన్నారు. ఇది అత్యంత - మిగతా2లో





## ఎన్నికల ప్రాంతాల్లో
## నేడు సెలవు

తెలంగాణపత్రిక ప్రతినిధి: తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. బుధవారం పోలింగ్ రోజును సెలవుగా ప్రకటించింది. - మిగతా2లో

## బైక్ పై ప్రమాదకర
## విన్యాసాలు

యువత తీరు పై సజ్జన్నార్ హెచ్చరికలు

తెలంగాణపత్రిక ప్రతినిధి:
బైక్ పై ప్రమాదకర విన్యాసాలు చేస్తున్న యువతకు హైదరాబాద్ సీపీ వీసీ సజ్జనార్ గట్టి వార్నింగ్ ఇచ్చారు. నగరంలో యువకులు బైక్ పై చేస్తున్న ప్రమాదకర - మిగతా2లో



## నేటి నుంచి ఆర్ఆర్‌బి
## పరీక్షలు

తెలంగాణ పత్రిక ప్రతినిధి: దేశ వ్యాప్తంగా ఉన్న రైల్వే రీజియన్లలో ఆర్ఆర్‌బీ సెక్షన్ కంట్రోలర్ పరీక్ష బుధవారం నుచి ప్రారంభంకానుంది. ఇందుకు సంబంధించి మాక్ టెస్టులను రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డు తాజాగా అందుబాటులోకి తీసుకువచ్చింది. ఈ పరీక్షకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు డైరెక్ట్ లింక్ - మిగతా2లో

RRB
Railway Recruitment Board

## మహదేవప్ప మృతికి
## రేవంత్ దే బాధ్యత

మండిపడ్డ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

తెలంగాణపత్రిక ప్రతినిధి: మక్తల్ బీజేపీ అభ్యర్థి మహదేవప్ప మృతికి సీఎం రేవంత్ బాధ్యత వహించాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. ఎన్నికల సంఘం విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కిషన్ రెడ్డి కోరారు. అతను అర్థాంతరంగా ఎందుకు ఆత్మహత్య చేసుకున్నాడన్న దానిపై అనుమానాలు ఉన్నాయని అన్నారు. ఈ మేరకు ముఖ్యమంత్రి - మిగతా2లో



## ఎన్నికలకు ఒకరోజు ముందు
## అనూహ్య ఘటన

మక్తల్ ఆరోవార్డు బిజెపి అభ్యర్థి మహదేవప్ప ఆత్మహత్య

తెలంగాణ పత్రిక ప్రతినిధి:
ఎన్నికల ప్రచారం ప్రశాంతంగా ముగిసి ఎన్నికలకు ఒకరోజు ముందు అనూహ్య ఘటన చోటు చేసుకుంది. నారాయణపేట జిల్లా మక్తల్ ఆరోవార్డు నుంచి పోటీ చేస్తున్న ఎరుకలి మహాదేవప్ ఆత్మహత్య సంచలనం కలిగించింది. ఇందుకు నిరసనగా బిజెపి భగ్గుమంది. ప్రత్యర్థుల వేధింపుల వల్లనే మహదేవప్ప



ఆత్మహత్యకు పాల్పడ్డారని ఆరోపించింది. సిఎం రేవంత్ రెడ్డి ప్రోద్బలంతో కాంగ్రెస్ కిడ్నాప్‌లకు, బెదరింపులకు పాల్పడిందని - మిగతా2లో



## సిద్దిపేటకే నిధులు విడుదలలో
## ఆంతర్యం

హరీష్, రేవంత్ మధ్య ఉన్న బంధం ఏమిటో
మరోమారు విమర్శలు గుప్పించిన కవిత 2లో

## రిటైర్డ్ ఉద్యోగుల బెనిఫిట్స్
## ఆపడం సరికాదు

తెలంగాణపత్రిక ప్రతినిధి: రిటైర్డ్ ఉద్యోగులకు తక్షణమే బకాయిలు చెల్లించాలని కేంద్రమంత్రి బండి సంజయ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆయన లేఖ రాశారు. 'సీఎం గారూ... మీకు మానవత్వం ఉందా?' అని ప్రశ్నించారు. విశ్రాంత - మిగతా2లో



## స్పీకర్ ఓంబిర్లా పై
## అవిశ్వాసం

నోటీసులు ఇచ్చిన కాంగ్రెస్ తదితర పార్టీలు



తెలంగాణపత్రిక ప్రతినిధి: లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాపై విపక్ష ఎంపీలు అవిశ్వాస తీర్మానం నోటీసులు ఇచ్చారు. మంగళవారం మధ్యాహ్నం కాంగ్రెస్ ఎంపీలు లోక్‌సభ సెక్రటరీ జనరల్‌కు నోటీసులు అందజేశారు. - మిగతా2లో

## ఇప్పడ కెనడా వంతు వచ్చింది

-మొదటిపేజీ తరువాయి

తమ నుంచి పొందిన వాటికి పూర్తి పరిహారం చెల్లించేవరకు కెనడాలోని ఒంటారియో ప్రావిన్స్‌ను అమెరికాలోని మిచిగాన్‌తో కలిపే గోర్డీ హోవే అంతర్జాతీయ వంతెన ను బ్లాక్ చేస్తామని బెదిరించారు. 2014 లో అప్పటి అమెరికా అధ్యక్షుడు ఒబామా తెలివి తక్కువగా ఆలోచించి ఈ వంతెన నిర్మాణానికి కావల్సిన మినహాయింపులు ఇచ్చారని ట్రంప్ విమర్శించారు. వంతెన నిర్మాణానికి అయిన ఖర్చులో సగమైనా అమెరికాకు చెల్లించాలని, లేదా వంతెనపై ఇరుదేశాలకు సమాన యాజమాన్య హక్కులు కలిగి ఉండేలా చర్యలు తీసుకోవాలని కెనడాకు సూచించారు. వాణిజ్య ఒప్పందాల విషయంలో ఇరుదేశాల మధ్య ఇటీవల తలెత్తిన విభేదాల గురించి ట్రంప్ మాట్లాడారు. ఎన్నో ఏళ్లుగా తమ దేశం నుంచి పాల ఉత్పత్తులను దిగుమతి చేసుకోవడానికి కెనడా వసూలు చేస్తున్న సుంకాలు ఆమోదయోగ్యమైన రీతిలో లేవని ట్రంప్ మండిపడ్డారు. అమెరికాను కాదని చైనాతో వ్యాపారం చేసేందుకు ఆ దేశం మొగ్గు చూపడాన్ని ఆయన తప్పుబట్టారు. దీనికి వారు మూల్యం చెల్లించుకుంటారని అన్నారు. వంతెన ప్రాజెక్టుకు సంబంధించిన వెబ్‌సైట్ ప్రకారం డెట్రాయిట్ నది పై ఏర్పాటు చేసిన గోర్డీ హోవే అంతర్జాతీయ వంతెనను కెనడియన్ ప్రభుత్వానికి చెందిన విండ్సర్–డెట్రాయిట్ బ్రిడ్జ్ అథారిటీ అనే సంస్థ నిర్మించింది. దీనికి అక్కడి ప్రభుత్వమే నిధులు సమకూర్చింది. ఈ ఏడాదిలో దీనిని ప్రారంభించడానికి చర్యలు తీసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో ట్రంప్ హెచ్చరికలు చేయడం గమనార్హం. అయితే ట్రంప్ ప్రకటన పై కెనడా ప్రభుత్వం నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు.

## మహదేవప్ప మృతి అత్యంత బాధాకరం

-మొదటిపేజీ తరువాయి

ఇది అత్యంత భాధాకరమని.. ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు. మహదేవప్ప ఆత్మహత్యకు కాంగ్రెస్ అహంకార పూరిత రాజకీయాలు, మాఫియా బెదిరింపులే కారణంగా తెలుస్తోందన్నారు. స్థానిక మంత్రి శ్రీహరి, ఆయన అనుచరుల వేధింపులు తట్టుకోలేకే భాజపా అభ్యర్థి బలవన్మరణానికి పాల్పడినట్లు ఆరోపణలు ఉన్నాయని చెప్పారు. అధికార మత్తులో కాంగ్రెస్ పార్టీ ప్రజాస్వామ్యాన్ని కాలరాస్తోంది. అహంకారపూరిత రాజకీయ నాయకుడి వేధింపులకు నిండు ప్రాణం బలైంది. ఈ ఘటనకు కారణమైన మంత్రి శ్రీహరిని తక్షణమే అరెస్ట్ చేయాలి. ఆయన్ను మంత్రివర్గం నుంచి తొలగించాలి. ఈ ఘటన పై ప్రభుత్వం నిష్పక్షపాత విచారణ జరపాలి. లేనిపక్షంలో భాజపా కార్యకర్తల ఆగ్రహ జ్వాలలకు గురికాక తప్పదు. దోషులు ఎంతటి వారైనా వదిలిపెట్టకూడదు. మహదేవప్ప కుటుంబానికి న్యాయం జరిగే వరకు భాజపా పోరాటం చేస్తుంది‘ అని రామచందర్‌రావు అన్నారు.

## ఎన్నికల ప్రాంతాల్లో నేడు సెలవు

-మొదటిపేజీ తరువాయి

అంతేకాకుండా, మున్సిపాలిటీల పరిధిలో పనిచేసే ఉద్యోగులు, కార్మికులకు ఈ సెలవు వర్తించనుంది. ఈ మేరకు మంగళవారం రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఓటు హక్కు వినియోగించుకునేందుకు అవకాశం కల్పిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఎన్నికలు జరిగే మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల పరిధిలో మాత్రమే ఈ సెలవు వర్తించనుంది. తెలంగాణ వ్యాప్తంగా ఒకే విడతలో మున్సిపల్ ఎన్నికలు జరుగనున్నాయి. రాష్ట్రంలోని 116 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్లకు పోలింగ్ జరుగనుంది. మొత్తం 12,930 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. ఎన్నికల కోసం 8,203 పోలింగ్ కేంద్రాలు, 16,301 బాలెట్ బాక్సులను ఎన్నికల సంఘం సిద్ధం చేసింది. ఫిబ్రవరి 11 ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ జరగనుంది. ఫిబ్రవరి 13న ఫలితాలను ప్రకటించనున్నారు. పోలింగ్ కోసం ఎన్నికల కమిషన్ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. పోలింగ్ సమయంలో మద్యం షాపులు మూసేయడంతో పాటు, కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకోనున్నారు. ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని అధికారులు కోరుతున్నారు.

## బైక్ పై ప్రమాదకర విన్యాసాలు

-మొదటిపేజీ తరువాయి

వాహనాలను బాధ్యతాయుతంగా నడపాలని సూచించారు. బైక్ మీద చేసే ఈ చిత్రవిచిత్రమైన విన్యాసాలు చూడటానికి థ్రిల్లింగ్‌గా అనిపించవచ్చని.. కానీ అవి క్షణాల్లో ప్రాణాలకు ముప్పు తెచ్చిపెడతాయని ఆయన హెచ్చరించారు. బైక్ మీద చేసే విన్యాసం.. నూరేళ్ల ఆయుష్షుకు వినాశనం అంటూ ఆయన పేర్కొన్నారు. చిన్న ప్రమాదం జరిగినా జీవితాంతం మంచానపడాల్సి వస్తుందని సీపీ అన్నారు. అంతేకాకుండా, మీ వల్ల ఇతరులు కూడా ప్రమాదాలబారిన పడొచ్చని తెలిపారు. సోషల్ మీడియాలో లైకులు, వ్యూస్ కోసం.. రోడ్డు మీద హీరోయిజం చూపించాలనే ఆశతో భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని సజ్జనార్ సూచించారు. బైక్ పై స్టంట్లు చేస్తూ వెనుక కూర్చున్న వ్యక్తుల ప్రాణాలను కూడా రిస్క్‌లో పెడుతున్న ఈ చర్యలు చట్టరీత్యా నేరమన్నారు. ఇలాంటి వాటి వల్ల కేసుల పాలై సమస్యలను కొని తెచ్చుకోవద్దని హెచ్చరించారు. 'బాధ్యతగా డ్రైవ్ చేయండి' అంటూ సీపీ సజ్జనార్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

## నేటి నుంచి ఆర్ఆర్‌బి పరీక్షలు

-మొదటిపేజీ తరువాయి

అభ్యర్థులు ఆన్‌లైన్ ద్వారా ఎలాంటి పాస్‌వర్డ్ లేకుండా ఈ ఉచిత మాక్ టెస్టును ఉపయోగించుకోవచ్చు. 11,12 తేదీల్లో ఆన్‌లైన్ విధానంలో ఆర్ఆర్‌బీ సెక్షన్ కంట్రోలర్ పరీక్షలు జరగనున్నాయి. ఈ మేరకు అడ్మిట్ కార్డులను సైతం ఇప్పటికే బోర్డు వెబ్‌సైట్‌లో పొందుపరిచింది. కాగా భారత ప్రభుత్వ రైల్వే మంత్రిత్వ శాఖ, రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డు దేశ వ్యాప్తంగా గల అన్ని రైల్వే జోన్లలో మొత్తం 368 పోస్టులతో సెక్షన్ కంట్రోలర్ పోస్టుల భర్తీకి ఈ నియామక ప్రక్రియ చేపట్టింది. డిగ్రీతో ఈ నియామకాలను భర్తీ చేయనుంది. రామన్ యూనివర్సిటీ ఎంట్రన్స్ టెస్ట్ (సీయూఈటీ యూజీ 2026) పరీక్షకు సంబంధించి దరఖాస్తుల సవరణకు ఫిబ్రవరి 11 వరకు అవకాశం ఇచ్చింది. దరఖాస్తుల్లో తప్పుల సవరణకు రేపటితో గడువు ముగియనుంది. ఇక సీయూఈటీ యూజీ ప్రవేశ పరీక్ష మే 11 నుంచి 31 మధ్య ఆన్‌లైన్ విధానంలో దేశ వ్యాప్తంగా పలు పరీక్ష కేంద్రాల్లో జరగనుంది. ఈ పరీక్ష ద్వారా కేంద్రీయ విశ్వవిద్యాలయాలు, ఇతర విద్యాసంస్థల్లో 2026-27 విద్యాసంవత్సరానికి పలు యూజీ కోర్సుల్లో ప్రవేశాలు కల్పిస్తారు.

# తెలంగాణలో నేడు మున్సిపల్ ఎన్నికలు

-మొదటిపేజీ తరువాయి

ఇకపోతే ఎన్నికల సిబ్బంది తమ సరంజామాతో తమకు కేటాయించిన బూతలకు చేరుకున్నారు. రాష్ట్రంలోని 116 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్ల పరిధిలో బుధవారం పోలింగ్ జరుగనున్నది. ఉదయం 7 గంటల నుంచే పోలింగ్ పక్రియ ప్రారంభంకానున్నది. సాయంత్రం 5 వరకు పోలింగ్ జరగనుంది. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల సంఘం ఇప్పటికే అన్ని ఏర్పాట్లను పూర్తిచేసింది. ఈ నెల 13న ఓట్ల లెక్కింపుతో ఫలితాలు వెల్లడికానున్నాయి.. ఆ రోజే నగర, పట్టణ ప్రజానీకం ఎవరి వైపు మొగ్గు చూపిందనే ఉతంఠకు తెరపడనున్నది. జిల్లాలవారీగా ఏర్పాటు చేసిన పంపిణీ కేంద్రాల నుంచి బ్యాలెట్ బాక్సులు, ఎన్నికల సామగ్రిని ఆయా పోలింగ్ కేంద్రాలకు మంగళవారం తరలించారు. ఎన్నికల సిబ్బంది ఇప్పటికే తమకు కేటాయించిన కేంద్రాలకు వాహనాల్లో వెళ్లారు. ఎన్నికలు జరిగే పురపాలికల్లో పోలీసులు గట్టి భద్రత ఏర్పాటు చేశారు. అలాగే సమస్యాత్మక ప్రాంతాల్లో అవాంఛనీయ ఘటనలు జరుగకుండా భారీ భద్రత ఏర్పాటు చేశారు.బ్యాలెట్ బాక్సులు, పత్రాలను పోలీస్ భద్రత నడుమ స్ట్రాంగ్ రూమ్‌ల నుంచి రాష్ట్రంలోని డిస్టిబ్యూషన్ కేంద్రాలకు ఎన్నికల అధికారులు తరలించారు. అక్కడి నుంచి మంగళవారం ప్రతి పోలింగ్ కేంద్రానికి తరలించారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు రాష్ట్రవ్యాప్తంగా వేల సంఖ్యలో పోలీసు బలగాలను మోహరించారు. సమస్యాత్మక, అతి సమస్యాత్మక కేంద్రాలను గుర్తించి అకడ సీసీ కెమెరాలు, వెబ్ కాస్టింగ్ సౌకర్యం కల్పించారు. ఓటర్లు ఎన్నికల సంఘం సూచించిన 12 రకాల గుర్తింపు పత్రాల్లో ఏదైనా ఒకటి వెంట తెచ్చుకోవాల్సి ఉంటుంది. 11న జరుగనున్న మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల సాధారణ ఎన్నికల ఏర్పాట్ల పై ఉన్నతాధికారులతో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణికుముదిని ఇప్పటికే వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. పోలింగ్ పక్రియ కోసం సిబ్బంది నియామకం, వారికి అందించిన శిక్షణపై సమీక్షించారు. ఎన్నికలు సజావుగా సాగేందుకు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. డిజిపి కూడా పోలీస్ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు.

# మహదేవప్ప మృతికి రేవంత్‌దే బాధ్యత

-మొదటిపేజీ తరువాయి

మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ గెలుపు ఖాయమని కిషన్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. తలాతోకా లేకుండా రేవంత్ మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ముఖ్యమంత్రి స్థానంలో ఉంటూ రెండేళ్లుగా మాటలతో కాలయాపన చేశారని.. ఏం చేస్తారో చేతల్లో చూపించాలన్నారు. ఇచ్చిన మాటపై నిలబడే శక్తి లేకపోతే రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఇకపోతే తన పేరును మార్చి పిలుస్తున్నారని ఫైర్ అయ్యారు. 'మీరు రేవంత్ ఖాన్ అని మార్చుకోండి.. మాకు అభ్యంతరం లేదు. కానీ.. మా తల్లి పెట్టిన పేరు మార్చడానికి మీరెవరు? మాపై వ్యక్తిగత విమర్శలు సరికాదు. మీకు దెయ్యాలు.. దేవతల్లా కనపడవచ్చు. మజ్లిస్‌తో మీరు కాపురం చేసినన్నాళ్లూ.. మేం నిప్పులు పోస్తాం' అని కిషన్ రెడ్డి వ్యాఖ్యానించారు. తెలంగాణలో అన్ని స్థానాల్లో ఎంఐఎం ఎందుకు పోటీ చేయలేదని కేంద్ర మంత్రి ప్రశ్నించారు. తాను ఎవ్వరికీ దత్తపుత్రుడ్ని కాదని ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. మాజీ సీఎం కేసీఆర్, ప్రస్తుత సీఎం రేవంత్‌రెడ్డి మధ్య ఏవైనా విభేదాలుంటే వారే తేల్చుకోవాలని, తనను మధ్యలో లాగడం ఎందుకని ప్రశ్నించారు. తన గురించి తప్పుగా మాట్లాడటం సరికాదన్నారు. కేసీఆర్‌ను అరెస్ట్ చేయకుండా కిషన్ రెడ్డి పేరు మారుస్తానని అంటున్నారని కేంద్ర మంత్రి మండిపడ్డారు. కేసీఆర్‌ను అరెస్ట్ చేస్తే కేంద్ర ప్రభుత్వం అడ్డురాకుండా చూసే బాధ్యత తనదని స్పష్టం చేశారు. సోనియా గాంధీ, రాహుల్, ప్రియాంక గాంధీ.. ఒక్క రోజూ కేసీఆర్‌కు వ్యతిరేకంగా మాట్లాడలేదని విమర్శించారు. తామెప్పుడూ బీఆర్ఎస్‌తో కలవలేదని తేల్చిచెప్పారు. గతంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు.. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో కలిసి పోటీ చేశాయని గుర్తుచేశారు. ఇప్పుడేమీ చేయలేక తనపై ఆడి పోసుకుంటున్నారని మండిపడ్డారు. కేసీఆర్‌పై చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత రేవంత్ రెడ్డిదా? కిషన్ రెడ్డిదా.? అనేది తెలంగాణ సమాజం ఆలోచించాలన్నారు.

# ఎన్నికలకు ఒకరోజు ముందు అనూహ్య ఘటన

-మొదటిపేజీ తరువాయి

సిఎం రేవంత్ రెడ్డి ప్రోద్బలంతో కాంగ్రెస్ కిడ్నాప్‌లకు, బెదరింపులకు పాల్పడిందని ఆరోపిస్తూ...నిరసనగా హైదరాబాద్ డీజీపీ కార్యాలయ ముట్టడికి బీజేపీ పిలుపునిచ్చింది. దీంతో లక్డీకపూల్ లోని డీజీపీ కార్యాలయం ముందు భారీగా పోలీసులు భారీగా మోహరించారు. ఇకపోతే లోక్‌సభలో కిషన్ రెడ్డి, రాజ్యసభలో డాక్టర్ లక్ష్మణ్ ఈ అంశాన్ని లేవనెత్తారు. సిఎం రేవంత్ రెడ్డి బెదరింపులకు పాల్పడుతున్నారని, ప్రత్యర్థులు భయంతో వణికేలా చేస్తున్నారని రాజ్యసభలో లక్ష్మణ్ ఆరోపించారు. రాష్ట్రంలో పరిస్థితులు దారుణంగా ఉన్నాయని లోక్‌సభలో కిషన్ రెడ్డి ఆరోపించారు. ఇక హైదరాబాద్‌లో డిజిపి ఆఫీస్ ముందు బిజెపి ఆందోళనకు దిగింది. మహదేవప్ప మృతితో బిజెపి శ్రేణులు భారీగా తరలివచ్చి డీజీపీ ఆఫీసు దగ్గర ఉద్రిక్తత నెలకొంది. బీజేపీ డీజీపీ ఆఫీసు ముట్టడికి యత్నించింది. దీంతో లక్డీకపూల్ లోని డీజీపీ ఆఫీసు దగ్గరకు బీజేపీ కార్యకర్తలు భారీగా తరలివచ్చారు. డీజీపీ కార్యాలయంలోకి చొచ్చుకుని వెళ్లేందుకు యత్నించారు. బారికేడ్లు దూకేందుకు యత్నించారు.దీంతో పోలీసులు వారిని అడ్డుకున్నారు. పలువురు బీజేపీ కార్యకర్తలను అదుపులోకి తీసుకుని వాహనాల్లో తరలించారు. పలవురిని అరెస్ట్ చేశారు. ÷ాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికలు ఫిబ్రవరి 11న జరగనుండగా.. మక్తల్ మున్సిపాలిటీలో 6 వార్డ్ బీజేపీ అభ్యర్థి ఎరుకలి మహాదేవప్ప ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు.. మహదేవప్ప మృతితో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరవుతున్నారు. ప్రత్యర్థుల వేధింపులతోనే మహదేవప్ప ఆత్మహత్య చేసుకున్నాడని అతడి కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. ఎన్నికలకు ఒక్క రోజు ముందే అభ్యర్థి ఆత్మహత్య చేసుకోవడం కలకలం రేపుతోంది. ఘటనా స్థలానికి వచ్చిన పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ కేసుపై దర్యాప్తు జరుగుతోందని డీజీపీ శివధర్ రెడ్డి చెప్పారు.

# రిటైర్డ్ ఉద్యోగుల బెనిఫిట్స్ ఆపడం సరికాదు

-మొదటిపేజీ తరువాయి

విశ్రాంత ఉద్యోగులకు బెనిఫిట్స్ చెల్లించకుండా మానసిక వేదనకు గురి చేయడం న్యాయమా అని ప్రశ్నించారు. రిటైర్డ్ అయ్యి రెండేళ్లయినా.. వారి బకాయిలను ఇంకా చెల్లించకపోవడం దుర్మార్గమని మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా 61 మంది విశ్రాంత ఉద్యోగులు తనువు చాలించారని.. వారి చావులకు ఎవరు బాధ్యులని లేఖలో ప్రస్తావించారు. ప్రభుత్వ, విశ్రాంత ఉద్యోగులను రాష్ట్ర సర్కార్ ప్రాధాన్యం లేని కేటగిరీలుగా భావిస్తోందా అని బండి సంజయ్ నిలదీశారు. ప్రభుత్వ తీరు తెలంగాణకు మాయని మచ్చ అని విమర్శించారు. జీవితం మలి సంధ్యలో ప్రశాంతమైన జీవితాన్ని గడపాల్సిన రిటైర్డ్ ఉద్యోగులను రాష్ట్ర ప్రభుత్వమే మానసిక వేదనకు గురిచేస్తుండటం క్షమించరానిదన్నారు. ముక్కూమొహం తెలియని వృద్ధులు కష్టాల్లో ఉంటేనే చేతనైనంత సాయం చేయాలని భావించే గొప్ప మానవతా హృదయం ఉన్న తెలంగాణ సమాజం మనదని ఆయన చెప్పుకొచ్చారు.ఉద్యోగ విరమణ చేసిన వెంటనే వారికి బెనిఫిట్స్ అన్నింటినీ చెల్లించి సగౌరవంగా సన్మానించి పంపాల్సిన బాధ్యత ప్రభుత్వానికి లేదా అని కేంద్ర మంత్ర్ి÷ర్ అయ్యారు. దీనిని తక్షణమే అత్యంత ప్రాధాన్య అంశంగా తీసుకుని వారి బకాయిలను చెల్లించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్దఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ప్రభుత్వం దిగొచ్చే వరకు హైదరాబాద్ నడిబొడ్డున దీక్ష చేసేందుకు వెనకాడబోమని బండి సంజయ్ స్పష్టం చేశారు.

## సిద్దిపేటకే నిధులు విడుదలలో ఆంతర్యం

-మొదటిపేజీ తరువాయి

మున్సిపల్ బూతుల వర్షం ఆగిపోవడం సంతోషంగా ఉందని కల్వకుంట్ల కవిత అన్నారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారం చూశాక.. పార్టీ గుర్తులు లేకుండా ఎన్నికలు జరిగితే బాగుండేదని కవిత అభిప్రాయపడ్డారు. ముఖ్యమంత్రి సొంత జిల్లాలో మంచినీరు, పారిశుధ్యం లోపిస్తోందని, ఈ అంశాలపై ఎన్నికల ప్రచారంలో చర్చ జరగలేదని ఆమె వ్యాఖ్యానించారు. మున్సిపల్ ఎన్నికల్లో మంచి వ్యక్తులను ఎన్నుకోవాలని ప్రజలకు సూచించారు. కేవలం సిద్ధిపేట మున్సిపాలిటీకి మాత్రమే నిధులు మంజూరు అయ్యాయని.. హరీష్ రావు, ముఖ్యమంత్రికి మధ్య ఏముందో అర్థం చేసుకోవాలని కవిత అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సంపద సృష్టించకుండా.. ఆస్తులను అమ్ముతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాబోయే బడ్జెట్‌లో అన్ని వర్గాలకూ న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. 50 శాతం మంది రైతులకు ఇంకా రుణమాఫీ చేయలేదని వెల్లడించారు. రుణమాఫీపై చర్చకు తాము సిద్ధమని.. సచివాలయాలనికి రమ్మంటారా.. ముఖ్యమంత్రి సొంత జిల్లాకు రమ్మంటారా అంటూ ప్రశ్నించారు. ముఖ్యమంత్రి ఇప్పటికైనా నిజాలు చెప్పాలన్నారు. ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్కకు జాగృతి తరపున వినతి పత్రం అందిస్తామని కవిత తెలిపారు. లేబర్ కోడ్‌కు వ్యతిరేకంగా 12వ తేదీన బంద్‌కు జాగృతి మద్దతు ఇస్తోందని వెల్లడించారు. ఈ క్రమంలోనే ఎంఐఎం పార్టీ పొద్దు తిరుగుడు పువ్వులా.. ఎవరు అధికారంలో ఉంటే వారి వెంట ఉంటుందని సెటైర్లు వేశారు. తెలంగాణ ఉద్యమ సమయంలో రాయల తెలంగాణకు ఒవైసీ బ్రదర్స్ మద్దతు ఇచ్చారని, రేవంత్ రెడ్డి ఆర్ఎస్ఎస్ మనిషి అన్న ఒవైసీ.. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు సపోర్ట్ చేశారని కవిత విమర్శించారు.

## స్పీకర్ ఓంబిర్లా పై అవిశ్వాసం


-మొదటిపేజీ తరువాయి

అవిశ్వాసం నోటీసులపై 119 మంది ఎంపీలు సంతకాలు చేశారు. కాంగ్రెస్, డీఎంకే, ఎస్పీ ఎంపీలు సంతకాలు చేసిన వారిలో ఉన్నారు. అయితే ఇండియా కూటమిలోని కొన్ని పార్టీలు అవిశ్వాసం నోటీసులపై సంతకాలు చేసేందుకు ఒప్పుకోలేదు. ఈ అవిశ్వాస తీర్మానానికి మద్దతు ఇచ్చేందుకు టీఎంసీ నిరాకరించింది. సభలో తాము మాట్లాడేందుకు స్పీకర్ ఓం బిర్లా అనుమతి ంచడం లేదంటూ విపక్షాలు ఆరోపిస్తున్నాయి. తాజా బడ్జెట్ సమావేశాల సందర్భం గా 8 మంది ప్రతిపక్ష పార్టీల ఎంపీలపై సస్పెన్షన్ వేటు పడింది. భారత్-చైనా ఉద్రిక్తతలకు సంబంధించి ఆర్మీ మాజీ చీఫ్ నరవణె అముద్రిత పుస్తకంలోని అంశాలపై కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ చర్చకు పట్టుబట్టిన నేపథ్యంలో ఎంపీలు నిరసనలకు దిగి సస్పెన్షన్‌కు గురయ్యారు. ఈ నేపథ్యంలోనే స్పీకర్ తీరుపై ఆగ్రహానికి గురైన కాంగ్రెస్ అవిశ్వాస తీర్మానానికి పూనుకుంది. సాధారణంగా అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టాలంటే 14 రోజుల ముందుగా నోటీసులు ఇవ్వాలి. ఆ ప్రకారం బ్జడెట్ రెండో విడత సమావేశాల్లో అవిశ్వాస తీర్మనం సభలో చర్చకు వచ్చే అవకాశం ఉంటుంది. బ్జడెట్ తొలి విడత సమావేశాలు జనవరి 28న ప్రారంభమై ఫిబ్రవరి 13న ముగియనున్నాయి. రెండో విడత సమావేశాలు మార్చి 9న ప్రారంభమై ఏప్రిల్ 2వ తేదీ వరకు కొనసాగనున్నాయి.

## పాల్మకూల్ గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

రాజేంద్రనగర్ ప్రతినిధి ఫిబ్రవరి 10 తెలంగాణ పత్రిక.

రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలోని పాల్మకూల్ గ్రామంలో సోమవారం నాడు రాజేంద్రనగర్ శాసనసభ సభ్యుడు ప్రకాష్‌గౌడ్ పలు అభివృద్ధి కార్యక్రమాల కు శంకుస్థాపన చేశారు. పాలమాకుల గ్రామంలోని మహిళా సంఘాలు, స్థానిక అవసరాల కోసం కేటాయించిన నిధులతో నిర్మించనున్న భవనాలకు ఆయన భూమి పూజ నిర్వహించారు.ఉపాధి హామీ పథకం ఎన్ ఆర్ ఇ జి ఎస్ కింద మంజూరైన నిధులతో గ్రామంలో భవన నిర్మాణానికి 30 లక్షల రూపాయలతో శంకుస్థాపన చేశారు. 15వ ఆర్థిక సంఘం నిధుల నుండి కేటాయించిన 20 లక్షల రూపాయలతో నిర్మించనున్న పల్లె దావకాన భవనానికి కూడా భూమి పూజ నిర్వహించారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, మహిళా సంఘాల బలోపేతానికి ఈ భవనం ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు. నిర్ణీత కాలపరిమితిలోగా నాణ్యతతో ఈ భవన నిర్మాణాలను పూర్తి చేయాలని అధికారులకు తెలిపారు.కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కట్కూరి కోటేశ్వర్ గౌడ్, డిప్యూటీ సర్పంచ్ గూడెపు కుమార్,



వార్డు సభ్యులు ఎంపీడీఓ మున్ని, జిల్లా వైద్యాధికారి లలితా దేవి, వివిధ గ్రామాల సర్పంచులు మండల కాంగ్రెస్ నాయకులు పాలమాకుల గ్రామ కాంగ్రెస్ నాయకులు గ్రామ ప్రజలు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ప్రజలందరూ తప్పనిసరిగా ఓటు హక్కును వినియోగించుకోవాలి

- గ్రామ పంచాయతీ ఎన్నికల్లో 90 శాతం పోలింగ్ నమోదు అయింది
- మున్సిపాలిటీలలో 100 శాతం ఓటింగ్ నమోదు కావాలి
- జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 10 ఫిబ్రవరి

సెలవు రోజు అని ఇతర పనులకు వెళ్లకుండా మున్సిపాలిటీలో ఉన్న ప్రజలందరూ తప్పనిసరిగా ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి ,జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ విజ్ఞప్తి చేశారు. మంగళవారం కలెక్టరేట్లోని కలెక్టర్ ఛాంబర్ లో మాట్లాడుతూ.. జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీలలో ఫిబ్రవరి 11న ఉదయం 7 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు పోలింగ్కు అన్ని ఏర్పాట్లు చేశామని, ప్రజలందరూ పెద్ద ఎత్తున ఓటింగ్లో పాల్గొని 100% ఓటింగ్ను నమోదు చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. దేశంలో బలమైన ప్రజాస్వామ్య వ్యవస్థ,బలమైన రాజ్యాంగం ఉన్నందున దేశ ప్రధాన మంత్రి కైనా.. సామాన్య వ్యక్తికైనా ఒకే ఒక ఓటు హక్కును కల్పించిందన్నారు. పోలింగ్ కేంద్రాల్లో సీసీటీవీ ,వెబ్ కాస్టింగ్ ద్వారా పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు. ఎలాంటి భయం గాని ,పక్షపాతం గాని, రాగద్వేషాలు గాని ,ప్రలోభాలకు లోను కాకుండా ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని ఈ




సందర్భంగా పేర్కొన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో అత్యంత పటిష్టమైన భద్రతను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గ్రామపంచాయతీ ఎన్నికల్లో 90 శాతం ఓటింగ్ నమోదయిందని, మున్సిపాలిటీలలో 100% ఓటింగ్ నమోదు కావాలని కోరారు.

## గందరగోళానికి తావులేకుండా సిబ్బందికి పోలింగ్ సామాగ్రిని ఇవ్వాలి

- పోలింగ్ ప్రశాంతం గా జరగాలి
- చెక్ లిస్ట్ ప్రకారం అన్నిచూసుకోండి
- పోలింగ్ సిబ్బంది కి ఎలాంటి ఇబ్బంది కలగకూడదు
- డిస్ట్రిబ్యూషన్ సెంటర్ సందర్శించిన జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి రాహుల్ రాజ్

మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 10 ఫిబ్రవరి

మున్సిపల్ ఎన్నికల పోలింగ్ నిర్వహణ కోసం సిబ్బందికి ఎన్నికల సామాగ్రి పంపిణీ నిమిత్తం మెదక్ జిల్లా కేంద్రంలోని వెస్లీ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మంగళవారం సందర్శించారు. ఎలాంటి లోటుపాట్లు, గందరగోళానికి తావులేకుండా సిబ్బందికి పోలింగ్ సామాగ్రిని పక్కాగా అందించాలని, చెక్ లిస్టు ఆధారంగా ఎన్నికల నిర్వహణకు అవసరమైన సామాగ్రి అందినదా, లేదా అన్నది జాగ్రత్తగా పరిశీలించుకోవాలని కలెక్టర్ హితవు పలికారు. సకాలంలో నిర్దేశిత పోలింగ్ కేంద్రాలకు సిబ్బంది చేరుకునేలా పర్యవేక్షణ జరపాలని అధికారులను ఆదేశించారు. పోలింగ్ సామాగ్రి, ప్రత్యేకించి బ్యాలెట్ పేపర్లు తరలించే సమయంలో తప్పనిసరిగా సాయుధ పోలీసులతో కూడిన బందోబస్తు ఉండాలని అన్నారు. ఎలాంటి ఇబ్బందులు తలెత్తినా వెంటనే తమ దృష్టికి తేవాలని సూచించారు. స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ హాళ్ళను సైతం పరిశీలించిన కలెక్టర్, సీ.సీ టీవీలు ఏర్పాటు చేయాలని, ఒక్క సెకను కూడా విద్యుత్ అంతరాయం ఏర్పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తుగానే అవసరమైన అన్ని




చర్యలు తీసుకోవాలని, సకాలంలో ఓట్ల లెక్కింపు పూర్తి చేయాలని అన్నారు. పోలింగ్ కేంద్రాలలో దివ్యాంగులకు ర్యాంపులు, వీల్ చైర్లు అందుబాటులో ఉండాలన్నారు. సదుపాయాల కల్పన విషయమై అధికారులకు పలు సూచనలు చేశారు. ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని వసతులు అందుబాటులో ఉండాలని, ప్రశాంత వాతావరణంలో సజావుగా ఎన్నికలు జరిగేలా కృషి చేయాలని అన్నారు. అనవసర తప్పిదాలకు తావిస్తే కఠిన చర్యలు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని అప్రమత్తతో ఎన్నికల విధులు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో మెదక్ ఆర్డీవో రమాదేవి , తహసిల్దార్ లక్ష్మణ్ బాబు, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి ,జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## ఫీల్డ్ ఆఫీసర్ ముసుగులో ఫిక్స్‌డ్ రేట్ల వసూళ్లా

- శేరిలింగంపల్లి జిహెచ్ఎంసి సర్కిల్49లో 'శ్రీను' చుట్టూ పెనుగులాట
- అసలు ఎవరూ ఈ శ్రీను..? జిహెచ్ఎంసితో సంబంధం ఉందా? లేక సంబంధం లేని వ్యక్తేనా?

రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఫిబ్రవరి 10,(తెలంగాణ పత్రిక)

శేరిలింగంపల్లి జిహెచ్ఎంసి సర్కిల్49 పరిధిలో పట్టణ ప్రణాళిక (టౌన్ ప్లానింగ్) విభాగానికి చెందిన ఫీల్డ్ ఆఫీసర్ శ్రీను, అని చెప్పుకుంటూ ఓ వ్యక్తి కొంతకాలంగా శేరిలింగంపల్లి సర్కిల్ లో తిరుగుతున్నాడన్న ఆరోపణలు తీవ్ర కలకలం రేపుతున్నాయి. అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాల్సిన విభాగంలో, అంతా నేనే చూసుకుంటాను, అంటూ అక్రమ నిర్మాణదారుల నుంచి లక్షల రూపాయల్లో వసూలు చేస్తూ సెటిల్మెంట్లు చేస్తున్నాడని స్థానికులు ఆరోపిస్తున్నారు.

**ప్రభుత్వాధికారేనా? ఔట్సోర్సింగ్ ఉద్యోగి? లేక బయటి వ్యక్తేనా?**

ఈ వ్యవహారంలో కీలకమైన ప్రశ్న ఈ శ్రీను నిజంగా జిహెచ్ఎంసి పట్టణ ప్రణాళిక విభాగానికి చెందిన ప్రభుత్వ ఉద్యోగేనా? లేదా ఔట్సోర్సింగ్ సిబ్బందా? లేదా జిహెచ్ఎంసి కార్యాలయానికి అసలు సంబంధమే లేని వ్యక్తేనా? సర్కిల్ 49, టౌన్ ప్లానింగ్ సెక్షన్ పరిధిలో పనిచేస్తున్నట్లు చెప్పుకుంటున్న శ్రీనుకు సంబంధించి ఏ అధికారిక ఉత్తర్వులు, గుర్తింపు పత్రాలు బయటకు రాకపోవడం పలు అనుమానాలకు మరింత బలం ఇస్తోంది.

**ఎవరి అండతో ఈ ధైర్యం?**

ఇంతకాలంగా ఫీల్డ్ ఆఫీసర్గా వ్యవహరిస్తూ భారీ వసూళ్లు కొనసాగిస్తున్నాడంటే, అతని వెనుక ఎవరి అండ ఉందన్నది ఇప్పుడు ప్రధాన ప్రశ్నగా మారింది. ఈ వ్యవహారం అంతకూడా ఏసిపి వెంకటరమణ పరిధిలోనే జరుగుతుండటంతో, ఇది ఆయనకు తెలియకుండానే జరుగుతోందా? లేక తెలిసే జరిగిందా? అన్న చర్చ జరుగుతోంది. తన విభాగంలో సంబంధం లేని ఓ వ్యక్తి ఫీల్డ్ ఆఫీసర్గా చలామణి అవుతుంటే, ఉన్నతాధికారులకు అది తెలియకుండా ఉండడం అనే విషయం సాధ్యమేనా? అనే సందేహాలు అధికార వర్గాల్లోనూ వినిపిస్తున్నాయి.




**ప్రశ్నిస్తే బెదిరింపులా?**

స్థానికుల కథనం ప్రకారం, ఎవరైనా శ్రీను చర్యలను ప్రశ్నిస్తే, స్థానిక కార్పొరేటర్లు, ఎమ్మెల్యే పీఏలు, రాజకీయంగా ఉన్నతస్థాయి నేతలతో ఫోన్ చేయిస్తా అంటూ బెదిరింపులకు దిగుతున్నాడట. ఈ కారణంగా చాలామంది నోరు విప్పడానికి కూడా వెనకాడుతున్నారని సమాచారం.

**అక్రమాలకు అడ్డుకట్ట ఎక్కడ?**

ప్రభుత్వ అధికారులతో సంబంధం లేని వ్యక్తులనే ముందుకు పెట్టి ఫీల్డ్ ఆఫీసర్ ముసుగులో వసూళ్లు జరిగితే, అక్రమ నిర్మాణాలకు అడ్డుకట్ట ఎలా పడుతుందన్న ప్రశ్న స్థానికులను వెంటాడుతోంది. టౌన్ ప్లానింగ్ విభాగం విశ్వసనీయతపై కూడా తీవ్ర సందేహాలు తలెత్తుతున్నాయి.

**ఉన్నతాధికారుల స్పందన ఎప్పుడు?**

ఇప్పటికైనా జిహెచ్ఎంసి ఉన్నతాధికారులు, పోలీసు శాఖ స్పందించి శ్రీను అసలు హోదా ఏమిటి? ఎవరి ఆధ్వర్యంలో పని చేస్తున్నాడు? జిహెచ్ఎంసి జారీ చేసిన గుర్తింపు కార్డు ఉందా? అక్రమ వసూళ్లపై విచారణ జరుగుతుందా? అన్న అంశాలపై స్పష్టత ఇవ్వాలని స్థానికులు కోరుతున్నారు..

## అతిరుద్ర మహాయాగంలో పాల్గొన్న ఆది శ్రీనివాస్

గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 10

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం లింగన్నపేటలో అతిరుద్ర మహా యాగంలో భాగంగా కాశీ విశ్వనాథ మందిర్ ప్రధాన అర్చకులు శ్రీకాంత్ జోషి ఆధ్వర్యంలో అభిషేకం నిర్వహించగా వేములవాడ శాసన సభ్యులు ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్ పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ స్వామి వారి ఆశీస్సులతో లోక కళ్యాణం జరగాలని ప్రజలంతా సుఖ సంతోషాలతో ఆయు రారోగ్యాలతో ఉండాలని ఎలాంటి ఆటంకాలు లేకుండా రాజన్న ఆలయ విస్తీర్ణ, అభివృద్ధి పనులు జరగాలని స్వామివారిని వేడుకున్నట్లు తెలిపారు



## ప్రభుత్వాలు మారుతున్న కానీ హుల్గెర గ్రామానికి రోడ్డు రావడం లేదు



తెలంగాణ పత్రిక రైకోడ్ మండల్ : ఫిబ్రవరి 10న్యూస్

ఎన్ని మారు ప్రభుత్వాలకు మొరపెట్టుకున్న మా ఊరి రోడ్డు తలరాత మారడం లేదని హులగేరా గ్రామ ప్రజలు ఆవేదన చెందుతున్నారు. రోడ్డు మార్గం సరిగా లేనందువలన రాకపోకలకు అంతరాయం ఏర్పడుతుంది. పాఠశాలకు వెళ్లాలన్నా, ఆసుపత్రులకు వెళ్లాలన్నా రోడ్డు బాగు లేనందువలన అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తాము ఎన్ని మారు అధికారుల దృష్టికి తీసుకొని వెళ్లిన ఎవరు పట్టించుకోవడంలేదని ప్రజలు తమ ఆవేదాన్ని బాధలను తెలంగాణ పత్రిక ద్వారా ప్రభుత్వంకు తెలియపరచడం జరిగింది. ఇప్పటికైనా అధికారులు హు ల్గేరా ఊరికి రోడ్డు వెయ్యాలని కోరుతున్నారు.

## గ్రామ పంచాయతీ ప్రభుత్వ భూములను సర్వే చేయించాలని తహశీల్దార్ కు వినతి పత్రం.

- నరసింహపురం సర్పంచ్ డాక్టర్. వేమూరి సత్యనారాయణ




మునగాల : ఫిబ్రవరి 10 (తెలంగాణ పత్రిక)

గ్రామ పంచాయతీ పరిధిలోని వివిధ రకాల ప్రభుత్వ భూములను సర్వే చేయించి హద్దు రాళ్లను ఏర్పాటు చేయించాలని మంగళవారం మునగాల మండల రెవెన్యూ కార్యాలయం నందు నరసింహపురం సర్పంచ్ వేమూరి సత్యనారాయణ ఎమ్మార్వో సరిత కు వినతి పత్రాన్ని అందజేశారు.

## ఫిబ్రవరి 12 న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

-ఏఐటీయూసీ,సిఐటియుసి కార్మిక సంఘాలు

ఆదిభట్ల సర్కిల్ ఫిబ్రవరి 10(తెలంగాణ పత్రిక):

అఖిల భారత కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ, సిఐటియుసి ఆదిభట్ల సర్కిల్ కార్యదర్శులు అనంతుల కాటం రాజు గౌడ్, సత్య నారాయణ, శివ కుమార్ పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా వారు సంయుక్తంగా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని,12 గంటల పని దినాన్ని ఎనిమిది గంటల పని దినంగా మార్చాలని,కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ సంఘంటిత రంగ కార్మికులను పర్మినెంట్ చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థల వాటాల అమ్మకం ఆపాలని,పాత పెన్షన్ పథకాన్ని పునరుద్ధరించాలని, మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పునరుద్ధరించాలని,కాంటాక్ట్ వ్యవస్థను రద్దుచేసి ప్రభుత్వమే కార్మికులకు జీతాలు చెల్లించాలని డిమాండ్లను పరిష్కరించా లని ఏఐటీయూసీ,సిఐటియుసి ఆధ్వర్యంలో తుర్కయంజాల్ కూడలిలో పెద్ద ఎత్తున ర్యాలీ నిరసన తెలియజేస్తున్నామని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో వివిధ పరిశ్రమలలో పనిచేస్తున్న ఉద్యోగులు,జిహెచ్ఎంసి కార్మికులు,ఆటోడ్రైవర్లు, బిల్డింగ్ వర్కర్స్‌లతో పాటు పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు.



# అంత్యక్రియలకు ఆర్థిక సహాయం

**- అందజేసిన మంతన్ గౌరెల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు**



యాచారం ఫిబ్రవరి 10 (తెలంగాణ పత్రిక):

అకస్మాత్తుగా మరణించిన రమావత్ జక్కి అంత్యక్రియలకు మంతన్ గౌరెల్లి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వారి కుటుంబానికి గ్రామ సర్పంచ్ కోర్ర అరవింద్ నాయక్,ఉపసర్పంచ్ యాట శ్రీనివాస్,పార్టీ సీనియర్ నాయకులు మధుకర్ నాయక్ కలిసి 10 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కడారి యాదయ్య,వార్డు సభ్యులు రామావత్ గోపాల్,రామావత్ రవీందర్,రామావత్ కిరణ్,రమావత్ సుశీల హామీ,సీనియర్ నాయకులు రానీయ్య,నారాయణ సింగ్,తారా సింగ్, చందర్, సక్రు,మోహన్,భాస్కర్,కడారు జంగయ్య,ఈర్ల జంగయ్య, రాములు, చందు, యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రామావత్ కిషన్ నాయక్ పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి కరాటే పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థుల ను అభినందించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**- రాష్ట్ర స్థాయి కరాటే పోటీలలో జిల్లా విద్యార్థినులు అద్భుత ప్రదర్శన.**



పెద్దపల్లి,ప్రతినిధి ఫిబ్రవరి 10 ( తెలంగాణ పత్రిక)

రాష్ట్ర స్థాయి కరాటే పోటీలలో జిల్లా విద్యార్థినులు అద్భుత ప్రదర్శన కనబరి చారని వీరికి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో రాష్ట్ర స్థాయి ఛాంపియన్షిప్ పోటీలలో అద్భుత ప్రదర్శన కనబరిచిన పెద్దపల్లి జిల్లా విద్యార్థినులను జిల్లా కలెక్టర్ అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ఫిబ్రవరి 8న వేములవాడలో జరిగిన రాష్ట్రస్థాయి స్థాయి కరాటే 2026 పోటీలలో పెద్దపల్లి జిల్లా విద్యార్థి,విద్యార్థినులు మంచి ప్రతిభ కనబరిచారన్నారు.కరాటే పోటీలలో జూలపల్లి మండలం పెద్దాపూర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచారని అన్నారు. రాష్ట్ర స్థాయి ఛాంపియన్షిప్ పోటీలలో పాల్గొని పతకాలు సాధించిన విద్యార్థినులను కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో కరాటే మాస్టర్ సంకెండ్ల లక్ష్మణ్ ను అభినందించారు. కరాటే కట్టాస్ విభాగంలో గోల్డ్ మెడల్ విజేత సహస్ర, సిల్వర్ మెడల్ విజేతలు ఎస్ డీ అహ్మద్, హర్షవర్ధన్ సాహితి, శివ వర్ధిని లు తదితరులు పాల్గొన్నారు .

## ఎంపీడీవో కార్యాలయాల్లో కంప్యూటర్ ఆపరేటర్ల విధుల బహిష్కరణ




ఇల్లంతకుంట ఫిబ్రవరి 10 తెలంగాణ పత్రిక

ఇల్లంతకుంట మండల పరిధిలోని ఎంపీడీవో కార్యాలయాల్లో పనిచేస్తున్న కంప్యూటర్ ఆపరేటర్లు తమ సమస్యల పరిష్కారం కోరుతూ విధులు బహిష్కరించారు. నాలుగు నెలలుగా పెండింగ్‌లో ఉన్న జీతాలను తక్షణమే చెల్లించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని వారు డిమాండ్ చేస్తున్నారు. సమస్యలు పరిష్కారం కానంతవరకు ఆందోళన కొనసాగుతుందని ఆపరేటర్లు తెలిపారు.ఈ సందర్భంగా పలువురు ఆపరేటర్లు మాట్లాడుతూ, నాలుగు నెలలుగా జీతాలు రాక ఇబ్బందులు పడుతున్నాం. వెంటనే బకాయిలు చెల్లించి, భవిష్యత్తులో ఉద్యోగ భద్రత కల్పించేలా ప్రభుత్వం చర్యలు తీసు కోవాలి అని కోరారు. విధుల బహిష్కరణతో ఎంపీడీవో కార్యాలయాల్లో అందించే పలు ఆన్‌లైన్ సేవలు నిలిచిపోయాయి. ముఖ్యంగా జనన-మరణ ధ్రువీకరణ పత్రాల జారీతో పాటు ఇతర సర్టిఫికెట్ల సేవలు నిలిచిపోయాయి.

# సామాజిక సేవలో పేదల పాలిట దేవుడు.వృత్తి పరంగా వైద్యుడు

**- ఏ సమస్య వచ్చిన నేనున్నా నంటున్నా**

**- సూపరింటెండెంట్ డాక్టర్ కె శ్రీధర్**


పెద్దపల్లి, ప్రతినిధి ఫిబ్రవరి 10 ( తెలంగాణ పత్రిక)

ప్రాణం పోసేవాడు దేవుడు, ప్రాణం నిలబెట్టేవాడు వైద్యుడు, దేవుడు ప్రాణం పోస్తే. ఆ ప్రాణాలు నిలబెట్టే సత్తా వైద్యులకే ఉంది వైద్య వృత్తి.పవిత్రమైంది సమాజంలో వైద్యుడంటే ఎంతో గౌరవం ఉంది.వైద్యం కేవలం వృత్తి కాదని, ప్రాణాలు పోసే సేవ అని, వైద్యులు దేవుళ్లతో సమానమని, మనిషి ప్రాణాపాయ స్థితిలో ఉన్నప్పుడు ముందుగా దేవుడిని, తరువాత డాక్టర్‌నే మొక్కుతారు.వైద్యో నారాయణ హరి అన్నారు పెద్దలు. రోగులు వైద్యుడిని భగవంతుడిలా అరాధిస్తారు.ఎందుకంటే ప్రాణాలు నిలబెట్టగలిగే శక్తి వైద్యుడికి మాత్రమే ఉంటుంది. ఎటువంటి విపత్కర పరిస్థితుల్లో నైనా వెరవకుండా ధైర్యంగా సేవలు అందించేది వైద్యులే. రాష్ట్రంలోని సర్కార్ దవాఖానల్లో కార్పొరేట్ వైద్య సేవలు అందుతున్నాయి. గతంలో సంపన్నులకే అందే ఖరీదైన వైద్యం నేడు పేదల చెంతకు చేరింది.నాలుగేళ్ల క్రితం కోవిడ్ మహమ్మారి విలయతాండవం చేసినప్పటికీ వైద్యులు ఏమాత్రం భయపడకుండా వైద్యసేవలు అందించారు. వైద్యుల్లో సేవాదృక్పథంతో పనిచేసే వారు ఉన్నారు. ధనార్జనే ధ్యేయంగా పనిచేసే వారు కూడా ఉన్నారు. సమాజంలో కొత్త కొత్త వ్యాధులు వ్యాప్తి చెందుతున్నాయి. వాటి నివారణ చర్యలు కనుగొని వైద్యులు సేవలు అందిస్తున్నారు. కోవిడ్ సమయంలో రోగులకు సేవలందించే సమయంలో కోవిడ్ బారిన పడి పలువురు వైద్యులు మృత్యువాత పడ్డారు. అయినప్పటికీ మిగిలిన వైద్యులు ఆత్మస్థైర్యం కోల్పోకుండా కోవిడ్ బాధితులకు సేవలు అందించారు.డాక్టర్ అంటే వైద్యం చేయడమే కాదు, తన వద్దకు వచ్చే రోగుల స్థితిగతులు తెలుసుకుని వారికి మానసిక స్థైర్యాన్ని పెంపొందించి భరోసా ఇచ్చేవాడు వైద్యుడు. అలాంటి డాక్టర్‌ను దేవుడితో సమానంగా చూస్తారు ప్రజలు.వైద్యుడు దేవుడితో సమానమని చెప్పే వాక్యం ఇది. మనుషులకు వైద్యం పేరుతో కోట్ల రూపాయల వ్యాపారంగా సాగుతుంది వైద్య వ్యవస్థ అటువంటిది? కాని పెద్దపల్లి ప్రధాన ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్ మాత్రం తన వద్దకు వచ్చే రోగులకు ఉచిత వైద్యం అందించడంతో పాటు, ఆపదలో ఉన్న వారిని ఆదుకుంటూ ఆపద్బాంధవుడిగా ఎంతో మంది నిరుపేదలకు అండగా నిలుస్తున్నారు.సమాజం మనకు ఏం చేసింది అనేది కాదు.మనం సమాజానికి ఏం మేలు చేశాం అనేదే ముఖ్యం. ఈ రోజుల్లో దవాఖానకు వెళ్లాలంటేనే బెంబేలెత్తాల్సిన పరిస్థితి. ఆధునిక వైద్య సేవలు అందుబాటులోకి వచ్చినప్పటికీ చాలా ఖరీదైన వ్యవహారంగా మారిపోయింది. ఆస్తిపాస్తులు ఎన్ని ఉన్నా.. ఒక్క రోగమొస్తే అన్నీ హారతి కర్పూరంలా ఆవిరైపోతున్నాయి. మరి పేదలు అనారోగ్యం పాలైతే వారి పరిస్థితి ఆలోచిస్తేనే భయమేస్తుంది. కానీ పేదలకు అభయహస్తం అందిస్తున్నాయి కొన్ని వైద్యాలయాలు. ఆరోగ్య దేవాలయాలుగా అనునిత్యం పేదలకు ఉచితంగానే ఖరీదైన వైద్య సేవలు అందిస్తున్నాయి. జబ్బు ముదిరితే తప్ప ఆసుపత్రికి వెళ్లరు చాలామంది పేదలు. ఈ పరిస్థితిలో మార్పు తెచ్చి, పేదలకు ఎప్పటికప్పుడు సరైన వైద్యం అందించేందుకు ప్రారంభించిన వైద్యకేంద్రమే జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి

**సూపరింటెండెంట్ డాక్టర్ కె శ్రీధర్ మాట్లాడుతూ**

ప్రజలకు సేవ చేయడానికి ఎంపిక చేసుకున్న సాధనాలే వైద్యులు. అది ఒక్క వైద్యులకు మాత్రమే దక్కిన గౌరవం. ప్రతి రోగి బాధను తన బాధగా భావించగలిగిన నాడు ఒక్క తప్పు కూడా జరగదు. నేడు ఎన్నో ప్రమాదకర రోగాలు ప్రజలను పీడిస్తున్నాయని, వాటిని అధిగమించడాన్ని ఒక ఛాలెంజ్ గా తీసుకోవాలని సూచించారు. జీవితంలో ఫెయిల్యూర్ అనేది మనల్ని బలోపేతం చేసేలా ఉండాలని, దాన్ని పాజిటివ్ గా తీసుకోవాలని సూపరింటెండెంట్ సూచించారు.అత్యంత క్లిష్టమైన, అరుదైన శస్త్రచికిత్సను మా యొక్క వైద్య బృందం విజయవంతంగా పూర్తిచేశామని తెలిపారు.ప్రముఖ వైద్యనిపుణులు లాప్రోస్కోప్ సర్జన్ డాక్టర్ అమరసింహ రెడ్డి సీనియర్ సివిల్ సర్జన్ డాక్టర్ సాయి ప్రసాద్ ఆధ్వర్యంలోని వైద్య బృందం కడుపునొప్పితో వైద్యంకోసం ఆసుపత్రికి వచ్చిన పెద్దపల్లి జిల్లా కొలనూర్ గ్రామానికి చెందిన ఎనగందుల స్వరూప (45) కి చేదులో రాయి ఉన్నదని వైద్యులు నిర్ధారించారు. గతంలో ఆ మహిళకు నాలుగు ఆపరేషన్ లు కూడా అయ్యాయని క్రిటికల్ అని తెలిసికూడా వారి వైద్య బృందం ముందుకు వచ్చి సాహసం చేసి మహిళ కు అరుదయిన శాస్త్ర చికిత్స ప్రాణాలు నిలిపారు. ఇలాంటి అరుదయిన సర్జరీలు ప్రవేయిట్ కి దిటుగా జరుగుతున్నాయని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.





**సివిల్ సర్జన్ సాయి ప్రసాద్ మాట్లాడుతూ**

చాలా మంది పిత్తాశయ రాళ్ల తో బాధపడుతున్నారు. కాలేయం కింద ఉన్న చిన్న అవయవమైన పిత్తాశయం లోపల ఈ స్టోన్స్ ఏర్పడతాయి. పిత్తాశయం పిత్తాన్ని నిల్వ చేస్తుంది. ఇది కొవ్వులను జీర్ణం చేసేందుకు కాలేయం తయారు చేసిన ద్రవం. పిత్తాశయ రాళ్ల సైజు, ఆకారంలో మార్పులు ఉండవచ్చు, ఉండక పోవచ్చు. ఈ స్టోన్స్ కొలెస్ట్రాల్, కాల్షియం, పిత్త లవణాల నుంచి తయారవు తాయి. పిత్తాశయ రాళ్లు ఎల్లప్పుడూ లక్షణాలు చూపించక పోవచ్చు. కానీ అవి పిత్త ప్రవాహాన్ని అడ్డుకుంటే నొప్పి, ఇతర సమస్యలను ప్రేరేపిస్తాయి ముఖ్యంగా నొప్పి తీవ్రంగా లేదా నిరంతరంగా ఉంటే డాక్టర్లను సంప్రదించాలని పేర్కొన్నారు.ఇది సాంప్రదాయ ఓపెన్ సర్జరీ లేదా లాపరోస్కోపిక్ సర్జరీ ద్వారా చేయవచ్చు.తీవ్ర కడుపు నొప్పితో అడ్మిట్ అయ్యిన పెద్దపల్లి జిల్లా కొలనూర్ గ్రామానికి చెందిన ఎనగందుల స్వరూప కి ఆపరేషన్ విజయవంతం అయ్యింది ప్రస్తుతం మహిళ ఆరోగ్యం నిలకడగా ఉందన్నారు.ఒక సామాజిక బాధ్యతగా సామాన్య ప్రజలకు సేవలు అందించడం వల్ల వైద్య వృత్తిలో గొప్ప అనుభూతి, ఆత్మ సంతృప్తి లభిస్తుందన్నారు.

**లాప్రోస్కోప్ సర్జన్ డాక్టర్ అమరసింహరెడ్డి మాట్లాడుతూ**

గాయం మానిపోయినా మచ్చ మానదు అంటారు. నిజమే. చిన్నా చితకా కోతలంటే కనుమరుగైపోవచ్చు. కాని జానెడు, మూరెడు నిడివితో పడిన కత్తికోతల మచ్చలు దాదాపు జీవితమంతా ఉంటాయి. అవి ఆ బాధాకర సంఘటనల్ని జీవితమంతా గుర్తుచేస్తూనే ఉంటాయి. మచ్చల సంగతి అలా ఉంచితే, అంత పెద్ద సర్జరీ జరిగితే అవి మానేదాకా ఎంత నొప్పిని భరించాలి? ఎన్ని దుష్ప్రభావాల్ని ఎదుర్కోవాలి? ఇప్పుడు వీటన్నింటికీ గొప్ప విరుగుడుగా వచ్చిందే లాప్రోస్కోపిక్ లేదా కీ హోల్ సర్జరీ. స్కోప్స్ కెమెరాతో చూసే ఈ విధానంలో కంటికి కనిపించని శరీరంలోని అతి సూక్ష్మమైన భాగాలు కూడా పదిరెట్లు పెద్దవిగా కనిపిస్తాయి. దీనివల్ల సర్జరీని ఎంతో నిక్కచ్చిగా, సులువుగా చేయడం సాధ్యమవుతోంది. అన్నింటినీ మించి సర్జరీ తాలూకు నొప్పి, బాధ లేకుండా పోవడంతో ఒకటి రెండు రోజుల్లోనే ఇంటికి వెళ్లిపోయి ఆత్మీయుల మధ్య ఆనందంగా గడిపే వీలు కలుగుతుంది. క్యాన్సర్ సర్జరీలో లాప్రోస్కోపిక్ విధానం రావడం ఒక విప్లవాత్మకమైన ముందడుగు. మత్తుమందు ఇవ్వడం వల్ల సర్జరీ సమయంలో నొప్పి తెలియకపోవచ్చేమో గానీ, సర్జరీ తరువాత మాత్రం ఎంత నొప్పి.. ఎంత బాధ! పాత విధానాల్లో మూరడేసి పొడవునా చేసే సర్జరీతో ఆసుపత్రిలో, ఆసుపత్రి నుంచి వచ్చిన తరువాత ఎంత నరకం అనుభవించేవాళ్లు. దీనివల్ల సర్జరీ సమయంలో రక్తస్రావం అయ్యే అవకాశం బాగా తగ్గిపోతుంది. చాలావరకు రక్తం ఎక్కించాల్సిన అవసరమే ఉండదు.రోగులు ఓపెన్ సర్జరీల తర్వాత 3-10 రోజులతో పోలిస్తే 1-3 రోజుల్లోనే డిశ్చార్జ్ అవుతారు. వేగవంతమైన కోలుకోవడం రోగులు రెండు వారాల్లోనే తేలికపాటి కార్యకలాపాల ను తిరిగి ప్రారంభించవచ్చు. ఈరోజు ఇద్దరు మహిళల కు చేదు లో ఉన్న రాయిని లాప్రో స్కోప్ ద్వారా తొలగించాము ఇద్దరు మహిళ ల ఆరోగ్యం నిలకడగా ఉంది.మహిళలు ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి. మహిళలు తమ ఆరోగ్యాన్ని ముందు కాపాడుకుంటే కుటుంబాన్ని కాపాడగలుగుతారు. కుటుంబాలు ఆరోగ్యంగా ఉంటె సమాజం ఆరోగ్యకర సమాజంగా మారుతుంది. కాబట్టి మహిళలూ మీ ఆరోగ్యం విషయంలో మీదే బాధ్యత.

# మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష






**- ప్రజలు ఓటు హక్కును వినియోగించుకోవాలి.**

**- ప్రశాంతంగా మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు సకల ఏర్పాట్లు పూర్తి**

పెద్దపల్లి, ప్రతినిధి ఫిబ్రవరి 10 ( తెలంగాణ పత్రిక )

జిల్లాలో మున్సిపల్ ఎన్నికలకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసామని ప్రజలు పెద్ద ఎత్తున తరలి వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షతెలిపారు.మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షసుల్తానాబాద్ లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల డిస్ట్రిబ్యూషన్ సెంటర్, పెద్దపల్లి లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల డిస్ట్రిబ్యూషన్ సెంటర్ , మంథనిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల డిస్ట్రిబ్యూషన్ సెంటర్, రామగుండం లోని సరస్వతి శిశు మందిర్, లో ఏర్పాటు చేసిన మున్సిపల్ ఎన్నికల డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను సందర్శించి ఎన్నికల సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగాజిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, అర్బన్ లోకల్ బాడీస్ కు రెండవ సాధారణ ఎన్నికలు ఫిబ్రవరి 11న జరుగుతున్నాయని, మన జిల్లాలోని పెద్దపల్లి, మంథని, సుల్తానాబాద్ మున్సిపాలిటీలకు, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కు పోలింగ్ నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను సంబంధిత మున్సిపాలిటీలలో ఏర్పాటు చేశామని, ప్రతిచోట పోలింగ్ సిబ్బంది డిస్ట్రిబ్యూషన్ కేంద్రానికి చేరుకొని పోలింగ్ సామాగ్రిని ప్రశాంతంగా తీసుకుంటున్నట్లు తెలిపారు. రామగుండంలో ఏకగ్రీవమైన ఒక డివిజన్ మినహాయించి జిల్లాలోని మిగిలిన 123 వార్డులకు ఎన్నికలు జరుగనున్నాయని, దాదాపు 470 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారని, 407 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ప్రతి పోలింగ్ కేంద్రం నందు వెబ్ క్యాస్టింగ్ నిర్వహిస్తున్నామన్నారు. క్రిటికల్ పోలింగ్ కేంద్రాల బయట కూడా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి ఎన్నికల ప్రక్రియ పర్యవేక్షిస్తామని కలెక్టర్ తెలిపారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలలో పోలింగ్ సిబ్బంది అవసరమైన సామాగ్రి పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ప్రశాంతంగా ఎన్నికల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని, ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి తమ ఓటు హక్కు వినియోగించు కోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అతను బుక్ కలెక్టర్ లోకల్ బాడీస్ అరుణ శ్రీ, ఆర్డీవోలు గంగయ్య, సురేష్,మున్సిపల్ కమిషనర్లు వెంకటేష్, రమేష్, మనోహర్, సంబంధిత తదితరులు పాల్గొన్నారు .

# అమరజీవి కామ్రేడ్ తాండ్ర కుమార్ నాలుగో వర్ధంతిని జయప్రదం చేయాలని

**- యం సి పి ఐ (యు ) గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి మైదం శెట్టి రమేష్ పిలుపునిచ్చారు**

**రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఫిబ్రవరి 10,(తెలంగాణ పత్రిక)**

శేరిలింగంపల్లి నియోజకవర్గం మియాపూర్ డివిజన్ ఎం ఎ నగర్ పార్టీ కార్యాలయం ముందు ఉన్న అమరజీవి కామ్రేడ్ తాండ్ర కుమార్ గారి విగ్రహం వద్ద వారి నాలుగో వర్ధంతిని విజయవంతం చేయాలని కరపత్రాలు ఆవిష్కరణకు ముఖ్యఅతిథిగా వచ్చిన యం సి పి ఐ (యు ) పార్టీ గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి మైదం శెట్టి రమేష్ మాట్లాడుతూ భారత మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ (ఐక్య)యం సి పి ఐ (యు ) రాష్ట్ర కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహిస్తూ అమరత్వం పొంది నాలుగు సంవత్సరాలు అవుతుంది. కానీ వారు బడుగు బలహీన వర్గాలకు చేసిన సేవలు మరువలేనిది. హైదరాబాద్ నగరంలో పేదలకు ఇండ్ల స్థలాలు స్వాధీన పోరాటంలో అనేక నిర్బంధాలకు ప్రభుత్వ యంత్రాంగం ఒక తప్పుడు కేసులకు కర్కసమైన పోలీస్ దామనఖండను ఎదుర్కొన్నారు, నిలువ నీడలేని అణగారిన ప్రజలకు నీడ కల్పించడం కోసం సాగిన వారి పోరాట జీవితంలో 42 అక్రమ కేసులు అనేకసార్లు జైలు జీవితాన్ని నిర్బంధాలను ఎదుర్కొన యం సి పి ఐ (యు) ఎర్రజెండాను వదలకుండా పోరాటం చేసిన గొప్ప నాయకుడు. కామ్రేడ్ తాండ్ర కుమార్ గారి నాలుగో వర్ధంతిని 2026 ఫిబ్రవరి 14న ప్రస్తుత రాజకీయాలు ప్రజల కర్తవ్యం అనే అంశంతో రాష్ట్రవ్యాప్తంగా సభలు సదస్సులు వివిధ రూపాలలో కార్యక్రమాలను జరపడానికి ఎం సి పి ఐ (యు) తెలంగాణ రాష్ట్ర కమిటీ నిర్ణయించింది. అందులో భాగంగానే తేది 14-02-2026,ఉదయం 10.00 గంటలకు మియాపూర్ క్రాస్ రోడ్ వద్ద గల కామ్రేడ్ తాండ్ర కుమార్ గారి



భారీ స్థూపం నుండి ఆల్విన్ కాలనీ,పోలీస్ స్టేషన్ రోడ్,కుషినగర్ మీదుగా ఎం ఎ నగర్ వరకు జరుగు ర్యాలీ-సభ లో ప్రజలు ప్రజాతంత్ర వాదులు, వామపక్ష శ్రేణులు, నేటి కలుషిత రాజకీయ వ్యవస్థ మార్పును రూపుమాపి సమస్త మానవాళి సమానంగా జీవించే వ్యవస్థ ఏర్పాటుకు చైతన్యవంతంగా పై కార్యక్రమాల్లో పాల్గొని జయప్రదం చేయగలరని ఎం సిపిఐ (యు )గ్రేటర్ కార్యదర్శి మైదం శెట్టి రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో యం సి పి ఐ (యు ) గ్రేటర్ హైదరాబాద్ సహాయ కార్యదర్శి తుడుం అనిల్ కుమార్, కార్యదర్శి వర్గ సభ్యులు కర్ర దానయ్య, ఇస్లావత్ దశరథ్ నాయక్, పల్లె మురళి, మధుసూదన్, మియాపూర్ డివిజన్ నాయకులు జి శివాని, వి అనిత, ఎండి మౌలానా తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికలకు మెదక్ పోలీసుల కట్టుదిట్టమైన భద్రత

**- ఎన్నికల భద్రత కోసం ప్రత్యేక స్ట్రైకింగ్ ఫోర్సులు**
**- ఎన్నికల సమయంలో నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు**
**- 163 బిఎన్ఎస్ఎస్ అమలుగుంపులు నిషేధం**
**- మెదక్ జిల్లా ఎస్పీ. డి. వి. శ్రీనివాస రావు**

**మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 10 ఫిబ్రవరి**

మెదక్ జిల్లా పరిధిలో జరుగుతున్న మున్సిపాలిటీ ఎన్నికలను ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతియుతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు, ఐపీఎస్ తెలిపారు.మంగళవారం మెదక్ టౌన్ కేంద్రంలోని వేస్లీ కాలేజీ ప్రాంగణంలో మున్సిపల్ ఎన్నికల బందోబస్తు నిర్వహించే పోలీసు అధికారులు, సిబ్బందికి ఆయన స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, ఎన్నికల విధుల్లో అధికారులు, సిబ్బంది పూర్తి అప్రమత్తతతో క్రమశిక్షణగా విధులు నిర్వహించాలని సూచించారు. ఉదయం ప్రారంభం నుంచే ప్రతి పోలీసు సిబ్బంది తమ డ్యూటీ పోస్టులకు హాజరై, ఓటర్లు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకునేలా అన్ని ఏర్పాట్లు చేయాలని అన్నారు. మహిళలు, వృద్ధులు, దివ్యాంగుల కోసం ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు చేసి, వారికి అవసరమైన సహకారం అందించాలని సూచించారు.మెదక్ జిల్లాలో నాలుగు మున్సిపాలిటీల పరిధిలో 74 వార్డులు, 148 పోలింగ్ స్టేషన్లలో ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో మొత్తం 686 మంది పోలీస్ సిబ్బందిని నియమించినట్లు తెలిపారు. ఎన్నికల భద్రతా చర్యలలో భాగంగా 17 రూట్లలో ఎస్ఐ స్థాయి అధికారులతో రూట్ మొబైల్స్ ఏర్పాటు చేశామని తెలిపారు. సీఐల ఆధ్వర్యంలో స్పెషల్ స్ట్రైకింగ్ టీమ్స్, నలుగురు డీఎస్పీల ఆధ్వర్యంలో స్ట్రైకింగ్ ఫోర్సులను ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు పర్యవేక్షణ నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. పోలింగ్ కేంద్రాల చుట్టుపక్కల 100 మీటర్ల పరిధిలో గుంపులు గుమికూడడం పూర్తిగా నిషేధమని తెలిపారు. అనుమానాస్పద




వ్యక్తులు లేదా చర్యలు గమనించిన వెంటనే స్పందించి, పరిస్థితిని అదుపులోకి తీసుకోవాలని సిబ్బందికి ఆదేశించారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో అదనపు బలగాలు, స్ట్రైకింగ్ ఫోర్సులు, వీడియో రికార్డింగ్ ఏర్పాట్లు చేపట్టినట్లు తెలిపారు. పోలింగ్ స్టేషన్ ప్రాంతంలో ప్రచార సామగ్రి, పార్టీ చిహ్నాలు, మొబైల్ ఫోన్లు తీసుకురావడం నిషేధమని స్పష్టం చేశారు. పోలింగ్ బూత్‌లో సెల్ఫీలు దిగడంపై పూర్తిస్థాయి నిషేధం ఉంటుందని తెలిపారు. ఎన్నికల సమయంలో మద్యం, డబ్బుల పంపిణీ, ఓటర్లపై ఒత్తిడి, తప్పుడు ప్రచారాలు నిర్వహించిన వారిపై ఎన్నికల ప్రవర్తనా నియమావళి ప్రకారం కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు.ఎన్నికలు జరుగుతున్న మున్సిపాలిటీల పరిధిలో దీచూూ సెక్షన్ 163 అమల్లో ఉంటుందని, దీని ప్రకారం నలుగురికి మించి గుంపులుగా గుమికూడరాదని తెలిపారు. ఏదైనా అనుమానాస్పద చర్యలు గమనించినట్లయితే వెంటనే డయల్ 100కు సమాచారం అందించాలని సూచించారు. శాంతియుత వాతావరణంలో ఎన్నికలు జరగడానికి జిల్లా ప్రజలు సహకరించాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

# సమన్వయంతో మహా శివరాత్రి మహోత్సవములు విజయవంతం చేయాలి

**- భక్తుల నుంచి ఫిర్యాదు రాకుండా ఏర్పాట్లు చేయాలి**
**- జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**

**ఏటూరునాగారం, ఫిబ్రవరి 10 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:**

అన్ని శాఖల అధికారులు సమన్వయంతో మహా శివరాత్రి మహోత్సవములు విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ వీడియో సమావేశ మందిరంలో మహాశివరాత్రి జాతర సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్ రెవిన్యూ సి. హెచ్. మహేందర్ జి, ఆర్డీఓ వెంకటేష్, రామప్ప శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయ ఈవోలతో కలిసి ఆయా శాఖల అధికారులతో జాతర సమన్వయ సమావేశం నిర్వహించారు. మహా శివరాత్రి జాతర సందర్భంగా పారిశుద్ధ్యం, పార్కింగ్, రోడ్డు నిర్వహణ, దేవాలయం వద్ద వసతి సౌకర్యం, త్రాగునీటి సరఫరా, హెల్త్ క్యాంప్ ల ఏర్పాటు, ఫైర్ ఇంజన్ సౌకర్యం, హెల్ప్ సెంటర్ ఏర్పాటు సాంస్కృతిక కార్యక్రమాలు తదితర అంశాల పై సంబంధిత శాఖ అధికారులు సిద్ధం చేసుకున్న ప్రణాళికను వివరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 15 నుంచి 17వ తేదీ వరకు మహా శివరాత్రి మహోత్సవ వేడుకలను వైభవోపేతంగా నిర్వహించాలని ఆదేశించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కల్గకుండా జాతర నిర్వహించాల్సి ఉంటుందని, నిర్దేశించుకున్న పనులను జాతర సమయానికి సన్నద్ధమయ్యే విధంగా వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. జాతర కు వచ్చే భక్తుల సంఖ్య దృష్ట్యా పటిష్ట భద్రత వ్యవస్థ ఏర్పాటు చేయాలని అన్నారు. పార్కింగ్ ఏర్పాట్లు చేయాలని,రోడ్డుకు ఇరు వైపులా పిచ్చి మొక్కలను తొలగిం




చాలని అధికారులను ఆదేశించారు. భక్తుల కోసం అవసరమైన మేర పందిర్లు ఏర్పాటు చేయాలని అన్నారు. జాతర సందర్భంగా వచ్చే భక్తులకు త్రాగునీటి ఇబ్బందులు కలగకుండా ఎక్కడికక్కడ చలి వేంద్రాలను, చలువ పందిరిలు ఏర్పాటు చేయాలని అన్నారు. ఆలయ పరిసరాలలో అపరిశుభ్రత కాకుండా పారిశుద్ధ్య సిబ్బంది విధులు నిర్వహించాలని పేర్కొన్నారు. జాతర సందర్భంగా వైద్య క్యాంపులు ఏర్పాటు చేయాలని, నిరంతర విద్యుత్ సరఫరా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, ముఖ్యమైన ప్రదేశాలలో అన్ని పందిళ్ళ వద్ద మంటలు ఆర్పే ఫైర్ యంత్రాలను ఏర్పాటు చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో సంబంధిత జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రేణుక ఎల్లమ్మ వార్షికోత్సవాలు

**తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 10:**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం మహాదేవపురం డివిజన్ పరిధి బాలయ్య నగర్ లో వెలిసిన శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ దేవి ఆలయ 22వ వార్షికోత్సవ జాతర మహోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలు, ఆరోగ్యం, సమృద్ధి పొందాలని కోరారు. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజల్లో ఐక్యత, శాంతిని పెంపొందిస్తాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నేతలు,సిద్దనిల సంజీవరెడ్డి,బట్ట




పాల కృష్ణ మైసిగారి శ్రీనివాస్ హమ్మి రెడ్డి ఆలయ కమిటి సభ్యులు పాల్గొన్నారు.

# డిగ్రీ కళాశాలలో డిజిటల్ మార్కెటింగ్ అంశం పై సర్టిఫికెట్ కోర్స్ ప్రారంభం.




**ఏటూరునాగారం, ఫిబ్రవరి 10 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:**

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏటూరు నాగారం నందు మంగళవారం రోజున కామర్స్ మరియు కంప్యూటర్ సైన్స్ విభాగాల ఆధ్వర్యంలో డిజిటల్ మార్కెటింగ్ అనే అంశంపై సర్టిఫికెట్ కోర్సును జి. జయప్రకాశ్ ప్రవీణ్ కుమార్ ఎస్బిఐ మేనేజర్ ఏటూర్ నాగారం ప్రారంభించారు. ఈ కోర్స్ కాల వ్యవధి 30 రోజులు. ఈ కోర్స్ ద్వారా విద్యార్థులు సోషల్ మీడియా మార్కెటింగ్, గూగుల్ యాడ్స్ ,కంటెంట్ మార్కెటింగ్ వంటి అంశాలలో నైపుణ్యాలు నేర్చుకునే అవకాశం ఉందని, ఈ కోర్స్ శిక్షణ పూర్తి చేసిన వారికి సర్టిఫికెట్స్ అందిస్తామని ఈ సర్టిఫికెట్ పొందిన వారికి భవిష్యత్తులో ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ .బి. రేణుక తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో కోర్స్ కోఆర్డినేటర్స్ పి.జీవవేణి, ఎమ్. శ్రీధర్, పి. రాజశేఖర్ మరియు అధ్యాపక బృందం మరియు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# 'ఈశ్వర సర్వేశ్వర' భక్తిగీతం ఆవిష్కరించిన ఎమ్మెల్యే వివేకానంద




**తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 10:**

రాబోయే మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని రూపొందించిన భక్తిగీతం 'ఈశ్వర సర్వేశ్వర'ను బి.ఆర్.ఎస్. ఎల్.పీ. విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే శ్రీ కె.పీ. వివేకానంద పెట్‌బషీరాబాద్‌లోని క్యాంప్ కార్యాలయంలో ఆవిష్కరించారు. భక్తిగీతం జగద్గిరిగుట్టలోని కేదార్నాథ్ ఆలయ శివ రుద్ర సాధువు మార్గదర్శకత్వంలో రూపొందించబడింది. ఈ గీతాన్ని సంతోష్ నిర్మించగా, మంకాల విష్ణు ఆలపించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కె.పీ. వివేకానంద మాట్లాడుతూ, భక్తిగీతాలు యువతను ఆధ్యాత్మిక మార్గంలో నడిపించడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు సమాజంలో సానుకూల మార్పుకు దోహదపడతాయని పేర్కొంటూ, శివభక్తులందరికీ ముందస్తుగా మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శివ రుద్ర సాధువు శిష్యులు హనుమంతు, వెంకటేష్, రమేష్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ పోలింగ్‌కు సర్వం సిద్ధం: ఆర్డీఓ సూర్యనారాయణ.




**కోదాడ : ఫిబ్రవరి 10(తెలంగాణ పత్రిక)**

కోదాడ పట్టణంలోని సీసీఆర్ విద్యా నిలయం పంపిణీ కేంద్రం నుంచి ఎన్నికల అధికారులు మంగళవారం పోలింగ్ సామాగ్రిని ఆయా కేంద్రాలకు తరలించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ సూర్యనారాయణ మాట్లాడుతూ. ఎన్నికల నిర్వహణ కోసం మొత్తం 491 మంది సిబ్బంది పీఓ, ఏపీఓ, ఓపీఓ విధుల్లో పాల్గొంటున్నారని తెలిపారు. బ్యాలెట్ బాక్సులు, ఇతర సామగ్రితో సిబ్బంది తమకు కేటాయించిన బూతులకు చేరుకున్నట్లు పేర్కొన్నారు. పోలింగ్ ప్రశాంతంగా జరిగేలా సుమారు 200 మంది పోలీసులతో గట్టి బందోబస్తు ఏర్పాటు చేశామని వివరించారు.నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, పట్టణమంతా పోలీసుల పహారాలో ఉందని స్పష్టం చేశారు. ఓటర్లు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించు కోవాలని కోరారు.

## చిన్న వ్యాపారులకు న్యాయం చేస్తాం : హన్మంత్ రెడ్డి



తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 10:

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ప్రగతి నగర్ డివిజన్ పరిధి చెరువు గట్టు ప్రాంతంలో జీవనోపాధి కోల్పోయిన చిన్న వ్యాపారులకు న్యాయం చేస్తామని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి కోలన్ హన్మంత్ రెడ్డి హామీ ఇచ్చారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ప్రగతి నగర్ డివిజన్ నుంచి కూకట్‌పల్లి వెళ్లే ప్రధాన రహదారి మార్గంలోని చెరువు గట్టు ప్రాంతంలో జీవనోపాధి కోసం చిన్న వ్యాపారాలు నిర్వహిస్తున్న వారిని ఇటీవల హైడ్రా అధికారులు ఖాళీ చేయించి ప్రత్యామ్నాయ స్థలాన్ని చూపించారు. అయితే ఆ స్థలంపై కొంత మంది వివాదం సృష్టించడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న వ్యాపారులు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి కోలన్ హన్మంత్ రెడ్డి ని ఆశ్రయించారు. ఈ సందర్భంగా హన్మంత్ రెడ్డి వ్యాపారుల సమస్యలను అడిగి తెలుసుకుని, సంబంధిత రెవిన్యూ, మున్సిపల్ అధికారులతో మాట్లాడారు. అవసరమైతే జిల్లా కలెక్టర్, ఆర్‌డిఓ తో కూడా చర్చించి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతామని తెలిపారు. పేద కుటుంబాలకు ఇదే ఏకైక ఉపాధి మార్గమని పేర్కొంటూ, రోడ్డు విస్తరణ, అభివృద్ధి పనులు అవసరమైనప్పటికీ పేదల జీవనోపాధిని కూడా సమానంగా పరిగణనలోకి తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ అభిప్రాయాన్ని వెల్లడించారు. ప్రత్యామ్నాయంగా చూపించిన స్థలం పూర్తిగా ప్రభుత్వ స్థలమని, అక్కడ ఉన్న లిటిగేషన్లను తొలగించి రెండు మూడు రోజుల్లో చిన్న వ్యాపారులకు శాశ్వతంగా దుకాణాలు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలేటి శ్రీనివాస్‌తో పాటు బాధిత వ్యాపారులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు భద్రతా ఏర్పాట్లు పూర్తి

- జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్.
- ఎన్నికలు నిర్వహణకు 900 మంది పోలీస్‌లతో పటిష్ట బందోబస్తు.






జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 10

జిల్లాలో 5 మున్సిపాలిటీల ఎన్నికలను శాంతియుతంగా, స్వేచ్ఛాయుతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు జిల్లా పోలీస్ శాఖ అన్ని భద్రతా ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ తెలిపారు. ఎన్నికల విధుల్లో భాగంగా పోలీస్ అధికారులు, సిబ్బందితో జిల్లా కేంద్రంలో ఓ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన బ్రీఫింగ్ కార్యక్రమం నిర్వహించారు ఎన్నికల విధులకు సంబందించి పోలీసు అధికారులు, సిబ్బందికి ఎన్నికల ప్రాముఖ్యతను వివరిస్తూ, ఎన్నికల విధులు ఏవిధంగా పకడ్బందీగా నిర్వహించాలి అని, సిబ్బంది చేయవలసిన,చేయకూడని విధుల గురించి జిల్లా ఎస్పీ క్షుణ్ణంగా వివరించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ జగిత్యాల, రాయికల్, ధర్మపురి, కోరుట్ల, మెట్‌పల్లి మున్సిపాలిటీల పరిధిలోని మొత్తం 136 వార్డులకు ఎన్నికలు నిర్వహించనున్నట్లు, ఇందుకోసం 379 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు ఎన్నికల విధుల కోసం 900 మంది పోలీస్ సిబ్బంది నియమించబడినట్లు పేర్కొన్నారు. పోలింగ్ సామగ్రిని పటిష్ట ఎస్కార్ట్‌తో పోలింగ్ కేంద్రాలకు తరలించేందుకు 45 రూట్లలో పోలీస్ సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. భద్రతా చర్యలలో భాగంగా 4 గురు డీఎస్పీ లతో స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్, 11 మంది సీఐ లతో స్ట్రైకింగ్ ఫోర్స్ టీమ్స్,ఎస్ఐ ల ఆధ్వర్యంలో పెట్రోలింగ్ టీమ్స్ ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఎన్నికల సందర్భంగా పోలీసుల విధి విధానాలపై పోలీస్ అధికారులకు, సిబ్బందికి స్పష్టమైన దిశానిర్దేశం చేసినట్లు తెలిపారు. పౌరుల స్వేచ్ఛకు భంగం కలగకుండా, ఎలాంటి ప్రలోభాలకు తావు లేకుండా ప్రతి ఓటరు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేలా అన్ని ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. పోలింగ్ కేంద్రాల్లోకి సెల్ ఫోన్లు, మందుగుండు సామగ్రి, ఇంక్ బాటిళ్లు,వాటర్ బాటిళ్లు తీసుకువెళ్లడం నిషేధమని, పోలింగ్ బూత్‌లో సెల్ఫీలు దిగడంపై పూర్తిగా నిషేధం ఉంటుందని తెలిపారు. ఎవరైనా చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీలు రఘు చందర్, సి.ఐలు కరుణాకర్, సుధాకర్,రవి,రామ్ నరసింహారెడ్డి, ఆర్.ఐ లు వేణు,ఎస్.ఐ లు పోలీస్ సిబ్బంది,పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికలు సమర్ధవంతంగా నిర్వహించాలి

- ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలి.
- ప్రజాస్వామ్యంలో ఓటుకు ఎంతో విలువ ఉంది.
- జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

ఏటూరునాగారం, ఫిబ్రవరి 10 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:




బుధవారం జరగనున్న ములుగు మున్సిపాలిటీ ఒకటవ పోలింగ్ సందర్భంగా అన్ని పోలింగ్ కేంద్రాల్లో పూర్తిస్థాయిలో ఏర్పాట్లు చేశామని, ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరు విలువైన తమ ఓటును వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రి కళాశాల వద్ద ఏర్పాటు చేసిన బ్యాలెట్ పత్రాల పంపిణీ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. పరిశీలించారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లోని ఏర్పాట్లను పరిశీలించారు. పోలింగ్ కేంద్రాలకు వెళ్లనున్న ఎన్నికల సిబ్బందితో మాట్లాడారు. ఎన్నికల సామాగ్రిని చెక్ లిస్ట్ ప్రకారం క్షుణ్ణంగా తనిఖీ చేసుకోవాలని తెలిపారు. ఏవైనా సమస్యలు ఉంటే రూట్, మానిటరింగ్ అధికారులకు తెలియజేయాలని సూచించారు. ఎన్నికల కమిషన్ నియమ నిబంధనలను పాటిస్తూ ఎన్నికల ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. ఎన్నికల సామాగ్రితో ప్రభుత్వం ఏర్పాటు చేసిన వాహనాల్లోనే పోలింగ్ కేంద్రాలకు చేరుకోవాలని, అధికారులు సూచించిన చోటే బస చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటుకు ఎంతో విలువ ఉందని వివరించారు. ములుగు మున్సిపాలిటీ లో 20 వార్డులకు గాను 83 మంది అభ్యర్థులు పోటీలో ఉండగా 13వేల 500 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారని తెలిపారు. ఎన్నికల్లో విధులు నిర్వహించడానికి ఆర్వో, ఏఆర్ఓ, పిఓ, ఏపీఓలను నియమించడంతో పాటు ఎఫ్ ఎస్ సి, ఎస్ ఎస్ టి బృందాలతో వందమంది అధికారులను నియమించామని తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో వెబ్ కాస్టింగ్ కెమెరాలు 40 వరకు ఏర్పాటు చేశామని, పోలింగ్ ముగిసిన అనంతరం బ్యాలెట్ పత్రాలను భద్రపరచడానికి ప్రత్యేక గదులు ఏర్పాటు చేశామని తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద నిరంతరం పర్యవేక్షించేందుకు వాహనాలను సిద్ధం చేశామని, పోలింగ్ ను ప్రశాంతంగా నిర్వహించడానికి ఓటర్లు, అన్ని పార్టీల నాయకులు సహకరించాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, మున్సిపల్ కమిషనర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలి

- అన్ని పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ ఏర్పాటు
- అన్ని ఏర్పాట్లు పూర్తి

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 10, తెలంగాణ పత్రిక



మున్సిపల్ ఎన్నికల్లో సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ పరిధిలోని ఓటర్లు స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలని ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ పిలుపు ఇచ్చారు. ఈ నెల 11వ తేదీన బుధవారం సిరిసిల్ల, వేములవాడలో మున్సిపల్ ఎన్నికలు నిర్వహించనున్న సందర్భంగా వేములవాడ ప్రభుత్వ జూనియర్ కళాశాల, సిరిసిల్ల గీతానగర్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన పోలింగ్ సామగ్రి డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లో ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్, జిల్లా మున్సిపల్ ఎన్నికల సాధారణ పరిశీలకులు డాక్టర్ శ్రీనివాస్ రెడ్డితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎన్నికల సామగ్రి తీసుకున్న అధికారులు, సిబ్బందితో మాట్లాడారు. రాష్ట్ర ఎన్నికల సంఘం నిబంధనల మేరకు ఎన్నికల అధికారులు, సిబ్బందికి శిక్షణ ఇచ్చామని వెల్లడించారు. ఎస్ఈసీ నిబంధనలకు మేరకు విధులు నిర్వర్తించాలని సూచించారు. పోలింగ్ అధికారులు, సిబ్బంది బ్యాలెట్ పేపర్, బ్యాలెట్ బాక్స్ లు చెక్ చేసుకోవాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల్లో అన్ని వసతులు కల్పించామని తెలిపారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేశామని వెల్లడించారు. పోలింగ్ కేంద్రం పరిధిలో 100 మీటర్ల వరకు మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలులో ఉంటుందని స్పష్టం చేశారు. మొబైల్ ఫోన్లకు అనుమతి లేదని స్పష్టం చేశారు. దివ్యాంగులకు ర్యాంపు, వీల్ చైర్ సౌకర్యం కల్పించామని తెలిపారు. సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ పరిధిలోని ఓటర్లు అందరూ పెద్ద సంఖ్యలో తరలి వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని పిలుపు ఇచ్చారు. ఎన్నికల ప్రక్రియ ముగిసిన తర్వాత బ్యాలెట్ బాక్స్ లు, బ్యాలెట్ పేపర్ అకౌంట్, పీఓ డైరీ రిసెప్షన్ కేంద్రాల్లో అప్పగించాలని వివరించారు. ఈ నెల 13 వ తేదీన సిరిసిల్ల, వేములవాడ సినారే కళామందిర్ లో కౌంటింగ్ కోసం అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో 39 వార్డులు, వేములవాడ మున్సిపల్ పరిధిలో 28 వార్డులు ఉన్నాయని, సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో 117, వేములవాడ మున్సిపల్ పరిధిలో 58 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామని తెలిపారు.సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో 39,942 మంది పురుషులు, 42,011 మంది మహిళా ఓటర్లు, 06 ఇతర ఓటర్లు ఉన్నారని, మొత్తం ఓటర్లు 81,959 మంది ఉన్నారని వెల్లడించారు. అలాగే వేములవాడ మున్సిపల్ పరిధిలో 19,580 మంది పురుషులు, 21,279 మంది మహిళా ఓటర్లు, 18 ఇతర ఓటర్లు, మొత్తం ఓటర్లు 40,877 మంది ఉన్నారని తెలిపారు.సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో రిజర్వ్ స్టాఫ్ తో కలిపి రిటర్నింగ్ అధికారులు 15, వేములవాడ మున్సిపల్ పరిధిలో రిటర్నింగ్ అధికారులు 12 కలిపి మొత్తం 27 మందికాగా, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో 15, వేములవాడ మున్సిపల్ పరిధిలో 12 కలిపి మొత్తం 27 మందిని నియమించామని తెలిపారు.సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో ప్రిసైడింగ్ అధికారులు 140, వేములవాడ మున్సిపల్ పరిధిలో ప్రిసైడింగ్ అధికారులను 70 మందిని, సిరిసిల్ల, వేములవాడ మున్సిపాలిటీలలో కలిపి ఏపీఓలు మొత్తం 210 మంది, రెండు మున్సిపాలిటీల్లో ఓపీఓలు మొత్తం 630 మందిని నియామకం చేశామని వెల్లడించారు.

**ఓటరు జాబితాలో పేరు ఉండి ఓటరు గుర్తింపు కార్డు లేకున్నా..**

ఓటు హక్కు వినియోగించుకోవడానికి ఓటరు జాబితాలో పేరుండి .. ఓటరు గుర్తింపు కార్డు (ఎపిక్ కార్డు) కాకుండా ఈ కింద చూపిన ప్రత్యామ్నాయ ఫొటో ఐడీలలో దేనినైనా ఒకటి పోలింగ్ సిబ్బందికి చూపి తమ ఓటు హక్కును వినియోగించుకోవచ్చని వెల్లడించారు. ఆధార్, ఉపాధి హామీ జాబ్ కార్డు, బ్యాంకు, తపాలా కార్యాలయం జారీ చేసిన ఫొటోతో కూడిన పాస్ బుక్, కేంద్ర కార్మికశాఖ జారీ చేసిన ఆరోగ్య బీమా స్మార్ట్ కార్డు లేదా ఆయుష్మాన్ భారత్ హెల్త్ కార్డ్, డ్రైవింగ్ లైసెన్స్, పాన్ కార్డు, నేషనల్ పాపులేషన్ రిజిస్టర్ కింద రిజిస్ట్రార్ జనరల్ అండ్ సెన్సెస్ కమిషనర్ ఇండియా జారీ చేసిన స్మార్ట్ కార్డు, భారతీయ పాస్ పోర్ట్, ఫొటోతో కూడిన పెన్షన్ పత్రాలు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు, పీఎస్ యూలు, పబ్లిక్ లిమిటెడ్ కంపెనీలు జారీ చేసిన ఉద్యోగ గుర్తింపు కార్డులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు జారీ చేసిన అధికారిక గుర్తింపు కార్డులు, కేంద్ర సామాజిక న్యాయ సాధికారత మంత్రిత్వ శాఖ జారీ చేసిన యూనిక్ డిజేబుల్ గుర్తింపు కార్డు (యూడీఐడీ)లు కలిగి ఉండాలని వివరించారు. పరిశీలనలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, ఆర్డీఓలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్, మున్సిపల్ కమిషనర్లు ఖదీర్ పాషా, సంపత్ కుమార్, తహసీల్దార్లు మహేష్ కుమార్, జయంత్ కుమార్, అధికారులు జగన్ మోహన్ రెడ్డి, శ్రీనివాసాచారి, భారతి, అన్సార్, మీర్జా ఫసహత్ అలీ బేగ్ తదితరులు పాల్గొన్నారు.

# కొత్తపల్లి పాఠశాలలో పెన్నులు అంగన్వాడి ప్రీ ప్రైమరీ కేంద్రాలలో పలకలు పంపిణీ

- ఎమ్మెల్యే పోచారం జన్మదిన వేడుకల సందర్భంగా.....

కోటగిరి తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 10.



కోటగిరి మండలంలోని కొత్తపల్లి గ్రామంలో సహకార సంఘ ఆవరణలో రాష్ట్ర వ్యవసాయ సలహాదారు బాన్సువాడ నియోజకవర్గ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి జన్మదినాన్ని పూరస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఏఎంసీ డైరెక్టర్ సుదర్శన్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే పోచారంకు గ్రామస్తుల పార్టీ నాయకుల కార్యకర్తల తరఫున శుభాకాంక్షలు తెలిపారు. నాయకులు కార్యకర్తలు ఒకరినొకరు స్వీట్లు తినిపించు కున్నారు. పార్టీ నాయకులకు కార్యకర్తలకు యువకులకు గ్రామస్తులకు అరటి పండ్లు కేక్ స్వీట్లు పంచి పెట్టారు. ప్రాథమిక పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు పెన్నులను, అంగన్వాడి,ప్రీ ప్రైమరీ కేంద్రాలలో పలకలను పుప్పల సైదయ్య స్థానిక నాయకులతో కలిసి చిన్నారులకు పంపిణీ చేశారు. అనంతరం పాఠశాల లోని విద్యార్థిని విద్యార్థులకు అరటి పండ్లు స్వీట్లను పంచిపెట్టారు. ఈ కార్యక్రమం సందర్భంగా సుదర్శన్ మాట్లాడుతూ పోచారంకు 77వ. జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ ఆయన ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఎల్లవేళలా జీవించాల ని భగవంతుని ప్రార్థిస్తున్నామన్నారు నియోజకవర్గంలోని ప్రజలకు అందుబాటు లో ఉంటూ ఏ సమస్యలను వచ్చిన నేను ఉన్నాను అంటూ గ్రామస్తులకు పార్టీ నాయకులకు కార్యకర్తలకు భరోసానిస్తూ సమస్యలను పరిష్కరిస్తారని గుర్తు చేశాడు అలాంటి నాయకుడు బాన్స్ వాడ నియోజకవర్గంలో ఉండడం మాకు చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ ఉప సర్పంచ్ వాడిత్య కమలాబాయి వార్డు మెంబర్లు కోటగిరి సతీష్ వెనుతుర్ల పార్వతి కొండారెడ్డి మాజీ సొసైటీ డైరెక్టర్లు అశోక్ రెడ్డి పులిచర్ల లక్ష్మారెడ్డి మాజీ ఏఎంసి డైరెక్టర్ సుదర్శన్ గ్రామ పెద్ద లు పుప్పల సాయిలు సాలూరి పెద్ద రాజన్న సైదయ్య రేణి సాయిలు గంగారం లక్ష్మన్ పోచయ్య ఖాజా మూలే రమణారెడ్డి వెనుతుర్ల కొండారెడ్డి పులిచెర్ల అశోక్ రెడ్డి మాడెం సాయిలు యువకులు పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సాహితీ కళావేదిక ఆధ్వర్యంలో నూతన ప్రెస్ క్లబ్‌కు ఘన సన్మానం

తెలంగాణ పత్రిక శ్రీరంగాపూర్ మండల్ తేదీ 10 ఫిబ్రవరి 2026

పత్రికా రంగానికి సేవలందిస్తున్న నూతన ప్రెస్ క్లబ్‌కు సాహితీ కళావేదిక కళాకారులు మంగళవారం నాడు ఘనంగా సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానికంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ సభ్యులను శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా సాహితీ కళావేదిక జిల్లా అధ్యక్షుడు పలుస శంకర్ గౌడ్ మాట్లాడుతూ సమాజంలో జరిగే మంచిచెడు అంశాలను ప్రజలకు తెలియజేయడంలో జర్నలిస్టుల పాత్ర అమూల్యమన్నారు. ప్రజాస్వామ్యంలో పత్రికా రంగం నాల్గవ స్థంభంగా వ్యవహరిస్తూ ప్రజా సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడంలో కీలకంగా నిలుస్తుందన్నారు. అలాంటి బాధ్యతాయుతమైన పాత్ర పోషిస్తున్న ప్రెస్ క్లబ్ సభ్యులను సన్మానించడం గర్వకారణమని తెలిపారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు బాలరాజు మాట్లాడుతూ కళాకారులు, సాహితీవేత్తలు జర్నలిస్టులకు ఎల్లప్పుడూ అండగా నిలవడం ఆనందకరమన్నారు. భవిష్యత్తులో సమాజ హిత కార్యక్రమాల్లో సాహితీ కళావేదికతో కలిసి పనిచేస్తామని తెలిపారు. అనంతరం సాహితీ కళా వేదిక కళాకారులు , జర్నలిస్టుల ఆధ్వర్యంలో శిలవు నీవే శిల్పివీ నీవే పుస్తకావిష్కరణ చేశారు.ఈ కార్యక్రమంలో కవి జనజ్వాల, సినారె అవార్డు గ్రహీత సత్తార్, వాక్యత బైరోజు



చంద్రశేఖర్, బాలస్వామి, స్వామి, రాములు, ఉప సర్పంచ్ కళ్యాణికారి ఖాజా, మాజీ వార్డు సభ్యులు సంపత్ నాయుడు మాజీ సింగిల్ విండో డైరెక్టర్ సుదర్శన్ రెడ్డి. జర్నలిస్టులు రంగస్వామి నాయుడు, వేణుగోపాల్, కిట్టు స్వామి, శివ సాగర్, నరేష్ గౌడ్, హరీష్ గౌడ్, నారాయణ, పెండెం నరేష్, మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికలకు 800 పోలీస్ సిబ్బందితో పటిష్ట భద్రత ఏర్పాట్లు

- పోలింగ్ పూర్తి అయ్యేవరకు అధికారులు,సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి
- స్వేచ్ఛాయుత వాతావరణంలో ప్రజలు ఓటు హక్కును వినియోగించుకోవాలి
- ఎన్నికలు జరిగే మున్సిపాలిటీలలో 163 దీఛీూా (144 సెక్షన్ అమలు).
- జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే. ఐపీఎస్

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 10, తెలంగాణ పత్రిక

సిరిసిల్ల,వేములవాడ మున్సిపల్ పరిధిలో జరుగు ఎన్నికల నేపథ్యంలో ప్రజలు స్వేచ్ఛయుత వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకునెల,ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా 800 మంది పోలీస్ సిబ్బందితో పటిష్ట భద్రత ఏర్పాట్లు చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే తెలిపారు. మంగళవారం సిరిసిల్ల,వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్లలో ఎన్నికల విధులు నిర్వహించే పోలీస్ అధికారులకు, సిబ్బందికి ఎన్నికల విధులపై జిల్లా ఎస్పీ దిశ నిర్దేశం చేశారు.ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా మున్సిపల్ ఎన్నికలు నిర్వహించేందుకు సిరిసిల్ల, వేములవాడ మున్సిపాలిటీల పరిధిలో రూట్ మొబైల్స్: 17 జోనల్ టీమ్స్ : 06 (ఇన్స్పెక్టర్ స్థాయి అధికారితో), రిసర్వ్ టీమ్స్ : 04 ,స్ట్రయికింగ్ ఫోర్స్ : 02 , స్పెషల్ స్ట్రయికింగ్ ఫోర్స్ : 02, ఏర్పాటు చేసి మొత్తం 800 మంది పోలీస్ సిబ్బందిని వినియోగిస్తున్నామన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద విధులు నిర్వహించే సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ ఎట్టి పరిస్థితుల్లోనూ పోలింగ్ కేంద్రాలను వదిలి వెళ్లరాదని,రూట్ మొబైల్ అధికారులు తమకు కేటాయించిన రూట్లలో నిరంతరం పెట్రోలింగ్ నిర్వహించాలని,పోలింగ్ కేంద్రాల వద్ద,రూట్లలో ఎన్నికల ప్రశాంత వాతావరణానికి భంగం కలిగించే చిన్న సంఘటన ఎదురైన వెంటనే సంబంధిత ఉన్నతాధికారులకు సమాచారం



అందించాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లోకి సెల్ ఫోన్లు, మందుగుండు సామగ్రి, ఇంక్ బాటిళ్లు, వాటర్ బాటిళ్లు తీసుకువెళ్లడం నిషేధమని, పోలింగ్ బూత్‌లో సెల్ఫీలు దిగడంపై పూర్తిగా నిషేధం ఉంటుందని తెలిపారు.ఎన్నికలు జరిగే మున్సిపాలిటీలలో 163 దీఛీూా (144 సెక్షన్) అమలులో ఉంటుందని,ఎన్నికల నియమావళి అమల్లో ఉన్నందున ఆంక్షలను ప్రతి ఒక్కరు తప్పనిసరిగా పాటించాలని, ఎన్నికల నియమాలను అతిక్రమిస్తే చట్టపరమైన తీసుకుంటాని తెలిపారు.ప్రజాస్వామ్య ప్రక్రియ సజావుగా సాగాలంటే నిబంధనలు పాటించడం ప్రతి ఒక్కరికీ బాధ్యత అన్నారు.ఎస్పీ వెంట వేములవాడ ఏఎస్పీ రుత్విక్ సాయి, అదనపు ఎస్పీ చంద్రయ్య, డిఎస్పీ నాగేంద్రచాలరి,ఇన్స్పెక్టర్ లు,ఆర్.ఐ లు,ఎస్.ఐ లు , పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను పరిశీలించిన జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ జితేష్ వి. పాటిల్

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 9

మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఏర్పాటు చేసిన ఎన్నికల డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మంగళవారం పరిశీలించారు. ఇల్లందు మున్సిపాలిటీ పరిధిలోని సింగరేణి పాఠశాల ఆవరణలో, కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పాల్వంచ అనుబోస్ ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లో చేపట్టిన ఏర్పాట్లను కలెక్టర్ సమగ్రంగా పరిశీలించారు. ఈ సందర్భంగా, ఎన్నికల సామగ్రి పంపిణీ, స్వీకరణ ప్రక్రియలు సజావుగా, ఎటువంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పోలింగ్ సిబ్బందికి బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పేపర్లు తదితర ఎన్నికల సామగ్రి క్రమబద్ధంగా అందేలా చూడాలని ఆదేశించారు. ప్రతి బ్యాలెట్ బండిల్‌పై సీల్, అధికారుల సంతకాలు తప్పనిసరిగా ఉండేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లో ఏర్పాటు చేసిన కౌంటర్లు, ఎన్నికల సామగ్రి సరఫరా వ్యవస్థ, రిసెప్షన్ రూమ్ కార్యకలాపాలను కలెక్టర్ పరిశీలించారు. అలాగే, సిబ్బందికి తాగునీటి వసతి, వైద్య శిబిరం, అల్పాహారం, భోజన వసతి, షామియానాలు తదితర అన్ని మౌలిక సదుపాయాలు పకడ్బందీగా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఎలాంటి లోటుపాట్లు లేదా గందరగోళానికి తావులు లేకుండా, చెక్‌లిస్టు ఆధారంగా ఎన్నికల నిర్వహణకు అవసరమైన అన్ని సామగ్రి అందిందా లేదా జాగ్రత్తగా పరిశీలించాలని కలెక్టర్ హెచ్చరించారు. సిబ్బంది నిర్దేశిత పోలింగ్ కేంద్రాలకు సకాలంలో చేరేలా పర్యవేక్షించాల్సిన బాధ్యత అధికారులకు అప్పగించారు. అలాగే, పోలింగ్ సామగ్రి, ముఖ్యంగా బ్యాలెట్ పేపర్లను తరలించే సమయంలో




సాయుధ పోలీసు బందోబస్తు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని సూచించారు. ఏవైనా సమస్యలు తలెత్తిన సందర్భంలో వెంటనే కలెక్టర్ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఎన్నికల ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా, ప్రశాంతంగా నిర్వహించడానికి అన్ని సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ జితేష్ వి. పాటిల్ స్పష్టం చేశారు. ఈ పరిశీలనలో సంబంధిత ఎన్నికల అధికారులు, రెవెన్యూ, పోలీస్ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 10





మున్సిపల్ ఎన్నికలకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ తెలిపారు.మెట్‌పల్లి, కోరుట్ల,జగిత్యాల పట్టణాలలో ఏర్పాటు చేసిన మున్సిపల్ ఎన్నికల డిస్ట్రిబ్యూషన్,రిసెప్షన్ కేంద్రాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు.జగిత్యాల పట్టణంలో ఏర్పాటు చేసిన కేంద్రాన్నీ జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాలలో చేపట్టిన ఏర్పాట్లపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ సిబ్బందికి కేటాయించిన బాధ్యతల పంపిణీ తీరును జిల్లా కలెక్టర్ పరిశీలించారు.ఎన్నికల నిర్వహణకు అవసరమైన లాజిస్టిక్స్,బ్యాలట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, ఇతర ఎన్నికల సామగ్రినీ,ఎన్నికల సిబ్బంది కి ఏర్పాటు చేసిన భోజనాలను స్వయంగా పరిశీలించారు. వంట,భోజనాల ప్రదేశంలో పరిశుభ్రత పాటించాలని, రుచికరమైన వంటలు ఎన్నికల సిబ్బందికి అందించాలని ఆదేశించారు.భోజనాల అనంతరం ఎన్నికల సిబ్బంది వారికి కేటాయించిన పోలింగ్ స్టేషన్ లకు ఎన్నికల సామాగ్రి తో ఏర్పాటు చేసిన బస్సుల్లో సమయానికి చేరుకోవాలని,అధికారులు ఏర్పాటు చేసిన చోటనే బస చేయాలని ఆదేశించారు.ఎన్నికల ప్రక్రియ సజావుగా జరిగేలా అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.పోలింగ్ రోజున ఎలాంటి అవాంతరాలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పోలింగ్ కేంద్రాలలో మౌలిక సదుపాయాలు పూర్తి స్థాయిలో ఉండేలా చర్యలు చేపట్టాలని తెలిపారు.ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బంది ఖచ్చితంగా సమయపాలన పాటించాలని తెలిపారు.ఎన్నికల నిర్వహణలో నిబంధనలు కచ్చితంగా అమలు చేయాలని ఆదేశించారు.జిల్లాలో 5 మున్సిపాలిటీలైన జగిత్యాల, ధర్మపురి, రాయికల్, కోరుట్ల మరియు మెట్ పెల్లి లలో మొత్తం 136 వార్డులుండగా, 2,31,627 మంది ఓటర్లు కలరు. ఇందుకోసం మొత్తం 379 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. జిల్లాలోని 5 మున్సిపాలిటీలలో 455 మంది పోలింగ్ అధికారులు, 455 మంది సహాయ అధికారులు, 1637 మంది సిబ్బందికి శిక్షణ ఇచ్చి విధులు కేటాయించామని తెలిపారు.అన్ని కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్,ఉంటుందని పోలింగ్ సరళిని కలెక్టరేట్ నుంచి నేరుగా పర్యవేక్షించేలా ఏర్పాట్లు చేశామని తెలిపారు.కలెక్టరేట్లో కంట్రోల్ రూం ఏర్పాటు చేసి నిరంతరం పర్యవేక్షిస్తున్నామని తెలిపారు.24 గంటలపాటు టోల్ ఫ్రీ 96662 34383 ఏర్పాటుచేశామని తెలిపారు.

# కోటగిరిలో ఘనంగా పోచారం జన్మదిన వేడుకలు.



కోటగిరి తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 10.

కోటగిరి మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద రాష్ట్ర వ్యవసాయ సలహాదారులు బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి 77వ. జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు షాహిద్ హుస్సేన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆయన వేడుకలను పురస్కరించుకొని పోచారం శ్రీనివాస్ రెడ్డికి మాజీ ఎంపీటీసీ మనోహర్ మండల పార్టీ నాయకులు వివిధ గ్రామాల సర్పంచులు కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం సందర్భంగా మాజీ ఎంపీటీసీ కొట్టం మనోహర్ మాట్లాడుతూ బాన్స్వాడ నియోజకవర్గంలోని వివిధ మండలాలను గ్రామపంచాయతీలను అభివృద్ధి పరచిన ఘనత పోచారం శ్రీనివాస్ రెడ్డిదే అన్నారు.నేటికి 77 సంవత్సరాలు ఉన్నా నియోజకవర్గంలోని అన్ని పనులను తెలుసుకొని పరిష్కరిస్తారని అన్నారు. మండలాల్లోని గ్రామాల్లోని సమస్యలను తెలుసుకుంటూ బాన్సువాడ నియోజకవర్గాన్ని అభివృద్ధి పరచడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఆయన ఆయు ఆరోగ్యాలతో సుఖసంతోషాలతో ఎల్లవేళలా సంతోషంగా ఉండాలని దేవుని వేడుకుంటున్నామన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు షాహిద్ హుస్సేన్ కోటగిరి సర్పంచ్ బర్ల మధుకర్ కొత్తపల్లి సర్పంచ్ పుష్పల గంగారం ఏఎంసి వైస్ చైర్మన్ అనిల్ కులకర్ణి వివిధ గ్రామాల నాయకులు సూర్యకాంత్ శంకర్ విజయ్ తోట శ్రీకాంత్ అఫ్జల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ వార్డ్ మెంబర్ కన్నం శ్రీనివాస్ సాయిలు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# హ్యూమన్ రైట్స్ సర్వీసెస్‌లో విద్యారత్న అవార్డు అందుకున్న మల్లారెడ్డిపల్లి వాసి మోరె శ్రీనివాస్..



వీణవంక ప్రతినిధి, ఫిబ్రవరి 10( తెలంగాణ పత్రిక).

వీణవంక మండలం మల్లారెడ్డిపల్లి గ్రామానికి చెందిన (ప్రవేట్ ఉపాధ్యాయుడు) హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ సర్వీసెస్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు మోరే శ్రీనివాస్ ఫిబ్రవరి 8 తేదీన రవీంద్రభారతిలో హ్యూమన్ రైట్స్ ప్రొడక్షన్ సర్వీసెస్ అవార్డుల్లో భాగంగా సమాజానికి అందిస్తున్న ఉత్తమ సేవలను గుర్తించి విద్యారత్న అవార్డు అందజేసి,శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. కరీంనగర్ జిల్లా అధ్యక్షులుగా హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ సర్వీసెస్‌లో పేదలకు అండగా నిలుస్తూ, బడుగు బలహీన వర్గాలకు హక్కుల పై అవగాహన కలిగిస్తూ, ఉపాధ్యాయుడిగా విద్యార్థులకు, జిల్లా అధ్యక్షులుగా సమాజానికి ఉత్తమ సేవలందిస్తున్న మోరె శ్రీనివాస్ విద్యారత్న అవార్డుకు ఎంపిక చేసి అందజేయడం అభినందనీయమని, శుభాకాంక్షలు తెలుపుతూ తోటి ఉపాధ్యాయ బృందం, గ్రామస్తులు సంతోషాన్ని వ్యక్తపరిచారు.

# నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి తోనే సాధ్యం

- తెలంగాణ కమ్యూనిటీ పారామెడిక్ వైద్యుల ఐక్య వేదిక అధ్యక్షులు ఉక్కుల అశోక్



ఆదిభట్ల సర్కిల్ ఫిబ్రవరి 10 (తెలంగాణ పత్రిక ):

ఇబ్రహీంపట్నం నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి స్థానిక ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి తోనే సాధ్యమవుతుందని,సబ్బండ వర్గాల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వ సారథ్యంలో ఎమ్మెల్యే అహర్నిశలు కృషి చేస్తున్నారని తెలంగాణ కమ్యూనిటీ పారామెడిక్ వైద్యుల ఐక్య వేదిక అధ్యక్షుడు ఉక్కుల అశోక్ కొనియాడారు.ఎమ్మెల్యే ఆదేశాల మేరకు మంగళవారం ఆదిభట్ల సర్కిల్ కొంగర కలాన్ 54వ డివిజన్ చింతపల్లిగూడ గ్రామంలో ఎమ్మెల్యే సహకారముతో 50లక్షల రూపాయల విలువ మేరకు శశ్మాన వాటిక ప్రహరీ, హైమాస్ట్ లైట్ సీసీరోడ్డు నిర్మాణ పనులకు ముగ్గు వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొని క్రొత్త పనులకు శ్రీకారం చుట్టారు.ఈ కార్యక్రమంలో ఆదిభట్ల సర్కిల్ వర్క్ ఇన్స్పెక్టర్ జాన్సన్,చింత పల్లిగూడ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు జోగు నర్సింహ,సీనియర్ నాయకులు శేరి రమేష్ తో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

## శ్రీరాముల పేట స్టేజి వద్ద బైక్ ను ఢీకొట్టిన ట్రాక్టర్...

**– తీవ్రంగా గాయపడ్డ భార్య భర్తలు..**

వీణవంక ప్రతినిధి, ఫిబ్రవరి 10 ( తెలంగాణ పత్రిక).



వీణవంక మండలం చల్లూరు గ్రామానికి చెందిన భార్య భర్తలు అబ్దుల్ సమీర్ పాషా (45), అఫ్రీన్ సుల్తానా (40)ద్విచక్ర వాహనంపై చల్లూరు నుండి జమ్మికుంట వైపు వెళు_ుండగా, శ్రీరాములపేట స్టేజి వద్ద ఊరిలో నుండి హఠాత్తుగా ట్రాక్టర్ రోడ్డు పైకి రాగా, ప్రమాదం జరిగి బైక్ పై వెళ్తున్న ఇరువురి భార్యాభర్తలకు కాళ్లు విరిగి తీవ్రంగా పడగా, సమాచారం అందుకున్న వీణవంక 108 సిబ్బంది ఈఎంటి ఐలవేని కుమారస్వామి పైలట్ చిలుముల దేవయ్య అత్యవసర ప్రథమ చికిత్స అందించి క్షతగాత్రులను కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## మునిసిపల్ ఎన్నికల సందర్భంగా ఈరోజు బోధన్ లో స్ట్రాంగ్ రూములను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి.



తెలంగాణ పత్రిక బోధన్ మండలం.. ఫిబ్రవరి 10..

నిజాంబాద్ జిల్లా బోధన్ పట్టణంలోని మునిసిపల్ ఎన్నికలు రేపు ఉదయం ఏడు గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా చూడాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు ఉద్యోగులు తమకు ఎలాంటి ఇబ్బందు లేకుండా ఏ ర్పట్లను చూడాలని భోధ న్ సబ్ కలెక్టర్కు మరియు మున్సిపల్ కమిషనర్ కు అధికారులకు ఆమె సూచనలు ఇవ్వడం జరిగింది బ్యాలెట్ పేపర్లను చాలా జాగ్రత్తగా చూసుకొని ఎప్పటికప్పుడు ఓటర్ లిస్టులో అభ్యర్థుల పేర్లు కరెక్ట్ గా ఉన్నాయా లేదో ఒకసారి చెక్ చేయమని దొంగ ఓట్లకు తావివ్వనియ్యకుండా చూడాలని ఆమె అన్నారు జిల్లా కలెక్టర్ వెంట బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహా మున్సిపల్ కమిషనర్ కృష్ణ యాదవ్ ఎమ్మార్వో విటల్ మరియు ఎలక్షన్ డ్యూటీకి వచ్చినటువంటి ఆఫీసులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూడాలని అలాగే పోలీసు బందోబస్తు ఏర్పాట్లు బోధన్ ఏసిపి శ్రీనివాస్ గారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది.

## సీఎం కప్ పోటీల్లో రబింద్ర విద్యార్థి ప్రతిభ

**– రాష్ట్రస్థాయికి ఎంపికైన మధుప్రియ**




ముధోల్:10 ఫిబ్రవరి(తెలంగాణ పత్రిక)

సీఎం కప్ మండల స్థాయి, జిల్లా స్థాయి యోగ పోటీల్లో రబింద్ర ఉన్నత పాఠశాల 8 తరగతి విద్యార్థి జీ. మధుప్రియ ఉత్తమ ప్రతిభను కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ అసంవార్ సాయినాథ్ తెలిపారు. జిల్లా కేంద్రంలో జరిగిన అండర్ 14 యోగ పోటీల్లో రెండవ స్థానంలో విద్యార్థి ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు పేర్కొన్నారు. దీంతో మంగళవారం పాఠశాల ప్రిన్సిపాల్ అసంవార్ సాయినాథ్, కరస్పాండెంట్ రాజేందర్, యోగ ఉపాధ్యాయులు ఉప్పు రవీందర్‌లు విద్యార్థిని మధు ప్రియను అభినందించి సర్టిఫికెట్, జ్ఞాపికను అందజేశారు.

## రైతు ఉత్పత్తిదారుల సంస్థలో పలువురి రైతుల చేరిక

కామారెడ్డి, ఫిబ్రవరి 10, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలో గల వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు అయిన రైతు ఉత్పత్తి సంస్థలో మంగళవారం దోమకొండ గ్రామానికి చెందిన బోడపుంటి తిరుపతి కంశెట్టి నర్సింలు. షిర బోయిన కొమరయ్య. కదిరి విజయ్ రెడ్డి మరియు పాలకుర్తి రాజేశం, పాలకుర్తి రవితేజ, పాలకుర్తి వినయ్ కుమార్, సంగమేశ్వర గ్రామస్తులు ఆకుల స్వామి, వడ్ల శ్రీనివాస్, నీల రామస్వామి. మాదాపూర్ గ్రామస్తుడైన పందిరి రాజిరెడ్డి మరియు వీరి భార్య పందిరి సుజాత ఈరోజు రైతు ఉత్పత్తి దారుల సంస్థ లో సభ్యత్వం తీసుకున్నారు వీరందరికీ సంఘం

## చింతకాని క్రాస్ గణేష్ నగర్ లో పొట్ల పోచమ్మ ఇల్లు ధ్వంసం పై భూపాలపల్లి ఎస్పీకి ఫిర్యాదు

**– నాకు జరిగిన నష్టం పై రేకుల షెడ్డు ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని ఎస్పీకి వేడుకున్నారు “**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 10 తెలంగాణ పత్రిక :

తాము ఇంట్లో లేని సమయం చూసి 4 తేదీ రాత్రి దాదాపు11గంటల సమయంలో వంగల సుదర్శన్ తండ్రి నర్సయ్య మహాదేవపూర్ ఓదెల సదయ్య కులం విశ్వబ్రాహ్మణ కాటారం కులముకు చెందినవారు. మరి కొంతమందితో కలిసి జెసిబి తో తనకు ఉండబడిన రేకుల షెడ్డు ను కూల్చి వేసినారు.ఇట్టి విషయంపై కాటారం పోలీస్ స్టేషన్‌లో 5 తేదీన ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని ఇట్టి విషయంపై భూపాలపల్లి ఎస్పీ కార్యాలయంలో మంగళవారం ఫిర్యాదు చేశామని తెలిపారు. నాకు గత 30 సంవత్సరాల క్రితం సర్వేనెంబర్ 254/2 లో 22 గుంటల ప్రభుత్వ భూమి2006 సంవత్సరంలో ప్రభుత్వం అందజేయడం జరిగిందని అట్టి భూమిలో కాస్తు చేసుకుంటూ జీవనోపాధి గడుపుతున్న నన్ను భూమిలో నుండి వెలి పోవాలని బెదిరిస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. వారి నుండి నాకు కుటుంబానికి ప్రాణభయం ఉన్నదని నాకు ఉండబడిన ప్రభుత్వ భూమి నా పేరు పైనే ఉన్నదని తెలియజేశారు.వాటికి సంబంధించిన డాక్యుమెంట్ ఎస్పీ అందజేసినట్లు వారు తెలిపారు.ఇట్టి భూమి విషయంపై సంబంధిత కాటారం తహసిల్దార్ కార్యాలయంలో తమకు ఉండబడిన భూమిలో




రేకుల షెడ్డు నిర్మాణం చేసుకొని జీవిస్తున్న తమను అనేక రకాల భయభ్రాంతుల కు గురి చేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని నాకు నా కుటుంబానికి నాకు జరిగిన నష్టానికి న్యాయం చేయాలని ఎస్పి ఫిర్యాదులో పేర్కొన్నట్లు వారు తెలిపారు.

# డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల నుంచి పోలింగ్ కేంద్రాలకు తరలుతున్న ఎన్నికల సామగ్రిని దగ్గరుండి పరిశీలించిన జిల్లా కలెక్టర్

**– పోలింగ్ ప్రక్రియను సజావుగా నిర్వహించాలి**
**– రేపటి పోలింగ్‌కు అన్ని ఏర్పాట్లు పూర్తి**
**– జిల్లా కలెక్టర్ & జిల్లా ఎన్నికల అధికారి ఆశిష్ సాంగ్వాన్**

కామారెడ్డి, ఫిబ్రవరి 10, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

2వ సాధారణ మున్సిపల్ ఎన్నికల నేపథ్యం లో కామారెడ్డి జిల్లాలో బుధవారం (11వ తేదీ) న జరగనున్న పోలింగ్‌కు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రం లోని ఎస్పికార్యాలయం లోని ఏఎంసిగోడౌన్ లో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను సందర్శించి, ఎన్నికల సామగ్రి పంపిణీ ప్రక్రియను దగ్గరుండి పరిశీలించారు. కామారెడ్డి, బాన్సువాడ, బిచ్కుంద, ఎల్లారెడ్డి మున్సిపాలిటీలలో నిర్వహిస్తున్న 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఏర్పాట్లు సజావుగా సాగుతున్నాయని తెలిపారు. పోలింగ్ ప్రక్రియ నిరంతరాయంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకున్నామని కలెక్టర్ పేర్కొన్నారు. ఎన్నికల అధికారులు ఎన్నికల సామగ్రిని సకాలంలో, సురక్షితంగా సంబంధిత పోలింగ్ కేంద్రాలకు తరలించాలని ఆదేశించారు. పోలింగ్ సిబ్బంది, భద్రతా సిబ్బంది సమన్వయంతో పనిచేసి ఎన్నికలను విజయవంతం చేయాలని సూచించారు. ఓటర్లు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా అవసరమైన మౌలిక వసతులు అన్ని పోలింగ్ కేంద్రాల్లో కల్పించినట్లు తెలిపారు. జిల్లాలో స్వేచ్ఛాయుత, న్యాయమైన ఎన్నికలు నిర్వహించేందుకు యంత్రాంగం పూర్తిగా సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. పోలింగ్‌కు సంబంధించి సిబ్బందితో పాటు ఎన్నికల సామగ్రిని బస్సుల ద్వారా పోలింగ్ కేంద్రాలకు తరలించినట్లు తెలిపారు. విధులు



నిర్వహించే అధికారులు పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియను ప్రశాంత వాతావరణంలో సజావుగా నిర్వహించాలని, ఏవైనా సమస్యలు తలెత్తితే తక్షణమే ఉన్నతాధికారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఎన్నికల అధికారులు, సిబ్బంది తమకు కేటాయించిన పోలింగ్ సామగ్రిని చెక్‌లిస్ట్ ఆధారంగా పరిశీలించుకోవాలని, పోలింగ్ కేంద్రాలకు చేరుకున్న అనంతరం అవసరమైన అన్ని వస్తువులు తమ వద్ద ఉన్నాయో లేదో నిర్ధారించుకోవాలని ఆదేశించారు. రిజర్వ్ కౌంటర్, స్పెషల్ కౌంటర్లలో పోలింగ్‌కు సంబంధించిన బ్యాలెట్ పేపర్లు, ఫారాలు, కవర్లు తదితర సామగ్రిని సరిచూసుకోవాలన్నారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో రిపోర్టింగ్ అనంతరం జోనల్ అధికారులు రూట్ వారీగా పోలింగ్ సిబ్బందిని పోలింగ్ కేంద్రాలకు పంపించడంలో సహకరిస్తారని తెలిపారు. పోలింగ్ సిబ్బంది తమకు కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు చేరుకుని బుధవారం ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలని, పోలింగ్ ఉదయం 7.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు ఉంటుందని, పోలింగ్‌కు ముందు మాక్ పోలింగ్ నిర్వహించాలని సూచించారు. పోలింగ్ విధులు నిర్వహించే అధికారులు తమ కేంద్రాలకు తరలి వెళ్లే సమయం నుంచి కౌంటింగ్ పూర్తి చేసి రిసెప్షన్ కేంద్రానికి చేరుకునే వరకు అవసరమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగిన చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. పోలింగ్ సిబ్బందికి అల్పాహారం, మధ్యాహ్నం, రాత్రి భోజన వసతులు, బస్సు సౌకర్యం కల్పించినట్లు తెలిపారు.

కామారెడ్డి లో 49 వార్డులు 152 పోలింగ్ కేంద్రాలు
పురుషులు 48389,
స్త్రీలు. 50907,
ఇతరులు. 17,
మొత్తం. 99313

ఎల్లారెడ్డిలో 12 వార్డులు,పోలింగ్ కేంద్రాలు 24,
పురుషులు 6321
స్త్రీలు. 6943
ఇతరులు. 1
మొత్తం 13265

బాన్సువాడ లో 19 వార్డులు, 39 పోలింగ్ కేంద్రాలు
పురుషులు. 11578
స్త్రీలు. 12599
ఇతరులు. 11
మొత్తం. 24188

బిచ్కుంద12 వార్డులు, పోలింగ్ కేంద్రాలు 24
పురుషులు. 6201
స్త్రీలు. 6556
ఇతరులు. 2
మొత్తం. 12759

92 వార్డులు 239 పోలింగ్ కేంద్రాలు
పురుషులు. 72489
స్త్రీలు. 77005
ఇతరులు 31
మొత్తం. 149525

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మధు మోహన్, ఆర్డీఓ వీణ, తహసిల్దార్ జనార్ధన్, ఎన్నికల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లమ్మ దేవి వార్షికోత్సవంలో పాల్గొన్న కూన శ్రీశైలం గౌడ్

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 10:

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం మహాదేవపురం డివిజన్ పరిధిలోని బాలయ్య నగర్‌లో నిర్వహించిన శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ దేవి వార్షికోత్సవ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ పాల్గొన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం మహాదేవపురం డివిజన్ పరిధిలోని బాలయ్య నగర్‌లో గల శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ దేవి 22వ వార్షికోత్సవం సందర్భంగా మూడు రోజులుగా ఘనంగా నిర్వహిస్తున్న వేడుకల్లో భాగంగా, మంగళవారం ముఖ్య ఘట్టమైన ఎల్లమ్మ జాతర నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు స్థానిక మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఆయనను శాలువాతో సత్కరించి, అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ గత 22 సంవత్సరాలుగా ఎల్లమ్మ దేవి వార్షికోత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించడం చాలా ఆనందంగా ఉందని పేర్కొన్నారు. రేణుక ఎల్లమ్మ దేవి ఆశీస్సులు, కృపాకటాక్షాలు ప్రజలందరిపై ఉండి



ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్లో అడ్మిషన్లకు నోటిఫికేషన్ విడుదల యుఫ్ టీవీ సీఈఓ పాడి ఉదయ నందన్ రెడ్డి..

వీణవంక ప్రతినిధి, ఫిబ్రవరి 10 ( తెలంగాణ పత్రిక).



వీణవంక మండల కేంద్రానికి చెందినవిద్యార్థులకు,తెలంగాణ రాష్ట్ర 2026-27 విద్యా సంవత్సరానికి తెలంగాణ మోడల్ స్కూల్లో అడ్మిషన్లు కోసం నోటిఫికేషన్ విడుదలైందని, యుఫ్ టి వి సీఈఓ పాడి ఉదయ నందన్ రెడ్డి మాట్లాడుతూ.. మోడల్ స్కూల్ ప్రవేశానికి ఫిబ్రవరి 28 వరకు దరఖాస్తు చివరి తేదీ, కావున 6వ తరగతిలో 100 సీట్లకు ఖాళీలు ఉంటాయి మిగతా 7,8,9,10 తరగతిలో ఉన్న ఖాళీ సీట్లను భర్తీ చేయనున్నారు. ప్రస్తుతం ఐదవ తరగతి, ఆరవ తరగతి, ఏడవ తరగతి, ఎనిమిదవ తరగతి, తొమ్మిదో తరగతి చదువుతున్న విద్యార్థులు గమనించి ఆన్లైన్లో టీజీ ఎమ్మెస్ డాట్ తెలంగాణ డాట్ జి ఓ వి డాట్ ఇన్ వెబ్సైట్లో నమోదు చేసుకోవాలని,తెలంగాణ మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్ష ఏప్రిల్ 19 ఆదివారం ఉదయం 10 నుండి 12 గంటల వరకు ఆరవ తరగతి విద్యార్థులకు, మధ్యాహ్నం 2-00 నుండి 4-00 గంటల వరకు ఏడవ తరగతి నుండి పదవ తరగతి విద్యార్థులకు ఎంట్రెన్స్ పరీక్ష నిర్వహిస్తారు. విద్యార్థుల ఉన్నత చదువుల కోసం ఉచిత నాణ్యమైన విద్యను అభ్యసించడానికి అవకాశం ఉంటుందన్నారు.

# పోలింగ్‌కు సర్వం సిద్ధం ఫిబ్రవరి 11న జిల్లాలోని 11 మున్సిపాలిటీల్లో పోలింగ్

సంగారెడ్డి, ఫిబ్రవరి 10 :

జిల్లాలోని 11 మున్సిపాలిటీల్లో ఈ నెల 11న (బుధవారం) నిర్వహించనున్న మున్సిపల్ ఎన్నికల పోలింగ్‌కు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఓటర్లు ప్రశాంత వాతావరణంలో, స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా అన్ని స్థాయిల్లో ఏర్పాట్లు చేపట్టారు. ఈ ఎన్నికలు సంగారెడ్డి, సదాశివపేట, కోహిర్, జహీరాబాద్, నారాయణఖేడ్, జిన్నారం, ఆందోల్‌జోగిపేట్, ఇస్నాపూర్, ఇంద్రేశం, గుమ్మడిదల, గడ్డపోతారం మున్సిపాలిటీలలో జరగనున్నాయి. జిల్లాలోని 11 మున్సిపాలిటీల్లో మొత్తం 256 వార్డులు ఉండగా, వాటికి గాను 541 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో వెబ్‌కాస్టింగ్ ఏర్పాటు చేసారు. మొత్తం 3,41,808 మంది ఓటర్లు ఈ ఎన్నికల్లో పాల్గొననున్నారు.
వారిలో
పురుషులు 1,71,151
మహిళలు 1,70,638
ఇతరులు 19
మున్సిపాలిటీ వారీగా ఓటర్ల వివరాలు
ఆందోల్‌జోగిపేట్ : 20 వార్డులు, 32 పోలింగ్ కేంద్రాలు 16,450 మంది ఓటర్లు
గడ్డపోతారం : 18 వార్డులు 18 పోలింగ్ కేంద్రాలు 11,983 ఓటర్లు
గుమ్మడిదల : 22 వార్డులు 44 పోలింగ్ కేంద్రాలు 23,926 ఓటర్లు
ఇంద్రేశం : 18 వార్డులు 19 పోలింగ్ కేంద్రాలు 13,086 ఓటర్లు
ఇస్నాపూర్ : 26 వార్డులు 60 పోలింగ్ కేంద్రాలు 35,912 ఓటర్లు
జిన్నారం : 20 వార్డులు 22 పోలింగ్ కేంద్రాలు 12,473 ఓటర్లు
కోహిర్ : 16 వార్డులు 16 పోలింగ్ కేంద్రాలు 10,832 ఓటర్లు
నారాయణఖేడ్ : 15 వార్డులు, 30 పోలింగ్ కేంద్రాలు 17,675 ఓటర్లు



సదాశివపేట : 26 వార్డులు, 58 పోలింగ్ కేంద్రాలు 36,982 ఓటర్లు
సంగారెడ్డి : 38 వార్డులు, 121 పోలింగ్ కేంద్రాలు 83,668 ఓటర్లు
జహీరాబాద్ : 37 వార్డులు 121 పోలింగ్ కేంద్రాలు 78,819 ఓటర్లు
పోలింగ్ నిర్వహణ కోసం జిల్లాలో 103 మంది రిటర్నింగ్ అధికారులు,
103 మంది అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు,
649 మంది ప్రిసైడింగ్ అధికారులు,
649 మంది అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులు,
1,948 మంది ఇతర పోలింగ్ అధికారులు,73 మంది మైక్రో అబ్జర్వర్లు , 49 మంది జోనల్ ఆఫీసర్లను నియమించారు. ప్రశాంతంగా, సురక్షితంగా పోలింగ్ జరిగేలా శాంతిభద్రతలు కట్టుదిట్టంగా ఉండేలా ఏర్పాట్లు చేశారు. పోలింగ్ కేంద్రాల వద్ద అవసరమైన మౌలిక వసతులు కల్పించి, ఓటర్లకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకున్నారు.

# తప్పుడు ప్రచారాలు తప్పుడు కథనాలతో టి-న్యూస్ అరాచక వార్తలూ

- ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ పై అసత్య ప్రచారాలకు తెర లెపిన వైనం
- అసత్య ప్రచారాలకు అమాయక విలేకర్లు బలి
- విజువల్లో ఉన్నధి కార్యకర్తల విలేకరుల తెలుసుసుకోకుండా ప్రసారాలు

మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 11 ఫిబ్రవరి







మున్సిపాలిటీలల్లో కాంగ్రెస్ గ్రాఫ్ పెరుగుతుండడం తో తప్పుడు ప్రచారాలకి తేర లెపుతుంధి భారతీయ రాష్ట్ర సమితికి అడుగులకు మడుగులొత్తే పింక్ మీడియా మున్సిపాలిటీలలో 9 వతేది సాయంత్రానికి ప్రచారాలకు అన్నీ పార్టీలు ముగింపు పలికాయి. 9వా తేధి సాయంత్రం విదూల్లో బాగంగా ఓకా ఛానల్ ఒకా పేపర్ మీడియా కి చెంధిన వి లెకరులు ఇరువూరు మెదక్ మున్సిపాలిటీ లోని ఒక టీ పాయింట్ వద్ధ టీ త్రాగుతుండగ 15 వార్డులో గోడవ జరుగుతుందని సమాచారం రాగ ఈ ఇరువురు విలేకర్లు 15వార్డులో ఎమి జరుగుతుంధో తెలుసు కోవడానికి వెల్లగా అక్కడ ఉన్న ప్రజలు వచ్చిన విలేకరులతో ఎందుకూమీరు వచ్చారు ఎవరు మీరు అనే విషయాలని మట్లాడుతుండగానే ఆ వార్డో భారతీయ రాష్ట్ర సమితి పార్టీకీ ఇంచార్జ్ గా ఉన్నా పట్టనానికి అనుకుని ఉన్నా ఒక గ్రామ మాజి సర్పంచ్ విలేకర్లు వార్డ్ ప్రజలు మాట్లాడుతున్నా వీడియోలను తీసీ అకలి తో ఎ వార్తలు దొరకని పింక్ మీడియా మాజి మంత్రి హరీష్ రావు స్క్రిప్ట్ తోటి కాంగ్రెస్ పార్టీ మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు కి సంబంధం లేని విలేకరులకు సంబంధించిన వీడియో క్లిప్పింగుల ను జోడిస్తు ప్రసారాలను హోరెత్తిస్తున్నారు. ఈ విషయం పై మాజీ మంత్రి హరీష్ రావుని వివరణ కోరగా ఆయన స్పందించలేదు. మైనంపల్లి హన్మంత రావు మాట్లాడుతు హరీష్ రావు తనకు తనే దొంగ అయ్యి దొంగ దొంగ అనే వ్యక్తిత్వం అని కార్యకర్తలు ఎవ్వరు కూడ తొందరపడకూడధని నాలుగు మునిసిపాలిటీ లలో తమ కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేస్తామని ఆశాభావం వ్యక్తము చేసారు.

# డిస్ట్రిబ్యూషన్ సెంటర్లను సందర్శించిన జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి. ప్రావీణ్య

సంగారెడ్డి ఫిబ్రవరి 10:(తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి...

జిల్లాలో ఈనెల 11న జరగనున్న మున్సిపల్ ఎన్నికలను పురస్కరించుకుని మున్సిపల్ ఎన్నికల పోలింగ్ నిర్వహణ కోసం సిబ్బందికి ఎన్నికల సామాగ్రి పంపిణీ నిమిత్తం ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్లను, స్టాంగ్ రూమ్ లను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి. ప్రావీణ్యసందర్శించారు. మంగళవారం కలెక్టర్ కోహిర్, సదాశివపేటలలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్లలో ఎన్నికల సామాగ్రి పంపిణీ తీరును క్షేత్రస్థాయిలో కలెక్టర్ పరిశీలించారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలలో అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. డిస్ట్రిబ్యూషన్ సెంటర్లలో పోలింగ్ సిబ్బందికి తాగునీటి వసతి, వైద్య శిబిరం, అల్పాహారం, భోజన వసతి, షామి యానాలు,ఇతర అన్ని వసతులు ఏర్పాటు చేసారు. పీ.ఓ, ఓ.పీ.ఓలతో కూడిన బృందాలన్నీ హాజరయ్యారా లేదా అని కలెక్టర్ ఆరా తీయడంతో పాటు హాజరు నివేదికను పరిశీలించారు. ఎన్నికల పోలింగ్ సామాగ్రిని, బ్యాలెట్ బాక్స్‌లను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎలాంటి లోటుపాట్లు, గందరగోళానికి తావులేకుండా సిబ్బందికి పోలింగ్ సామాగ్రిని పక్కాగా అందించాలనిమున్సిపల్ కమిషనర్లకు సూచించారు. చెక్ లిస్టు ఆధారంగా ఎన్నికల నిర్వహణకు అవసరమైన సామాగ్రి అందినదా, లేదా అన్నది జాగ్రత్తగా పోలింగ్ అధికారులు పరిశీలించు కోవాలని పోలింగ్ బృందాలకు కలెక్టర్ సూచించారు. పోలింగ్ సిబ్బందితో పాటు ఓటింగ్ కేంద్రాల వద్ద బందోబస్తు నిర్వహించే పోలీసు సిబ్బందిని తరలించేందుకు సిద్ధంగా ఉంచిన వాహనాలను



పరిశీలించి, సకాలంలో నిర్దేశిత పోలింగ్ కేంద్రాలకు సిబ్బంది చేరుకునేలా పర్యవేక్షణ జరపాలని అధికారులకు ఆదేశించారు. పోలింగ్ సామాగ్రి, ప్రత్యేకించి బ్యాలెట్ పేపర్లు తరలించే సమయంలో తప్పనిసరిగా సాయుధ పోలీసులతో కూడిన బందోబస్తు ఉండాలని చెప్పారు. ఎలాంటి ఇబ్బందులు తలెత్తినా వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని ఆర్ఓలకు సూచించారు. అనంతరం ఆయా మున్సిపాలిటీలకు సంబంధించిన స్ట్రాంగ్ రూములను పరిశీలించి పలు సూచనలు చేశారు. కలెక్టర్ వెంట రెవిన్యూ డివిజనల్ అధికారి దేవుజా, మున్సిపల్ కమిషనర్, తహసిల్దార్, తదితరులు ఉన్నారు.

# ఇంద్రేశం ఇస్నాపూర్ ఎన్నికలకు కట్టుదిట్టమైన భద్రత

పటాన్చెరు నియోజకవర్గం ఫిబ్రవరి 10 తెలంగాణ పత్రిక

ఇంద్రేశం, ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలో రేపు జరగనున్న మున్సిపల్ ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నట్లు సైబరాబాద్ పోలీస్ కమిషనర్ రమేష్ రెడ్డి తెలిపారు. మున్సిపల్ ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో ఇస్నాపూర్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఎన్నికల విధుల్లో మొత్తం 314 మంది పోలీస్ సిబ్బందిను నియమించినట్లు చెప్పారు. వీరిలో ఇద్దరు డీసీపీలు, ఇద్దరు ఏసీపీలు, 9 మంది సీఐలు, 24 మంది ఎస్సైలుతో పాటు ఇతర సిబ్బంది విధులు నిర్వహించనున్నట్లు వివరించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో శేర్లింగంపల్లి జోన్ డీసీపీ చింతమనేని శ్రీనివాస్, రామచంద్రపురం ఏసీపీ శ్రీనివాస్ కుమార్, పటాన్‌చెరు ఎస్‌హెచ్‌ఓ వినాయక్ రెడ్డి, డీఐ రాజు, సీఐలు, ఎస్సైలు తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే ఆశీస్సులు తీసుకున్న నాయీ బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు



తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 10:

కుత్బుల్లాపూర్ నియోజకవర్గ నాయీ బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు గాడిల వెంకటేశ్వర్లు తన జన్మదినాన్ని పురస్కరించుకుని పెట్‌బషీరాబాద్‌లోని క్యాంప్ కార్యాలయంలో బి.ఆర్.ఎస్. ఎల్.పి. విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పీ. వివేకానంద ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కె.పీ. వివేకానంద గాడిల వెంకటేశ్వర్లు కి హృదయపూర్వక జన్మదిన శు భాకాంక్షలు తెలియజేస్తూ, నాయీ బ్రాహ్మణ సంఘం అభివృద్ధికి, సమాజ సేవకు మరింత చురుకుగా పనిచేయాలని ప్రోత్సహించారు. ప్రజల సంక్షేమానికి అంకితభావంతో ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయీ బ్రాహ్మణ సంఘం చీఫ్ సెక్రటరీ ఓం మణికంఠ నాయీ, వి.ఎస్.ఆర్. వెంకట్ నాయీ, చైర్మన్ జె. రవీందర్ నాయీ, మాజీ అధ్యక్షులు ఏ. రేణయ్య నాయీ, మహిళా అధ్యక్షురాలు మైలారం పద్మ నాయీ, పోచంపల్లి కృష్ణ నాయీ, బోరంపేట్ పరుశురామ్ నాయీ, సోషల్ మీడియా కన్వీనర్ శివ కుమార్ నాయీ, చింటూ నాయీ, మల్లంపేట్ అధ్యక్షులు విజయ్ నాయీ, అనిల్ నాయీ, రవికాంత్ నాయీతో పాటు ఇతర సంఘ నాయకులు పాల్గొన్నారు.

# మౌలిక వసతుల కల్పనకే తొలి ప్రాధాన్యత

- బల్దియా డివిజన్లను అభివృద్ధికి ప్రతీకగా తీర్చిదిద్దాం..
- భారతి నగర్ డివిజన్ పరిధిలో ఒక కోటి 65 లక్షల రూపాయల అభివృద్ధి పనుల ప్రారంభం



పటాన్చెరు నియోజకవర్గం ఫిబ్రవరి 10 తెలంగాణ పత్రిక

ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుడుతూ భారతి నగర్, రామచంద్రపురం, పటాన్చెరు డివిజన్లను అభివృద్ధికి ప్రతీకలుగా తీర్చిదిద్దామని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. భారతినగర్ డివిజన్ పరిధిలోని ఎల్ఐజి. మ్యాక్ సొసైటీ కాలనీల లో ఒక కోటి 25 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టిన సీసీ రోడ్డు, కాంపౌండ్ వాల్, కమ్యూనిటీ హాళ్లను ఆయన ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మూడు డివిజన్ల పరిధిలో మౌలిక వసతుల కల్పనకు తొలి ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందని తెలిపారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ ఇందుకు అనుగుణంగా ప్రణాళికల రూపొందిస్తూ నిధులు కేటాయించామని పేర్కొన్నారు. ప్రభుత్వం అందించే నిధులతోపాటు సొంత నిధులతో వివిధ కార్యక్రమాలు చేపట్టామని గుర్తు చేశారు. రాబోయే రోజుల్లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. మ్యాక్ సొసైటీ కాలనీలో బీటీరోడ్డు రెన్యూవల్ కు సంబంధించి నిధులు మంజూర య్యాయని.. డబుల్ రోడ్డు కోసం ప్రతిపాదనలు పంపించడం జరిగిందని తెలిపారు. మ్యాక్ సొసైటీ కమ్యూనిటీ హాల్ ఆవరణలో సొంత నిధులతో బోరుతో పాటు బోరు వేయించడం జరిగిందని.. త్వరలోనే మోటారు బిగిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భారతి నగర్ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ ప్రదీప్ కుమార్, మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య, డి ఈ వెంకటరమణ. సీనియర్ నాయకులు పరమేష్ యాదవ్, ఐలేష్ యాదవ్, కుమార్ గౌడ్, పెద్ద రాజు, తదితరులు పాల్గొన్నారు.

# భీమన్న సేవలో కాశీ విశ్వనాథ మందిర్ ప్రధాన అర్చకులు



వేములవాడ, ఫిబ్రవరి, 10, తెలంగాణ పత్రిక

వేములవాడ భీమేశ్వర స్వామి వారినీ కాశీ విశ్వనాథ మందిర్ ప్రధాన అర్చకులు శ్రీకాంత్ జోషి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తో కలిసి స్వామి వారినీ దర్శించుకున్నారు..స్వామివారికి కోడే మొక్కు చెల్లించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## ఇస్నాపూర్‌లో ఎన్నికల ఏర్పాట్ల పరిశీలన



పటాన్చెరు నియోజకవర్గం ఫిబ్రవరి 10 తెలంగాణ పత్రిక

ఇస్నాపూర్ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో గౌరవ ప్రిన్సిపల్ సెక్రటరీ (మున్సిపల్ శాఖ) శ్రీమతి టి.కే. శ్రీదేవి శుక్రవారం ఇస్నాపూర్‌లో ఎన్నికల ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎన్నికల డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌ను సందర్శించిన ఆమె, అనంతరం పోలింగ్ కేంద్రాలు నంబర్లు 55, 56లను తనిఖీ చేశారు. ఇట్టి కార్యక్రమంలో గౌరవ అడిషనల్ కలెక్టర్ (లోకల్ బాడీ) సంగారెడ్డి గారు, మున్సిపల్ కమిషనర్ బి. వెంకట కిషన్ గారు, వివిధ పోలింగ్ స్టేషన్ల జోనల్ ఆఫీసర్లు, ఆర్‌ఓలు, ఏఆర్‌ఓలు, పి.ఓలు, ఏ.పి.ఓలు, ఓ.పి.ఓలు పాల్గొన్నారు.

## డాక్టరేట్ పట్టా పొందిన బేతవోలు గ్రామానికి చెందిన సౌమ్య.




చిలుకూరు ఫిబ్రవరి 10:( తెలంగాణ పత్రిక )

చిలుకూరు మండలంలోని బేతవోలు గ్రామానికి చెందిన పోరండ్ల ఉపేందర్ సంజన కుమార్తె అయిన పోరండ్ల సౌమ్య ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ అగ్రికల్చర్ యూనివర్సిటీ నుండి డాక్టరేట్ పట్టా అందజేశారు, మంగళవారం పత్రికా ప్రకటనలో తెలియజేశారు, వ్యవసాయ కుటుంబంలో పుట్టిన ఈమె చదువు మీద మక్కువతో వివాహం అయిన తర్వాత కూడా అగ్రికల్చర్ యూనివర్సిటీ హైదరాబాదు నుండి డిగ్రీ,పీజీ మరియు పీహెచ్డీలు పూర్తి చేసి ఇదే యూనివర్సిటీలో సాయిల్ సైన్స్ సబ్జెక్టులో సీనియర్ అజ్ఞాపకురాలు డాక్టర్ శ్యామల గారి పర్యవేక్షణలో డాక్టర్ రెడ్డి పట్టా పొందినట్టు తెలిపారు, సోమవారం కాలేజీలో జరిగిన స్నాతకోత్సవం సభలో భర్త శ్రీకర్ కుమారుడు శ్రీయాన్స్ ల తో కలిసి కాలేజీ విసి అయిన అల్దాస్ జానయ్య చేతుల మీదుగా పట్టా అందుకున్నారని తెలిపారు, ఇటీవల హుజూర్నగర్ పట్టణంలో నూతనంగా మంజూరైన అగ్రికల్చర్ కాలేజీలో కాంట్రాక్టర్ అధ్యాపకురాలుగా ఈమె పనిచేస్తున్నారు, ఈ సందర్భంగా సౌమ్య ను గ్రామస్తులు పలువురు అభినందించారని తెలిపారు,ం

## మహాశివరాత్రి జాతరకు ఏర్పాట్ల పై బిఆర్ఎస్ పార్టీ సమావేశం.




చిలుకూరు ఫిబ్రవరి 10:( తెలంగాణ పత్రిక )

ఈనెల 15వ తారీఖున మహాశివరాత్రి పండుగ సందర్భంగా చిలుకూరు గ్రామంలో చెన్నకేశవ ఆలయంలో భారత రాష్ట్ర సమితి పార్టీ ఆధ్వర్యంలో, మంగళవారం నిర్వహించే జాతరకు సంబంధించి ఏర్పాట్ల గురించి చర్చించడానికి సమావేశం నిర్వహించడం జరిగింది, ఈ సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు బెల్లంకొండ నాగయ్య, అల్లి ఉపేందర్, షేక్ షాకీర్ బాషా, బెల్లంకొండ వేలాద్రి, షేక్ పాషా, కొండ అన్నపూర్ణ, రాజు, సిద్దెల ప్రభాకర్, గుండు వీరస్వామి లు పాల్గొని జాతరలో నిర్వహించాల్సిన కార్యక్రమాలు తదితర అంశాలపై చర్చించినట్టు తెలిపారు..

## ఆపదలో అండగా నిలుస్తున్న బహుజన మిత్రులు

దుబ్బాక, ఫిబ్రవరి10 (తెలంగాణ పత్రిక):



అక్బర్ పేట భూంపల్లి మండలం భూంపల్లి గ్రామానికి చెందిన బక్కి నర్సింలు, సుక్క పోచవ్వ గత కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న బహుజన మిత్రులు మంగళవారం బాధిత కుటుంబాలను పరామర్శించి,50 కిలోల చొప్పున రెండు కుటుంబాల కు బియ్యాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల సమయంలో శాంతి భద్రతల పరిరక్షణలో పోలీస్ పాత్ర అత్యంత కీలకమని

- బందోబస్తు విధుల్లో పాల్గొనే ప్రతి పోలీస్ అధికారి, సిబ్బంది పూర్తి అంకితభావంతో విధులు నిర్వహించాలని
- మెదక్ జిల్లా అదనపు ఎస్పీ మహేందర్

వెల్దుర్తిమండల ప్రతినిధి,ఫిబ్రవరి 10 (తెలంగాణ పత్రిక):




మున్సిపల్ ఎన్నికల సందర్భంగా మెదక్ జిల్లా అదనపు ఎస్పీ మహేందర్ ఎన్నికల విధుల్లో పాల్గొనే పోలీస్ సిబ్బందికి తూప్రాన్ లోని నోబెల్ ఫార్మసీ కళాశాలలో అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో శాంతి భద్రతల పరిరక్షణలో పోలీస్ సిబ్బంది పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. ప్రజలు స్వేచ్ఛగా, భయపడకుండా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా పోలీసులు సమర్థవంతంగా విధులు నిర్వహించాల్సిన బాధ్యత ఉందన్నారు. బందోబస్తు విధుల్లో పాల్గొనే ప్రతి పోలీస్ అధికారి, సిబ్బంది పూర్తి అంకితభావంతో, క్రమశిక్షణతో విధులు నిర్వహించాలని సూచించారు. విధులు పూర్తయ్యే వరకు కేటాయించిన ప్రాంతాలను వదలకుండా అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లను క్రమపద్ధతిలో క్యూలలో ఉంచి, అనుమతిలేని వ్యక్తులను పోలింగ్ కేంద్రల పరిసరాల్లోకి అనుమతించవద్దని ఆదేశించారు. పోలింగ్ కేంద్రాల పరిధిలో 100 మీటర్ల ఆంక్షలను కచ్చితంగా అమలు చేయాలని స్పష్టం చేశారు. ఓటర్లు సెల్ ఫోన్లు లేదా ఇతర వస్తువులు తీసుకువస్తున్నారా అనే అంశంపై ప్రత్యేక నిఘా ఉంచాలని సూచించారు. ఎన్నికల సామగ్రి తరలింపులో రూట్ మొబైల్ పోలీస్ సిబ్బంది అత్యంత అప్రమత్తంగా ఉండాలని, పోలింగ్ సామగ్రిని సురక్షితంగా పోలింగ్ కేంద్రాలకు చేర్చడంతో పాటు పోలింగ్ అనంతరం స్ట్రాంగ్ రూమ్‌లకు తరలించే సమయంలో పూర్తి భద్రత కల్పించాలని తెలిపారు. ఎన్నికల సమయంలో ఎక్కడైనా అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకున్నా, గొడవలు జరిగినా, గుంపులు గుమికూడినా వెంటనే ఉన్నతాధికారులకు, స్ట్రైకింగ్ ఫోర్స్ సిబ్బందికి సమాచారం అందించాలని సూచించారు. ప్రతి పోలీస్ అధికారి, సిబ్బంది ఎన్నికల కోడ్ (ఎంసీసీ) నియమాలను ఖచ్చితంగా పాటిస్తూ ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. విధుల నిర్వహణలో సిబ్బందికి ఎలాంటి సమస్యలు ఎదురైనా వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగేందుకు సిబ్బంది సమన్వయంతో కృషి చేయాలని, ఎన్నికల భద్రత సమష్టి బాధ్యత అని అదనపు ఎస్పీ మహేందర్ తెలిపారు.ఈ కార్యక్రమం లో తూప్రాన్ ఆర్డి ఓ జయచంద్ర రెడ్డి, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, తూప్రాన్ సీఐ రంగా కృష్ణ ఎసై లు, సిబ్బంది పాల్గొన్నారు.

## బీజేపీ అభ్యర్థి రేగుల రాధిక సంతోష్ బాబులకు విజయావకాశాలు

- జనం గుండెల్లో రాధక్క

వేములవాడ, ఫిబ్రవరి,10, తెలంగాణ పత్రిక.



వేములవాడ మున్సిపల్ ఎన్నికల్లో పట్టణంలోని 19వ వార్డు రాజకీయంగా మాత్రమే కాకుండా ప్రజాభిమానంతో ప్రత్యేకంగా నిలుస్తోంది.ఈ వార్డులో బీజేపీ అభ్యర్థి రేగుల రాధిక సంతోష్ బాబు లను ప్రజలు తమ ఇంటి ఆడబిడ్డగా ఆశీర్వదిస్తున్నారు.గతంలో 20వ వార్డు కౌన్సిలర్‌గా పని చేసిన సంతోష్ బాబు ఆ ప్రాంత అభివృద్ధికి ప్రత్యేక రూపకల్పన చేసి తనదైన ముద్ర వేశారు.మౌలిక సదుపాయాలు,ప్రజా సమస్యల పరిష్కారంలో ఆయన చూపిన చొరవ ఇప్పటికీ ప్రజల మదిలో నిలిచిపోయింది.అలాగే బీజేపీ పట్టణ అధ్యక్షుడిగా ఉన్న సమయంలో దేశం కోసం, ధర్మం కోసం చేసిన పోరాటాలు ప్రజల గుండెల్లో చెదరని ముద్రగా నిలిచాయి.ప్రజల మధ్యే ఉండి వారి సమస్యలను ప్రత్యక్షంగా వినిపించుకున్న నాయకుడిగా సంతోష్ బాబు గుర్తింపు పొందారు.దీంతో పాటు సంతోష్ బాబు యువతలో మంచి క్రేజ్ ఉంది.వేములవాడ ఏ ఎన్నికలు వచ్చినా ఆయన అవలంబించే వ్యూహం ప్రత్యర్థుల గుండెల్లో ఓటమి భయం నింపుతుందనే ప్రత్యేకత చాటుకుంది.ముఖ్యంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ కు ప్రధాన అనుచరుడిగా సంతోష్ బాబు గుర్తింపు పొందారు.ఆయన అడుగు జాడల్లో పార్టీ కోసం ఎనలేని పోరాటాలు చేశారు.అలాగే పార్టీ నియోజకవర్గం ఇంచార్జ్ డాక్టర్ చెన్నమనేని వికాస్ రావు,జిల్లా అధ్యక్షుడు రెడ్డవేని గోపి,మాజీ జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణల ఆశీర్వాదాలతో ఆయన గొప్ప విజయం సాధించ పోతున్నారు. ఇక రేగుల రాధిక విషయానికి వస్తే ఆడబిడ్డగా రాజకీయాల్లోకి అడుగుపెట్టినా ఆమెకు లభిస్తున్న ఆదరణ అసాధారణంగా ఉంది.మహిళలు, యువత,పెద్దలు అన్న తేడా లేకుండా అందరూ ఆమెకు అండగా నిలుస్తున్నారు. “ఇంటి ఆడబిడ్డ మన సమస్యలు బాగా అర్థం చేసుకుంటుంది”అనే నమ్మకం ప్రజల్లో స్పష్టంగా కనిపిస్తోంది.19వ వార్డులో ఎక్కడ చూసినా రాధిక సంతోష్ బాబు గురించే చర్చ నడుస్తోంది.ప్రచారం సాగుతున్న ప్రతి వీధిలో ప్రజల స్పందన వారిపట్ల అనుకూలంగా ఉండటంతో వారి గెలుపు దాదాపు ఖరారైనట్టేనని రాజకీయ వర్గాలు అంచనా వేస్తున్నాయి.ఈ ఎన్నికల్లో 19వ వార్డు ఫలితం బీజేపీకి బలమైన ఉత్సాహాన్ని ఇచ్చే సూచనలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.బుధవారం జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి రేగుల రాధికసంతోష్ బాబులను భారీ మెజారిటీతో గెలిపించాలని నిర్ణయం తీసుకోవడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.

## ఉన్నత విద్యలో మూల్యాంకనం పై ఎఫ్.డీ.పీ

- ప్రధాన వక్తలుగా డాక్టర్ సుపర్ణ మజుందార్ కర్, డాక్టర్ శ్వేతా ముఖర్జీ

పటాన్చెరు నియోజకవర్గం ఫిబ్రవరి 10 తెలంగాణ పత్రిక



హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో ‘ఉన్నత విద్యలో మూల్యాంకనం’పై రెండు రోజుల అధ్యాపక వికాస కార్యక్రమాన్ని (ఎఫ్.డీ.పీ)ని ఈనెల 13-14 తేదీలలో నిర్వహించనున్నట్టు మంగళవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో వెల్లడించారు. ఈ ఇంటెన్సివ్, ఆచరణాత్మక కార్యశాలలో అన్ని విభాగాలలోని అధ్యాపకులను ఆచరణాత్మక నైపుణ్యాలతో సన్నద్ధం చేయడం ద్వారా ప్రభావవంతమైన, ఫలిత-ఆధారిత అంచనా పద్ధతులను రూపొందించడానికి, అమలు చేయడానికి లక్ష్యంగా పెట్టుకున్నట్టు తెలియజేశారు. కృత్రిమ మేధస్సు (ఏఐ), హైబ్రిడ్ అభ్యాస వాతావరణాల సవాళ్లకు ప్రతిస్పందిస్తూ, ఈ కార్యక్రమం విమర్శనాత్మక ఆలోచన, వాస్తవికత, అర్థవంతమైన విద్యార్థుల అభ్యాసాన్ని ప్రోత్సహించే ప్రామాణికమైన, భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న అంచనా వ్యూహాలపై దృష్టి సారిస్తుందన్నారు. ఎఫ్.డీ.పీ. రూబ్రిక్ అభివృద్ధి, మూల్యాంకన రూపకల్పన, డిజిటల్ సాధనాల వాడకంపై ముఖాముఖి కార్యక్రమాల మేలు కలయికగా ఇది కొనసాగుతుందని తెలిపారు. బెంగళూరులోని క్రైస్ట్ డీమ్డ్ విశ్వవిద్యాయంలోని సోషియాలజీ, సోషల్ వర్క్ విభాగాధిపతి డాక్టర్ సుపర్ణ మజుందార్ కర్, బెంగళూరు ప్రాంగణంలోని గీతం స్కూల్ ఆఫ్ హ్యుమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ ఇన్ ఛార్జ్ డైరెక్టర్ డాక్టర్ శ్వేతా ముఖర్జీ ఈ కార్యక్రమంలో ప్రధాన వక్తలుగా వ్యవహరిస్తారన్నారు. ఈ రెండు రోజులు అధ్యాపక వికాస కార్యక్రమం ముగిసే సమయానికి, ఇందులో పాల్గొన్నవారంతా కోర్సు అభ్యాస ఫలితాలతో అనుసంధానించబడిన నిర్మాణాత్మక, సంగ్రహణాత్మక, ప్రామాణికమైన మూల్యాంకనాలపై ఆచరణాత్మక అంతర్దృష్టులను పొందుతారని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## స్వేచ్ఛాయుతంగా ఎన్నికలవిధులు నిర్వర్తించాలి రాష్ట్ర మునిసిపల్ కమిషనర్ టికె .శ్రీదేవి

- పారదర్శక ఎన్నికల కోసం కట్టుదిట్టమైన ఏర్పాట్లు జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య

సంగారెడ్డిఫిబ్రవరి 10 :(తెలంగాణ పత్రిక) న్యూస్ న్యూస్.-



మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో సంగారెడ్డి ,ఇస్నాపూర్ మున్సిపాలిటీల్లో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్లను మంగళవారం తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కమిషనర్ టి.కె. శ్రీదేవి పరిశీలించారు. ఎన్నికల సామాగ్రి పంపిణీ తీరును కమిషనర్ ప్రత్యక్షంగా పర్యవేక్షించారు . ఎన్నికల విధుల్లో పాల్గొనే ప్రతి ఒక్కరు సమన్వయంతో, బాధ్యతతో వ్యవహరించాలని సూచించారు. ఈ సందర్భముగా కమిషనర్ మాట్లాడుతూ ఎన్నికలు పారదర్శకంగా, స్వేచ్ఛాయుతంగా జరిగేలా విధులు నిర్వర్తించాలని పోలింగ్ ప్రెసైడింగ్ అధికారులకు సూచించారు. వారు నిర్వహించాల్సిన విధులు,చేయాల్సిన ఏర్పాట్ల వంటి అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లాకు విచ్చేసిన కమిషనర్ టి.కె. శ్రీదేవిని, జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. జిల్లాలో నిష్పాక్షిక ఎన్నికల నిర్వహణ కోసం చేబట్టిన సమగ్ర ఏర్పాట్లపై కలెక్టర్ ,కమిషనర్‌కు వివరాలు వివరించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ పాండు, మున్సిపల్ కమిషనర్లు, తహసీల్దార్లు, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికలకు 800 పోలీస్ సిబ్బందితో పటిష్ట భద్రత ఏర్పాట్లు

- పోలింగ్ పూర్తి అయ్యేవరకు అధికారులు,సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి.
- స్వేచ్ఛాయుత వాతావరణంలో ప్రజలు ఓటు హక్కును వినియోగించుకోవాలి.
- ఎన్నికలు జరిగే మున్సిపాలిటీలలో 163 బి ఎన్ ఎస్ ఎస్ (144 సెక్షన్ అమలు).
- జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే. ఐపీఎస్

వేములవాడ, ఫిబ్రవరి,10, తెలంగాణ పత్రిక.



వేములవాడ, సిరిసిల్ల, మున్సిపల్ పరిధిలో జరుగు ఎన్నికల నేపథ్యంలో ప్రజలు స్వేచ్ఛయుత వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకునెల,ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా 800 మంది పోలీస్ సిబ్బందితో పటిష్ట భద్రత ఏర్పాట్లు చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే తెలిపారు.ఈరోజు సిరిసిల్ల,వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్లలో ఎన్నికల విధులు నిర్వహించే పోలీస్ అధికారులకు , సిబ్బందికి ఎన్నికల విధులపై జిల్లా ఎస్పీ దిశ నిర్దేశం చేశారు.ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా మున్సిపల్ ఎన్నికలు నిర్వహించేందుకు సిరిసిల్ల, వేములవాడ మున్సిపాలిటీల పరిధిలో రూట్ మొబైల్స్: 17 జోనల్ టీమ్స్ : 06 (ఇన్స్పెక్టర్ స్థాయి అధికారితో), రిసర్వ్ టీమ్స్ : 04 ,స్ట్రయికింగ్ ఫోర్స్ : 02 , స్పెషల్ స్ట్రయికింగ్ ఫోర్స్ : 02 , ఏర్పాటు చేసి మొత్తం 800 మంది పోలీస్ సిబ్బందిని వినియోగిస్తున్నామన్నారు.పోలింగ్ కేంద్రాల వద్ద విధులు నిర్వహించే సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ ఎట్టి పరిస్థితుల్లోనూ పోలింగ్ కేంద్రాలను వదిలి వెళ్లరాదని,రూట్ మొబైల్ అధికారులు తమకు కేటాయించిన రూట్లలో నిరంతరం పెట్రోలింగ్ నిర్వహించాలని,పోలింగ్ కేంద్రాల వద్ద,రూట్లలో ఎన్నికల ప్రశాంత వాతావరణానికి భంగం కలిగించే చిన్న సంఘటన ఎదురైన వెంటనే సంబంధిత ఉన్నతాధికారులకు సమాచారం అందించాలన్నారు.పోలింగ్ కేంద్రాల్లోకి సెల్ ఫోన్లు, మందుగుండు సామగ్రి, ఇంక్ బాటిళ్లు, వాటర్ బాటిళ్లు తీసుకువెళ్లడం నిషేధమని, పోలింగ్ బూత్‌లో సెల్ఫీలు దిగడంపై పూర్తిగా నిషేధం ఉంటుందని తెలిపారు.ఎన్నికలు జరిగే మున్సిపాలిటీలలో 163 బి ఎన్ ఎస్ ఎస్ (144 సెక్షన్) అమలులో ఉంటుందని,ఎన్నికల నియమావళి అమల్లో ఉన్నందున ఆంక్షలను ప్రతి ఒక్కరు తప్పనిసరిగా పాటించాలని,ఎన్నికల నియమాలను అతిక్రమిస్తే చట్టపరమైన తీసుకుంటాని తెలిపారు.ప్రజాస్వామ్య ప్రక్రియ సజావుగా సాగాలంటే నిబంధనలు పాటించడం ప్రతి ఒక్కరికీ బాధ్యత అన్నారు.ఎస్పీ వెంట వేములవాడ ఏఎస్పీ రుత్విక్ సాయి, అదనపు ఎస్పీ చంద్రయ్య, డిఎస్పీ నాగేంద్రచాలరి,ఇన్స్పెక్టర్ లు,ఆర్.ఐ లు,ఎస్.ఐ లు , పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# మున్సిపల్ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి

- పోలింగ్ జరిగే ప్రాంతాల్లో ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలకు సెలవు.
- ఓటర్లు స్వేచ్ఛాయుత, ప్రశాంత వాతావరణంలో తమ ఓటు హక్కు వినియోగించుకోవాలి.
- జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 10



భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో రేపు నిర్వహించనున్న మున్సిపల్ ఎన్నికలను స్వేచ్ఛాయుతంగా, ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం 106 వార్డులు ఉండగా, 1,85,348 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించు కోనున్నట్లు తెలిపారు. ఇందులో కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 60 వార్డులు 1,34,775 మంది ఓటర్లు, అశ్వరావుపేట మున్సిపాలిటీ పరిధిలో 22 వార్డులు 16,850 మంది ఓటర్లు, ఇల్లందు మున్సిపాలిటీ పరిధిలో 24 వార్డులు 33,723 మంది ఓటర్లు ఉన్నట్లు జిల్లా కలెక్టర్ వివరించారు. పోలింగ్ నిర్వహణ కోసం జిల్లాలో మొత్తం 90 పోలింగ్ లొకేషన్లలో 288 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వీటిలో 49 సున్నితమైన పోలింగ్ స్టేషన్లను గుర్తించి ప్రత్యేక భద్రతా చర్యలు చేపట్టామని, హైపర్ సెన్సిటివ్ పోలింగ్ స్టేషన్లు లేవని చెప్పారు. అయితే, ఇల్లందు మున్సిపాలిటీ పరిధిలోని 4 క్రిటికల్ పోలింగ్ స్టేషన్లపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో తాగునీరు, విద్యుత్, మరుగుదొడ్లు, ర్యాంపులు వంటి కనీస మౌలిక సదుపాయాలు కల్పించినట్లు పేర్కొన్నారు. పోలింగ్ నిర్వహణకు అవసరమైన సిబ్బంది నియామక ప్రక్రియ పూర్తయ్యిందని తెలిపారు. జిల్లాలో మొత్తం 345 మంది ప్రిసైడింగ్ అధికారులు, 1,036 మంది ఇతర పోలింగ్ అధికారులు (రిజర్వ్‌తో కలిపి) నియమించామని చెప్పారు. అదేవిధంగా 48 మంది రిటర్నింగ్ అధికారులు, 48 మంది అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు నియమించామని, కౌంటింగ్ సిబ్బందిని ముందుగానే గుర్తించి అవసరమైన శిక్షణ అందించినట్లు వెల్లడించారు. కౌంటింగ్ నిర్వహణ కోసం జిల్లాలో మూడు కౌంటింగ్ కేంద్రాలను గుర్తించి నోటిఫై చేసినట్లు తెలిపారు. కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్‌కు అనుబోస్ ఇంజినీరింగ్ కళాశాల, ఇల్లందు మున్సిపాలిటీకి సింగరేణి కమ్యూనిటీ హాల్ (24 ఏరియా), అశ్వరావుపేట మున్సిపాలిటీకి వ్యవసాయ కళాశాల, అశ్వరావుపేటలో కౌంటింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆయా ప్రాంగణాల్లో డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలు కూడా సిద్ధం చేసినట్లు పేర్కొన్నారు. బ్యాలట్ బాక్సులు, బ్యాలట్ పేపర్లు సహా ఎన్నికల సామాగ్రి డిస్ట్రిబ్యూషన్ పూర్తయ్యిందని తెలిపారు. ఎన్నికల ప్రక్రియపై పర్యవేక్షణ కోసం ఎంచుకున్న పోలింగ్ స్టేషన్లలో వెబ్‌కాస్టింగ్ సౌకర్యం ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఎన్నికల సమయంలో శాంతిభద్రతల పరిరక్షణకు పటిష్ట చర్యలు తీసుకున్నామని తెలిపారు. జిల్లాలో మొత్తం 31 జోనల్ అధికారులు, 8 ఫ్లయింగ్ స్క్వాడ్లు, 10 స్టాటిక్ సర్వైలెన్స్ టీమ్స్ (ఎస్ఎస్‌టీలు) ఏర్పాటు చేసి నిరంతర నిఘా కొనసాగిస్తున్నామని చెప్పారు. సెక్షన్ 163 బీఎన్ఎస్ఎస్ నిబంధనలు అమలులో ఉన్నాయని, ఎవరైనా నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రేపు పోలింగ్ జరిగే మున్సిపాలిటీ ప్రాంతాల పరిధిలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రైవేటు సంస్థలు, పరిశ్రమలు, వాణిజ్య సంస్థలకు సెలవు ప్రకటిస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు. ఈ అవకాశాన్ని వినియోగించుకొని ప్రతి అర్హత కలిగిన ఓటరు ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు తప్పనిసరిగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని, ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేయడంలో భాగస్వాములవ్వాలని ఆయన కోరారు. ఎన్నికల నిర్వహణలో ప్రజలు, రాజకీయ పార్టీలు, అభ్యర్థులు, అధికార యంత్రాంగం సమన్వయంతో సహకరించి మున్సిపల్ ఎన్నికలను శాంతియుతంగా, విజయవంతంగా నిర్వహించేందుకు తోడ్పడాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ విజ్ఞప్తి చేశారు.

# కోటీశ్వరుల మధ్య సామాన్యుడి పోరాటం

- కన్నీళ్లతో ఓట్లు అడుగుతున్న బీజేపీ అభ్యర్థి మహంకాళి

వేములవాడ, ఫిబ్రవరి,10, తెలంగాణ పత్రిక.

వేములవాడ మున్సిపల్ ఎన్నికల్లో పట్టణంలోని 21వ వార్డు రాజకీయంగా కాకుండా మానవీయంగా చర్చనీయాంశంగా మారింది.కోటీశ్వరుల పోటీ మధ్య సామాన్యుడిగా నిలబడి ప్రజల ముందుకు వచ్చిన బీజేపీ అభ్యర్థి మహంకాళి శ్రీనివాస్ గౌడ్ ఇప్పుడు అందరి దృష్టిని ఆకర్షిస్తున్నారు.ప్రతి నిత్యం ప్రజల నాలుకలో మెదులుతూ మహంకాళి అమ్మవారి భక్తుడిగా పేరుగాంచిన శ్రీనివాస్ గౌడ్ సేవా భావమే తన రాజకీయ మూలధనంగా ఎన్నికల బరిలో నిలిచారు.గతంలో రెండుసార్లు ఓడిపోయిన అనుభవం ఉన్నా వెనకడుగు వేయకుండా మూడోసారి ప్రజల ఆశీర్వాదం కోసం ప్రయత్నిస్తున్నారు. డబ్బులు,హంగులు లేకపోయినా ఇంటింటా తిరుగుతూ మహిళ తల్లుల ఆశీర్వాదం కోరుతూ ఆయన కంటతడి పెట్టుకుంటున్న దృశ్యాలు స్థానికంగా భావోద్వేగాన్ని రేకెత్తిస్తున్నాయి. "డబ్బులు. పంచలేను..నమ్మకమే నా సంపద" అంటూ ఓట్లు అడుగుతున్న ఆయన మాటలు చాలామందిని కదిలిస్తూ కంటతడి పెట్టిస్తున్నాయి.ఒక్కసారి అవకాశం ఇవ్వండి..మీ ఇంటి బిడ్డలాగా సేవ చేస్తా అంటూ ఆయన చెపుతున్న మాటలు ప్రతి ఒక్కరిని ఆలోచింపజేస్తున్నాయి.మరోవైపు ప్రత్యర్థి అభ్యర్థులు డబ్బు బలంతో ప్రచారం చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.అయినా కూడా వార్డు ప్రజలు ఆ ప్రలోభాలకు లోనుకాకుండా ఈ ఎన్నికల్లో మంచి వారినే ఎన్నుకోవాలని నిర్ణయం తీసుకోవడం వాస్తవాన్ని ప్రతిబింబిస్తోంది.ఈ పరిస్థితుల్లో "అయ్యో పాపం సీనన్న" అంటూ సానుభూతి వ్యక్తం చేస్తున్నవారూ లేకపోలేదు.మంచి తనం,సేవా గుణం రాజకీయాల్లో నిలబడతాయా? లేక డబ్బే మళ్లీ గెలుస్తుందా? అనే ప్రశ్నలు ఇప్పుడు వేములవాడ 21వ వార్డులో ప్రధాన చర్చగా మారాయి.ఎన్నికల ప్రచారం మొదలైనప్పటి నుండి మహంకాళి శ్రీనివాస్ గౌడ్ తాను గెలిస్తే జరిగే అభివృద్ధి,సంక్షేమంపైనే ప్రధాన దృష్టి సారించారు.కేంద్ర మంత్రి బండి సంజయ్ అడుగు జాడల్లో నడుస్తూ దేశం కోసం ధర్మం కోసం ఆయన చేస్తున్న పోరాటం గురించి ప్రజలకు క్లుప్తంగా వివరిస్తున్నారు.అభ్యర్థుల ఇచ్చే డబ్బుల కోసం కాకుండా వారి వ్యక్తిత్వం చూసి ఓటు వేయాలని ఆయన విజ్ఞప్తి చేస్తున్నారు.అలాంటప్పుడే తమ వార్డు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తుందని చెపుతున్నారు.ఈ ఎన్నికల ఫలితం ఏదైనా



కోటీశ్వరుల మధ్య సామాన్యుడిగా నిలబడి పోరాడుతున్న శ్రీనివాస్ గౌడ్ కథ మాత్రం ప్రజల మనసుల్లో ప్రత్యేకంగా నిలిచిపోయింది.21వ వార్డులోని ప్రతి ఒక్కరు ఆయనకే పూర్తి స్థాయిలో మద్దతు ప్రకటిస్తున్నారు.బుధవారం జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో మహంకాళి శ్రీనివాస్ గౌడ్ ను కౌన్సిలర్ గా గెలిపిస్తామని వార్డు ప్రజలు ఏకతాటిపైకి వచ్చినట్లు పట్టణంలో చర్చికుంటున్నారు.ఈ వార్డులో ఆయన గెలుపు దాదాపు లాంఛనమే అనే సంకేతాలు బలంగా వినబడుతున్నాయి.

# ముధోల్ లో గ్రామసభ

-అభివృద్ధి పనులే ఎజెండా



ముధోల్: 10ఫిబ్రవరి (తెలంగాణ పత్రిక)

మండల కేంద్రమైన ముధోల్ మేజర్ గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణ లో మంగళవారం గ్రామ సర్పంచ్ గా నూతనంగా ఎన్నికైన సర్పంచ్ షబానా - ఏజాజోద్దీన్ అధ్యక్షతనలో గ్రామ సభ నిర్వహించారు. ముందుగా గ్రామ పంచాయతీ ఈవో అన్వ ర్ అలీ గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఐదు సంవత్సరాల కాలంలో చేపట్టే అభివృద్ధి ఎ జెండా పనుల పైన చదివి వినిపించారు. గ్రామంలోని వారసంతలో వాటర్ ట్యాంక్ సమస్య, జటా శంకర ఆలయ వద్ద విద్యుత్ సమస్యలు నెలకొన్నాయి. గ్రామంలోని ఆయా వార్డులలో వచ్చే వేసవి దృశ్య బోరు మోటార్లను వేయించడం జరుగుతు ందన్నారు. ముధోల్ స్మశాన వాటిక నుండి బేకరీ, బట్టి గల్లి, పండర్ పూరి హోటల్ వరకు నూతన కల్వర్టును ఏర్పాటు చేసేందుకు ప్రణాళిక రూపొంది స్తామన్నారు. ముఖ్యంగా వేసవి కాలదృశ్య ఆయా కాలనీలో తాగునీటి సమస్య లేకుండా బోరు మోటార్లను వేయించాలన్నారు. గ్రామంలోని ప్రధాన కూడళ్ళ వద్ద సీసీ కెమెరాలను ఏర్పాటు చేసేందుకు తీర్మానం చేశారు. ఇతరత్రా సమస్యలను పంచాయతీకి సమకూరే ఆదాయాన్ని బట్టి పనులను సాగించాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో లవ కుమార్ మాట్లాడుతూ.. మండల కేంద్రానికి 97 ఇందిరమ్మ ఇళ్లు మంజూరయ్యాయని తెలిపారు. వాటిలో 38 ఇందిరమ్మ ఇండ్లు ఇంకా ప్రారంభం కాలేదని తెలియజేశారు. ఇండ్లను నిర్మించుకోలేని లబ్ధిదారులకు ఇందిరమ్మ కమిటీ సభ్యులు, ఆయా వార్డుల సభ్యులు గుర్తించి ఇందిరమ్మ ఇండ్లను నిర్మించుకునేలా చూడాలని కోరారు. ఏవో రచన మాట్లాడుతూ గ్రామంలోని రైతులకు ప్రభుత్వం రూపొందించిన యూరియా యాప్ పట్ల రైతులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. సబ్సిడీ ద్వారా వచ్చే విత్తనాలు, వ్యవసాయ పరికరాలపై రైతులకు అందే విధంగా చూస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ మనోజ్, మిషన్ భగీరథ ఏఈ హరి చందన, ఏఈవో సందేశ్, ఉప సర్పంచ్ లావణ్య, వార్డు సభ్యులు ధర్మపురి రాణి, అజీజ్ విశ్వంబర్, లక్ష్మి, ముత్తవ్వ, లక్ష్మి,నాయకులు కోరి పోతన్న, సాయినాథ్, ధర్మపూరీ శ్రీనివాస్, పోతన్న, ఇమ్రాన్ ఖాన్, విష్ణు,సతీష్, బాలు తోపాటు తదితరులు పాల్గొన్నారు.

# పురపాలక ఎన్నికల్లో ఓటర్లు నిర్భయంగా ఓటు హక్కుల వినియోగించుకోవాలి! మున్సిపల్ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి "

- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 10 తెలంగాణ పత్రిక :

పురపాలక ఎన్నికల్లో ఓటర్లు నిర్భయంగా ఓటు హక్కు వినియోగించు కోవాలని, మున్సిపల్ ఎన్నికల కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.మంగళవారం మున్సిపల్ ఎన్నికల సందర్భంగా భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ మైదానంలో ఏర్పాటు చేసిన పోలింగ్ సామాగ్రి పంపిణీ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పరిశీలించారు. ఈ సందర్భంగా పోలింగ్ సిబ్బందితో మాట్లాడారు. పోలింగ్ సిబ్బందికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు.అక్కడి నుండి అంబేద్కర్ స్టేడియం లోని బ్యాలెట్ బాక్స్ లు నిల్వచేయడానికి ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమును పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం మున్సిపల్ ఓట్లు లెక్కింపు కొరకు ఏర్పాటు చేయనున్న సింగరేణి మినీ ఫంక్షన్స్ హాల్ ను పరిశీలించి కౌంటర్లు ఏవిధంగా ఏర్పాటు చేయాలన్న అంశంపై అధికారులకు సూచనలు చేశారు.అనంతరం మీడియాతో మాట్లాడుతూ భూపాలపల్లి మున్సిపాలిటీ లో 11వ తేదీన జరగబోయే మున్సిపల్ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని ఓటర్లు నిర్భయంగా రాజ్యాంగం కల్పించిన తమ ఓటు హక్కును వినియోగించుకావాలని సూచించారు. భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలో 30 వార్డులు ఉండగా 86 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని పిఓలు, ఏపీవోలు, ఓపివోలు కు ఎన్నికల నిబంధన ప్రకారం శిక్షణ ఇవ్వడం జరిగిందని అన్నారు. పోలింగ్ కేంద్రాలకు 100 మీటర్ల దూరం వరకు 144 సెక్షన్ అమలులో ఉంటుందని ప్రజలు సహకరించాలని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ఆర్డిఓ హరికృష్ణ, మున్సిపల్ కమిషనర్ జోనా తహసీల్దార్ శ్రీనివాసులు, ఎంపిడిఓ తరుణ్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# నరేంద్ర మోదీ దిష్టిబొమ్మ దగ్ధం

- ఉపాధి హామీ చట్టాన్ని రద్దుచేసి విబిజి రాంజీ పథకాన్ని తేవడం సరైంది కాదు
- కేంద్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక కార్మిక వ్యతిరేక విధానాలను ఎండగడదాం.
- ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ జక్కుల తిరుపతి



నర్సంపేట ఫిబ్రవరి 10 తెలంగాణ పత్రిక

దేశవ్యాప్త నిరసన ఉద్యమంలో భాగస్వాములు కావాలని సంయుక్త కిసాన్ మోర్చా జాతీయ కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా మంగళవారం రోజు తిమ్మంపేట గ్రామంలోని గ్రామపంచాయతీ వద్ద నరేంద్ర మోదీ దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ జక్కుల తిరుపతి మాట్లాడుతూ, జాతీయ కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా ఫిబ్రవరి 12న దేశవ్యాప్తంగా రాష్ట్రవ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లో అన్ని సెంటర్లలో నిరసన కార్యక్రమాలను పెద్ద ఎత్తున నిర్వహించాలని ఈ సందర్భంగా పిలుపునివ్వడం జరిగింది. ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేసి విబి జీ రాంజీ పథకాన్ని తేవడం సరైనది కాదన్నారు. అలాగే విద్యుత్ బిల్లును ప్రైవేటు అను విద్యుత్ బిల్లును విత్తన బిల్లును కేంద్ర ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఫిబ్రవరి 12న జరిగే నిరసన కార్యక్రమాలలో పెద్ద ఎత్తున రైతులు కూలీలు కార్మికులు ప్రజలు విద్యార్థులు మేధావులు ప్రజాస్వాముకవాదులు ప్రతి ఒక్కరు పాల్గొనాలని పిలుపునిచ్చారు. కేంద్రం దిగి వచ్చేంతవరకు నిరసన కార్యక్రమాలను నిర్వహించాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐకే ఎంఎస్, ఐ ఎఫ్ టి యు డివిజన్ నాయకులు దండు సారంగం, జట్టబోయిన ప్రభాకర్, గొల్లెన అశోక్, పిడిఎస్యు ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు గుర్రం అజయ్, తదితరులు పాల్గొన్నారు.

## ఆయా ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ అవార్డ్స్ లో పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ ఫిబ్రవరి 10 తెలంగాణ పత్రిక

తెలంగాణ రాష్ట్ర వికలాంగుల సమితి ఆయాన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రవీంద్ర భారతి హైదరాబాద్ లో నిర్వహించిన మహాత్మా గాంధీ నేషనల్ అవార్డ్స్ 2026 సంవత్సరంలో సామాజికవేత్తసంఘ సేవకులుగా కాప్రా కు చెందిన రేగళ్ల సతీష్ రెడ్డి కి ఈ అవార్డు రావడం ఈ అవార్డును ప్రముఖ గాయకుడు నల్గొండ గద్దర్ నరసన్న సీనియర్ సినిమా నటులు హసనూరి శ్రీనివాస్ చేతుల మీదుగా తీసుకోవడం నాకు ఆనందంగా ఉన్నది, ఈ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు ఎం మున్నా, రాష్ట్ర అధ్యక్షులు నయీమ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోనార్ దుర్గ ప్రసాద్ లు అదేవిధంగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వీరబోయిన రజిత జవహర్ నగర్ కార్పొరేటర్ నిహారిక గౌడ్ బాజిరెడ్డి సినిమా నటులు సంఘ సేవకులు, మన స్నేహం కావేరి సుజత గౌడ్ వివిధ జిల్లాల నుండి 400 మంది వికలాంగులు తదితరులు పాల్గొన్నారు.

## ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబును కలిసిన ఉప్పల్ కాంగ్రెస్ నాయకులు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ ఫిబ్రవరి 10 తెలంగాణ పత్రిక

ఉప్పల్ నియోజకవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపనలకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాష్ట్ర ఐటీ,పరిశ్రమలు రంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబును మర్యాదపూర్వకంగా కలిసి ఉప్పల్ నియోజక వర్గంలో పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినందుకు ధన్యవాదాలు తెలిపిన రామంతాపూర్ (కాంటెస్టెడ్ కార్పొరేటర్)కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి తవిడబోయిన గిరిబాబు కాంగ్రెస్ పార్టీ ఉప్పల్ నియోజకవర్గం హబ్సిగూడ డివిజన్ సీనియర్ నాయకులు జనుంపల్లి వెంకటేశ్వర రెడ్డి గ్రేటర్ హైదరాబాద్ విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పబ్బోజు బిక్షపతి చారి.

# మున్సిపల్ ఎన్నికల విధులను పకడ్బందీగా నిర్వహించాలి

- ఎన్నికల సాధారణ పరిశీలకులు మయంక్ మిట్టల్
- జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ సి.నారాయణ రెడ్డి

ఇబ్రహీంపట్నం జనవరి 10 ( తెలంగాణ పత్రిక ):

రంగారెడ్డి జిల్లా బుధవారం జరిగే మున్సిపల్ ఎన్నికల్లో విధులు నిర్వహించే ప్రతి అధికారి జాగ్రత్తగా వ్యవహరించాలని,చిన్న పొరపాట్లు జరగకుండా విధులు నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి,ఎన్నికల సాధారణ పరిశీలకులు మయంక్ మిట్టల్,కలెక్టర్ సి.నారాయణ రెడ్డి తెలిపారు.మంగళవారం మున్సిపల్ ఎన్నికల ఏర్పాట్లను ఎన్నికల సాధారణ పరిశీలకులు మయంక్ మిట్టల్,జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ సి.నారాయణ రెడ్డితో కలిసి ఇబ్రహీంపట్నం మున్సిపాలిటికి సంబంధించి శ్రీఇందు ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని సందర్శించి పోలింగ్ అధికారులకు ఇచ్చిన ఎలక్షన్ మెటీరియల్ పంపిణిని పరిశీలించారు.ఈ సందర్భంగా సాధారణ పరిశీలకులు మయంక్ మిట్టల్ మాట్లాడుతూ పోలింగ్ విధులు నిర్వహించే ప్రతి ఒక్కరూ చెక్ లిస్ట్ ప్రకారం ఎన్నికల సామగ్రిని సరిచూసుకున్న తరువాతనే డిస్ట్రిబ్యూషన్ సెంటర్ నుండి బయలుదేరి వెళ్లాలని సూచించారు.ఎన్నికల కమిషన్ నిబంధనలను అనుసరిస్తూ విధులు బాధ్యతగా నిర్వహించాలని అన్నారు.ఉదయం 7.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు పోలింగ్ కొనసాగుతుందన్నారు.గడువు లోపు పోలింగ్ కేంద్రం లోనికి చేరుకున్న ఓటర్లకు సాయంత్రం 5.00 గంటలు దాటిన తరువాత కూడా ఓటు వేసేందుకు అవకాశం కల్పించామన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి మాట్లాడుతూ ప్రతి పోలింగ్ కేంద్రంలో కావాల్సిన సామాగ్రిని పోలింగ్ కేంద్రం వారిగా వేరు చేసి సిద్ధంగా ఉంచాలన్నారు. పోలింగ్ మెటీరియల్ పంపిణీ ఏర్పాట్లను అడిగి తెలుసుకున్నారు.ఎలాంటి లోటుపాట్లు,గందరగోళానికి తావులేకుండా సిబ్బందికి పోలింగ్ సామాగ్రిని పక్కాగా అందించాలని,చెక్ లిస్టు ఆధారంగా ఎన్నికల నిర్వహణకు అవసరమైన సామాగ్రి అందినదా,లేదా అన్నది జాగ్రత్తగా పరిశీలించుకోవాలని సూచించారు. సిబ్బందిని తరలించేందుకు సిద్ధంగా ఉంచిన వాహనాలను పరిశీలించి, సకాలంలో నిర్దేశిత పోలింగ్ కేంద్రాలకు సిబ్బంది చేరుకునేలా పర్యవేక్షణ జరపాలని అధికారులను ఆదేశించారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాలను తు.చ తప్పకుండా పాటిస్తూ,ప్రశాంత వాతావరణంలో సాఫీగా ఎన్నికలు జరిగేలా అంకితభావంతో కృషి చేయాలని ఎన్నికల సిబ్బందికి మార్గనిర్దేశం చేశారు.ఎక్కడ



కూడా రీపోలింగ్ కు ఆస్కారం లేకుండా పక్కాగా పోలింగ్ ప్రక్రియను నిర్వహించాలని, ఓటింగ్ సందర్భంగా గోప్యతను కాపాడేలా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని అన్నారు.ఎన్నికల సామాగ్రిని,బ్యాలెట్ పేపర్లను,పోలింగ్ బాక్సులను పరిశీలించారు.బ్యాలెట్ పత్రాలు జాగ్రత్తగా చెక్ చేసి ప్యాక్ చేయాలని తెలిపారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రం నుండి పోలింగ్ కేంద్రం చేరుకొని ఓటింగ్ నిర్వహణ ఏర్పాట్లను మరోసారి నిర్ధారణ చేసుకోవాలన్నారు.చెక్ లిస్ట్ ప్రకారం పోలింగ్ మెటిరియల్ క్షుణ్ణంగా పరిశీలించి,అన్ని సరిగా ఉన్నాయని నిర్ధారణ చేసుకొని డిస్ట్రిబ్యూషన్ కేంద్రం నుండి బయలుదేరాలని సూచించారు. ఏమైనా లోపాలు కనిపిస్తే వెంటనే తెలియజేయాలని,పోలింగ్ సిబ్బంది నిర్వహించే వారి విధులను క్షుణ్ణంగా వివరించారు.ఓటింగ్ ప్రక్రియ పూర్తయిన అనంతరం కట్టుదిట్టమైన భద్రత నడుమ బ్యాలెట్ బాక్సులను స్ట్రాంగ్ రూమ్ లకు తరలించాలని అన్నారు.శేరిగూడలో మండల్ పరిషత్,జిల్లా పరిషత్ పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను,స్ట్రాంగ్ రూమును పరిశీలిం చారు. మహేశ్వరం డిసిపి మాట్లాడుతూ ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని, ఎలాంటి సంఘటనలు జరగకుండా భద్రత కల్పించడం జరుగుతుందని, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా చూస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం ఆర్డీవో అనంత్ రెడ్డి, ఏసిపి కేపివి రాజు, ఇబ్రహీంపట్నం మున్సిపల్ కమిషనర్,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కేజీబీవీ, మోడల్ స్కూల్ విద్యార్థులకు పరీక్షల ఒత్తిడి నిర్వహణ, మత్తు పదార్థాల వ్యతిరేక అవగాహన కార్యక్రమం

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 10, తెలంగాణ పత్రిక

బోయిన్‌పల్లి, సిరిసిల్ల మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ) మరియు మోడల్ స్కూల్ విద్యార్థులకు పరీక్షల ఒత్తిడి నిర్వహణ (ఎగ్జామ్ స్ట్రెస్ మేనేజ్‌మెంట్) మరియు మత్తు పదార్థాల వ్యతిరేక అవగాహన (ఆంటి–డ్రగ్ అవేర్‌నెస్) కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో జిల్లా మానసిక ఆరోగ్య కార్యక్రమం (డిఎంహెచ్‌పి)కి చెందిన మానసిక వైద్య నిపుణులు డాక్టర్ బి. ప్రవీణ్ కుమార్ పాల్గొని విద్యార్థులకు విలువైన సూచనలు అందించారు. పరీక్షల సమయంలో విద్యార్థులు ఎదుర్కొనే మానసిక ఒత్తిడి, భయం, ఆందోళనలను ఎలా ఎదుర్కోవాలి అనే విషయాల పై వివరంగా అవగాహన కల్పించారు.

### సమయ నిర్వహణ, సానుకూల ఆలోచనల పై సూచనలు

సమయ నిర్వహణ, సానుకూల ఆలోచనలు, ధ్యానం, సరైన నిద్ర మరియు ఆరోగ్యకరమైన జీవనశైలిపై విద్యార్థులను ప్రోత్సహించారు. అలాగే, మత్తు పదార్థాల వల్ల కలిగే శారీరక, మానసిక మరియు సామాజిక నష్టాలపై విద్యార్థులకు స్పష్టంగా వివరించారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా



ఉండాలని, మంచి లక్ష్యాలతో జీవితాన్ని ముందుకు నడిపించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిబ్బంది మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఇలాంటి అవగాహన కార్యక్రమాలు విద్యార్థుల భవిష్యత్తుకు ఎంతో ఉపయోగపడతాయని నిర్వాహకులు తెలిపారు.

# ఆగ్రో సంస్థల చైర్మన్ కాసుల బాలరాజ్ పై కేసు నమోదు చేయాలి

- కాసుల బాలరాజ్ దిష్టిబొమ్మ దగ్ధం

కామారెడ్డి ,ఫిబ్రవరి 10, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లాబాన్సువాడ లోని తన మిత్రుడు ప్రముఖ న్యాయవాది వెంకట్రామిరెడ్డి ఆహ్వానం మేరకు రుద్రూర్ మాజీ సర్పంచ్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇందూర్ చంద్రశేఖర్ బాన్సువాడకు సోమవారం సాయంత్రం వచ్చి రాత్రి వెళుతుండగా తాడ్కోల్ చౌరస్తా వద్ద ఆగ్రో పరిశ్రమ చైర్మన్ కాసుల బాలరాజ్ అడ్డుకొని, కారులో నుంచి దించి చంద్రశేఖర్ గల్లా పట్టుకుని, అసభ్య పదజాలాలతో తిట్టుతూ దాడికి దిగిన రౌడీ షీటర్ కాసుల బాలరాజు పై చట్ట ప్రకారంగా చర్యలు తీసుకోవాలంటూ, నిజామాబాద్ జిల్లా రుద్రూర్ శివాజీ చౌరస్తా వద్ద మంగళవారం ఉదయం నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఇందూర్ చంద్రశేఖర్ మద్దతుగా నియోజక వర్గం నుంచి పెద్ద ఎత్తున కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామ సర్పంచ్ ఇందూర్ సునీత తో పాటు వార్డు సభ్యులు, పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు, అనంతరం బాన్సువాడ బోధన్ ప్రధాన రహదారిపై బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు. రౌడీ షీటర్ కాసుల బాలరాజ్ పై అధిష్టానం తక్షణం స్పందించి ఆయనను కాంగ్రెస్ పార్టీ నుంచి తొలగించాలంటూ కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. పార్టీలను మారుస్తూ అక్రమాలకు పాల్పడుతూ దండిగా సొమ్ము చేసుకున్న కాసుల బాలరాజ్ ఒక రౌడీషీటర్ గా బాన్సువాడలో ఎదిగాడని, కాంగ్రెస్ నాయకులు తీవ్ర స్థాయిలో ఆరోపించారు, మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ హయంలో కాసుల బాలరాజ్ దౌర్జన్యం, ఆగడాలను చూసి పోలీసులు రౌడీషీటర్ గా పోలీస్స్టేషన్లో ఫోటో పెట్టిన కాసులో బాలరాజుకు ఇంకా సిగ్గు శరం లేకుండా రౌడీయిజం చేయడానికి కాంగ్రెస్ నాయకులు తీవ్రంగా ఖండించారు. కష్టకాలంలో 10 ఏళ్ల కాలంలో ఇందూర్ చంద్రశేఖర్ ,అప్పటి ప్రస్తుత ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి అభివృద్ధికి సహకరిస్తూ, వారి అనుచరులు చేస్తున్న ఆగడాలను అడ్డుకొని కాంగ్రెస్ పార్టీ బలహీన పడకుండా చూసిన నేతకు, పార్టీలు మారుస్తూ, ఎమ్మెల్యే అభ్యర్థిగా సీటు రావడం లేదు అంటూ ఆత్మహత్యయత్నందుకు పాల్పడిన కాసుల బాలరాజ్, సోమవారం అర్ధరాత్రి ఇందూర్ చంద్రశేఖర్ పై దాడి చేయడం అమానుష చర్యక కాంగ్రెస్ నాయకులు అభివర్ణించారు. కష్ట కాలంలో కాంగ్రెస్ ఉంటూ మూడు పర్యాలు రుద్రూర్ సర్పంచిగా పదవులు చేపట్టి ఒకవైపు గ్రామ అభివృద్ధికి, మన వైపు కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషిచేసిన ఇందూర్ చంద్రశేఖర్ పై రౌడీ షీటర్ కాసుల బాలరాజ్ దాడిని కాంగ్రెస్ నాయకులు తీవ్రంగా ఖండించారు. ఇందూరు చంద్రశేఖర్ పై రౌడీ, షీటర్ కాసుల బాలరాజ్ దాడిని నిరసిస్తూ మంగళవారం రుద్రూర్ లో స్వచ్ఛందంగా బంద్ నిర్వహించారు. పెద్ద ఎత్తున తరలివచ్చిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలిసి ధర్నా నిర్వహించారు, అనంతరం రౌడీషీటర్ కాసుల బాలరాజును అరెస్టు చేయాలంటూ వారు డిమాండ్ చేస్తూ రాస్తారోకో నిర్వహించారు. గంట సేపు బాన్సువాడ బోధన్ ప్రధాన రహదారిపై కాంగ్రెస్ నాయకులు అభిమానులు బైఠాయించి రాస్తారోకో



నిర్వహించారు. అనంతరం కాసుల బాలరాజ్ దిష్టిబొమ్మకు చెప్పుల దండ వేసి శవయాత్ర నిర్వహించారు. అనంతరం ఆయన దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. కాసులో బాలరాజు పై అధిష్టానం చర్యలు తీసుకోకుంటే గాంధీభవన్లో ముట్టడిస్తామని ఇందూరు చంద్రశేఖర్ మద్దతుదారులు హెచ్చరించారు. అనంతరం కాసులో బాలరాజ్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ప్రశాంతగా రాస్తారోకో చేస్తున్న కాంగ్రెస్ నాయకులను, కార్యకర్తలను, అభిమానులను ఎస్సై సాయన్న బలవంతంగా ఈడ్చుకుంటూ వెళ్లి రాస్తారోకో విరమింప చేశారు. ఇందూరు చంద్రశేఖర్ దాడితో రుద్రూర్లో ఉద్రిక్తత పరిస్థితి నెలకొంది. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సభ్యులు ద్రోణవల్లి సతీష్, కొత్తకొండ భాస్కర్, సీనియర్ నాయకులు మాసాని శ్రీనివాస్ రెడ్డి, పాత బాలకృష్ణ, అడప సాయిలు, ఉప సర్పంచ్ నిస్సార్. గ్రామ పెద్దలు వంజరి సాయిలు, ఉప్పు గంగాధర్, పార్వతి ప్రవీణ్, కాసుల మహేష్, ఇందూర్ కార్తీక్, తాటికొండ రవికుమార్ పెద్ద ఎత్తున అభిమానులు నాయకులు పాల్గొన్నారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

# మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ సిబ్బందికి అవగాహన కల్పించిన కలెక్టర్ ఎన్నికల పరిశీలకులు ప్రశాంత్ కుమార్

కామారెడ్డి , ఫిబ్రవరి 10,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కౌంటింగ్ సిబ్బంది యొక్క రెండవ ర్యాండమైజేషన్ ప్రక్రియ కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, సాధారణ పరిశీలకులు ప్రశాంత్ కుమార్ సమక్షంలో పూర్తి మున్సిపల్ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా కౌంటింగ్ సిబ్బంది రెండవ విడత ర్యాండమైజేషన్ ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, సాధారణ పరిశీలకులు ప్రశాంత్ కుమార్ సమక్షంలో మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని మినీ సమావేశ మందిరంలో ఎన్నికల సంఘం నిబంధనలననుసరిస్తూ ర్యాండమైజేషన్ జరిపించారు. ఎన్నికలు నిర్వహించవలసి ఉన్న నాలుగు మున్సిపాలిటీలకు సంబంధించి ఎన్నికల కౌంటింగ్ విధులు నిర్వర్తించే కౌంటింగ్ సూపర్వైజర్లు, అసిస్టెంట్లను రెండవ ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించారు. కౌంటింగ్ సిబ్బంది మొత్తం సూపర్వైజర్లు 89 అసిస్టెంట్లు 178మంది సిబ్బందిని కేటాయించడం జరిగిందని ఆయా మున్సిపాలిటీల్లో కేటాయించిన వారికి వారి వారి మున్సిపాలిటీల్లో 12వ తేదీన మధ్యాహ్నం 2.00 గంటలకు శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందని



తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు విక్టర్ , మదిమోహన్, సిపిఓ రఘునందన్ ఎస్ ఓ శివకుమార్, కంప్యూటర్ ఆపరేటర్లు తదితరులు ఉన్నారు.

# స్పర్శ్ కుష్ఠ వ్యాధి అవగాహన పక్షోత్సవ కార్యక్రమం

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 10

జిల్లా వైద్య ఆరోగ్య అధికారి (డి ఎం& హెచ్ ఓ) డా. తుకారం రాథోడ్ లక్ష్మీదేవిపల్లి మండలం, యేదురుగడ్డలోని హేమచంద్రాపురం కుష్ఠ కాలనీని సందర్శించారు. ఈ సందర్భంగా గాంధీజీ ఫోటో ముందు పుష్పాంజలి ఘటించారు. అనంతరం కుష్ఠ వ్యాధి వల్ల కలిగే వికలాంగతలను నివారించే విధానం, కుష్ఠ రోగుల ఆరోగ్య సంరక్షణ, వ్యాధి సోకే కారణాలు ప్రభుత్వం అందిస్తున్న కుష్ఠ వ్యాధి సేవల గురించి వారికి అవగాహన కల్పించారు. కుష్ఠ రోగులకు సెల్ఫ్ కేర్ కిట్లు, ఎం సి ఆర్ చెప్పుల పండ్లు పంపిణీ చేశారు. ఈ రోజు స్పర్శ్ కుష్ఠ వ్యాధి అవగాహన పక్షోత్సవ కార్యక్రమం సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య అధికారి (డి ఎం& హెచ్ ఓ) డా. తుకారం రాథోడ్ యేదురుగడ్డ ఎస్టీ వినస్ హై స్కూల్‌ను సందర్శించారు. అలాగే సమతుల ఆహారం (బ్యాలెన్స్ డైట్), వ్యక్తిగత పరిశుభ్రత, "ఈట్ రైట్ & డ్రింక్ రైట్," సరైన చేతులు కడుక్కోవడం (సుమన్ కె విధానం) గురించి వివరించారు. రోజువారీ జీవితంలో ప్లాస్టిక్ వస్తువుల వినియోగాన్ని తగ్గించాలని, అవి ఆరోగ్యానికి హానికరం కావచ్చని సూచించారు. జాతీయ నూలిపురుగుల నివారణ దినోత్సవం (నేషనల్ డి ఓర్నింగ్ డే) గురించి కూడా అవగాహన కల్పించి, కృమినాశక మాత్రలు తీసుకోవడం పిల్లల ఆరోగ్యానికి అవసరమని తెలిపారు. ప్రభుత్వం సంవత్సరానికి రెండుసార్లు అల్బెండాజోల్ మాత్రలు పంపిణీ చేస్తోందని, ప్రతి పిల్లవాడు తప్పనిసరిగా వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డా. తుకారం రాథోడ్ (డి ఎం& హెచ్ ఓ), డా. పుల్లారెడ్డి (డివో ఎన్ టి ఈ పి ), డా. తేజశ్రీ (పి ఓ సి హెచ్ ఐ), డా. స్వప్న (ఏమో పి హెచ్ సి రేగళ్ల), డిపి ఏమో మోహన్, భద్రు పిటి ఇతర ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు. స్పర్శ్ కుష్ఠ వ్యాధి అవగాహన పక్షోత్సవ కార్యక్రమం సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య అధికారి (డి ఎం& హెచ్



ఓ) డా. తుకారం రాథోడ్ లక్ష్మీదేవిపల్లి మండలం, యేదురుగడ్డలోని హేమచంద్రా పురం కుష్ఠ కాలనీని సందర్శించారు. ఈ సందర్భంగా గాంధీజీ ఫోటో ముందు పుష్పాంజలి ఘటించారు. అనంతరం కుష్ఠ వ్యాధి వల్ల కలిగే వికలాంగతలను నివారించే విధానాలు, కుష్ఠ రోగుల ఆరోగ్య సంరక్షణ, వ్యాధి సోకే కారణాలు ప్రభుత్వం అందిస్తున్న కుష్ఠ వ్యాధి సేవల గురించి వివరించారు. కుష్ఠ రోగులకు సెల్ఫ్ కేర్ కిట్లు, ఎం సి అర్ చెప్పులు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ ఆఫీసర్ (కుష్ఠ) డా. బి. పుల్లా రెడ్డి, పి ఓ సి హెచ్ ఐ డా. తేజశ్రీ, మెడికల్ ఆఫీసర్ పి ఎస్ సి రేగళ్ల డా. స్వప్న, డి పీఎమ్ఓ మోహన్, జి. భద్రు (లెప్రసీ పిటి), ఆరోగ్య సిబ్బంది, కుష్ఠ రోగులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# పోలింగ్ ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలి

**- అధికారులను ఆదేశించిన జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కె.హైమావతి**

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 10 (తెలంగాణ పత్రిక):

2వ సాధారణ మున్సిపల్ ఎన్నికలు-2026 ప్రక్రియలో భాగంగా మంగళవారం దుబ్బాక మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి లచ్చపేటలోని తెలంగాణ మెడల్ స్కూల్ మరియు జూనియర్ కళాశాల లో పోలింగ్ మెటీరియల్ డిస్ట్రిబ్యూషన్ ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కె.హైమావతి, జిల్లా మున్సిపల్ ఎన్నికల సాధారణ పరిశీలకులు అయేషా మాస్రత్ ఖానంతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ పోలింగ్ సిబ్బంది మీకు అందజేసిన పోలింగ్ సామాగ్రిని అన్ని చెక్ చేసుకోవాలని బ్యాలెట్ పేపర్ కౌంట్ చేసుకోవాలని తెలిపారు. అలాగే బ్యాలెట్ బాక్స్ ఉపయోగించే విధానం తో పాటు లాక్ వేయడం, అన్ లాక్ ప్రక్రియ గూర్చి ఎలాంటి సమస్యలు ఉన్న పరిష్కరించుకోవాలని సూచించారు. మీ రూట్ లో పోలింగ్ స్టేషన్ కి వెళ్ళక ఎలక్షన్ కమిషన్ నియమావళి ప్రకారం పోలింగ్ ప్రక్రియకు ఫర్నిచర్,లైటింగ్, బూత్ ఏర్పాటు పోలింగ్ సరళి సహవుగ జరిపేందుకు అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని తెలిపారు. పోలింగ్ స్టేషన్ ఈ రోజు రాత్రి భోజనం, రేపు ఉదయం టిఫిన్, మధ్యాహ్నం భోజనం సాయంత్రం టీ, స్నాక్స్ పోలింగ్ సిబ్బందికి అందించాలని అధికారులను ఆదేశించారు. ఉదయం మాక్ పోల్ పూర్తి చేసుకుని 7 గంటలకు పోలింగ్ ప్రక్రియ మొదలు పెట్టాలని తెలిపారు. మిగిలిన ఓటర్ స్లిప్ లు బిఎల్ఓ లు పోలింగ్ స్టేషన్ కి 100 మీటర్ల బయట పంపిణీ చెయ్యాలని



లోపలికి బిఎల్ఓ లను అనుమతించకూడదని ఆదేశించారు. పోలింగ్ స్టేషన్ లో ఎలాంటి సమస్య ఎదురైనా మీకు అందజేయబడిన కరదీపిక ను చూసి పరిష్కరించుకోవాలని తెలిపారు. అనంతరం మెడల్ స్కూల్ లో ఏర్పాటు చేసిన కౌంటింగ్ సెంటర్ మరియు స్ట్రాంగ్ రూమ్‌ను పరిశీలించారు. ఎలక్షన్ కమిషన్ నియమావళి ప్రకారం కౌంటింగ్ ప్రక్రియ సజావుగా జరిగేలా ఏర్పాట్లు చెయ్యాలని మున్సిపల్ కమిషనర్ రమేష్ కుమార్ ను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ వెంట ఎంపిడిఓ భాస్కర శర్మ, తహసిల్దార్ సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఓటు హక్కును ప్రజలందరు భాధ్యతగా వినియోగించుకోవాలి

**- 4 మున్సిపాలిటీలలో 100 శాతం ఓటింగ్ నమోదు కావాలి**

**- బిసివై పార్టీ జిల్లా అధ్య క్షులు పార్టీ రాష్ట్ర కోర్ కమిటీ మెంబర్ వనపర్తి రోహిత్ గుప్తా**

మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 11 ఫిబ్రవరి

మున్సిపాలిటీలో ఉన్న ప్రజలందరూ తప్పనిసరిగా ఓటు హక్కును వినియోగించుకోవాలని బిసివై పార్టీ జిల్లా అధ్య క్షులు పార్టీ రాష్ట్ర కోర్ కమిటీ మెంబర్ వనపర్తి రోహిత్ గుప్తా విజ్ఞప్తి చేశారు. మంగళవారం తన ఇంటివద్ద అయన మట్లాడుతో జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీలలో ఫిబ్రవరి 11న ఉదయం 7 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు పోలింగ్‌లో ప్రజలందరూ పెద్ద ఎత్తున ఓటింగ్లో పాల్గొని 100% ఓటింగ్ ను నమోదు చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. దేశంలో బలమైన ప్రజాస్వామ్య వ్యవస్థ, బలమైన రాజ్యాంగం ఉన్నందున దేశ ప్రధానమంత్రి కైనా సామాన్య వ్యక్తికైనా ఒకే ఒక ఓటు హక్కును కల్పించిందన్నారు. ఎలాంటి భయం గాని ,పక్షపాతం గాని, రాగద్వేషాలు గాని ప్రలోభాలకు లోను కాకుండా ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించు కోవాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు. మున్సిపాలిటీలలో 100% ఓటింగ్




నమోదు కావలని బిసివై పార్టీ జిల్లా అధ్యక్షులు పార్టీ రాష్ట్ర కోర్ కమిటీ మెంబర్ వనపర్తి రోహిత్ గుప్తా జిల్లా ప్రజలను కోరారు.

# దేసేయిబీడీ కంపెనీ యజమాని నితిన్ బాయ్ మృతికి సంతాపం



కామారెడ్డి, ఫిబ్రవరి 10, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



తెలంగాణ కర్ణాటక పలు రాష్ట్రాలలో దేశవ్యాప్తంగా దేశ ఈ బీడీ కంపెనీ తోపాటు వివిధ అనుబంధ కంపెనీలను స్థాపించి లక్షలాదిమందికి కార్మికుల కు సిబ్బందికి ఉపాధి కల్పిస్తూ వారి కుటుంబాల ను ఆదుకుంటున్న దేశి బీడీ కంపెనీ యజమాని నితిన్ బాయ్ పూణే లో మృతి చెందడంతో కామారెడ్డి జిల్లా కేంద్రంతో పాటు దోమకొండ మండల కేంద్రంలో గల దేశ బీడీ కంపెనీ సెంటర్లో మంగళవారం సెంటర్ పరిధిలోని కమిషన్ దారులు ప్యాకింగ్ స్టాప్, చాటన్ కార్మికులు నితిన్ బాయ్ మృతికి తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేశారు. లక్షలాది మందికి ఉపాధి కల్పించి వారి కుటుంబాలను ఆదుకుంటూ వారి పిల్లల భవిష్యత్తుకు బాటలు వేసిన నితిన్ సెట్ సేవలను కొనియాడారు. ఈ సంతాప కార్యక్రమంలో సెంటర్ మేనేజర్ భావిక్ బాయ్ తో పాటు ఆఫీస్ సిబ్బంది కమిషన్ దారులు ప్యాకర్లు చాలా స్టాప్ కార్మికులు పాల్గొన్నారు.

# ఈవీఎం గోదాం నుపరిశీలించిన జిల్లా కలెక్టర్



కామారెడ్డి, ఫిబ్రవరి 10, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

ప్రతి నెల తనిఖీలో భాగంగా మంగళవారం కామారెడ్డిజిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ గోదాం ను తనిఖీ చేశారు. ఈ తనిఖీకి లో అదనపు కలెక్టర్ విక్టర్, ఆర్డిఓ వీణ, పోలీస్ సిబ్బంది, తదితరులు ఉన్నారు.

# దయాకర్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా గాయత్రి మానసిక దివ్యాంగుల సంస్థలు అన్నదాన కార్యక్రమం



తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 10 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో

ఖమ్మం సహకార్ నగర్ ప్రాంతం నందు గాయత్రి మానసిక దివ్యాంగుల సంస్థ లో దయాకర్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా మానసిక దివ్యాంగులైన వారికి అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయటం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా కరాటి వేణు చింతమల్ల గురుమూర్తి సంస్థ స్థాపకులు చట్టు లక్ష్మీనారాయణ నందిని. మరియు వారి యాజమాన్యం ఆర్ సైదులు పి మంజుల..తదితరులు పాల్గొని వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.

# శ్రీ తుంబూరు దయాకర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు

తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 10 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో



పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఖమ్మం క్యాంప్ ఆఫీస్ ఇంచార్జ్ శ్రీ తుంబూరు దయాకర్ రెడ్డి ని ఆయన పుట్టినరోజు సందర్భంగా స్థానిక క్యాంప్ ఆఫీసులో మర్యాద పూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియదజేశారు. ఈ సందర్భంగా నలబోలు ప్రవీణ్ కుమార్ రెడ్డి, కరాటే వేణు తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమం ఆత్మీయ వాతావరణంలో జరిగింది.

## ముత్యంపేట అవెన్యూ ప్లాంటేషన్ సందర్శించిన ఎంపీడీవో

కామారెడ్డి, ఫిబ్రవరి 10, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లా దోమకొండ మండలం ముత్యంపేట గ్రామంలోని రెవెన్యూ ప్లాంటేషన్ మంగళవారం ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, ఎంపీ ఓ, ఎంఈఓ విజయ్ కుమార్ లు సందర్శించారు ప్లాంటేషన్ కోసం మొక్కల పెంపకాన్ని సిద్ధం చేయాలని మొక్కలకు సమయానుకూలంగా మీరు పెట్టాలని సిబ్బందికి సూచించారు వారి వెంటసర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## అడ్వాన్స్ లైఫ్ సపోర్ట్ అంబులెన్స్‌ను పరిశీలించిన ఇంచార్జి కలెక్టర్



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 10, తెలంగాణ పత్రిక

జిల్లాలోని 108 అత్యవసర అంబులెన్స్ బేసిక్ లైఫ్ సపోర్ట్ నుంచి పలు పరికరాలతో అడ్వాన్స్ లైఫ్ సపోర్ట్ గా తీర్చిదిద్దగా.. ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మంగళవారం పరిశీలించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ఆ వాహనంలోని ట్రాన్స్పోర్ట్ వెంటిలేటర్ విత్ డీఫిబ్రీలేటర్, మానిటర్ తదితర అత్యవసర సమయంలో ఉపయోగించే పరికరాల పనితీరును ఇంచార్జి కలెక్టర్ పరిశీలించారు. ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు సూచించారు. అత్యవసర సమాచారం అందుకున్న వెంటనే ఘటనా స్థలానికి తొందరగా చేరుకోని క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందిస్తూ దగ్గరలోని ప్రభుత్వ ఆసుపత్రులకు చేర్చాలని సిబ్బంది కి తెలియజేశారు. అనంతరం వాహనంలోని రికార్డులను పరిశీలించి ఇబ్బంది యొక్క పనితీరును ప్రశంసించారు. కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రజిత, ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ నయీమ్ జహ, 108 ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ భూమా నాగేందర్, సిరిసిల్ల జిల్లా మేనేజర్ అరుణ్ కుమార్, సిబ్బంది పెద్ది శ్రీనివాస్, వడ్నాల అనిల్ కుమార్, పోచంపల్లి పర్శరాములు, తదితరులు పాల్గొన్నారు.

## లేండి అంతర్రాష్ట్ర ప్రాజెక్టు ఇంజనీర్లతో మాట్లాడిన కలెక్టర్



కామారెడ్డి , ఫిబ్రవరి 10, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

లెండి అంతర్రాష్ట్ర ప్రాజెక్టుకు సంబంధించి 12వ కోఆర్డినేషన్ కమిటీ సమావేశంను ఇంజనీర్-ఇన్-చీఫ్ (జనరల్) చాంబర్, జలసౌధ భవనం, ఎర్రమంజిల్, హైదరాబాద్లో మంగళవారం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మంగళవారం వర్చువల్ విధానంలో పాల్గొని, ప్రాజెక్టుకు సంబంధించిన అంశాలపై చర్చల్లో పాల్గొన్నారు.

## సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయండి

- సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు

తెలంగాణ పత్రిక (కల్వకుర్తి ప్రతినిధి)



కల్వకుర్తి మండల కేంద్రంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు పత్రిక సమావేశంలో మాట్లాడుతూ ఈ నెల 12న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో గ్రామ పంచాయతీ కార్మికులు పాల్గొన నున్నట్లు తెలియజేస్తూ కల్వకుర్తి ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది కంప్యూటర్ ఆపరేటర్ శరత్ కు సమ్మె నోటీస్ తెలంగాణ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ కల్వకుర్తి మండల కమిటీ ఆధ్వర్యంలో అందజేశారు. ఇప్పటికైనా కేంద్ర బీజేపీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను మానుకోవాలని, కార్మిక చట్టాలు రద్దుచేసి వాటి స్థానంలో తెచ్చిన నాలుగు లేబర్ కాడు లను ఉపసం హరించుకోవాలని అన్నారు.కార్యక్రమంలో తెలంగాణ గ్రామపంచాయతి ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ కల్వకుర్తి మండల అధ్యక్ష కార్య దర్శులు మహేష్ శంకర్ నాయకులు శివ ఎస్ఎఫ్ఐ కల్వకుర్తి డివిజన్ అధ్యక్షులు రామార్జున్ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు బక్కయ్య ఉన్నారు.

# ఓటర్లు నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవాలి

- పటిష్ట భద్రత కల్పిస్తాం
- కామారెడ్డి జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర

కామారెడ్డి ,ఫిబ్రవరి 10, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)





కామారెడ్డి జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీలో ఎన్నికలకు పటిష్ట భద్రత కల్పిస్తున్నట్లు జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర వివరించారు 92 వార్డులు, 239 పోలింగ్ కేంద్రాల వద్ద భారీ బందోబస్తు 722 మంది పోలీసులతో ఐదు అంచెల భద్రత ఏర్పాటు సమస్యాత్మక కేంద్రాలపై ప్రత్యేక దృష్టి:17 క్రిటికల్, 08 సెన్సిటివ్ 08 హైపర్ సెన్సిటివ్ కేంద్రాల వద్ద అదనపు బలగాల మోహరింపు 04 స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్, 10 స్ట్రైకింగ్ ఫోర్స్, 21 రూట్ మొబైల్, 05 ఎస్ హెచ్ ఓ పెట్రోలింగ్, బృందాలతో మున్సిపల్ ఎన్నికలకు పకడ్బందీ నిఘా 163 బి ఎన్ ఎస్ ఎస్(144 సెక్షన్) అమలు – నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు ప్రతి ఓటరు స్వేచ్ఛగా, నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవాలి అని కామారెడ్డి జిల్లా ఎస్పీ ఎం.రాజేష్‌చంద్ర అన్నారు. కామారెడ్డి,ఎల్లారెడ్డి, బాన్సువాడ ,బిచ్కుంద మున్సిపాలిటీల పరిధిలో ఎన్నికలను శాంతియుతంగా, నిష్పక్షపాతంగా నిర్వహిం చేందుకు జిల్లా పోలీస్ శాఖ అన్ని భద్రతా ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర, ఐపీఎస్ తెలిపారు.నేడు జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన అధికారుల బ్రీఫింగ్ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూమొత్తం 92 వార్డుల పరిధిలోని 239 పోలింగ్ కేంద్రాల వద్ద భద్రత కోసం 722 మంది పోలీసులతో ఐదు అంచెల బందోబస్తును ఏర్పాటు చేసినట్లు వివరించారు.భద్రతా చర్యలలో భాగంగా 3 గురు డీఎస్పీల పర్యవేక్షణలో స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్, 10 మంది సీఐల ఆధ్వర్యంలో స్ట్రైకింగ్ ఫోర్స్ టీమ్స్, మరియు 21 రూట్ మొబైల్ పార్టీలతో పాటు 05 ఎస్.హెచ్.ఓ పెట్రోలింగ్ బృందాలను నిరంతరం పర్యవేక్షణ కోసం రంగంలోకి దించినట్లు వెల్లడించారు.ముఖ్యంగా జిల్లాలో గుర్తించిన 17 క్రిటికల్, 08 సెన్సిటివ్ మరియు 08 హైపర్ సెన్సిటివ్ పోలింగ్ కేంద్రాల వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేశామని ఎస్పీ పేర్కొన్నారు.

## పాపన్నపేట మండలంలోని సెల్ ఫోన్ సిగ్నల్స్ రాక ప్రజల తీవ్ర ఇబ్బందులు

పాపన్నపేట, ప్రతినిధి ఫిబ్రవరి10:(తెలంగాణ పత్రిక)

ప్రభుత్వ రంగ సంస్థ అయిన భారత్ సంచార నిగమ్ లిమిటెడ్(బిఎస్ఎస్ఎల్)తో పాటు ప్రైవేట్ సంస్థలైన ఎయిర్ టెల్,జియో,ఐడియా,తదితర సెల్ పోన్ టవర్ల సిగ్నల్ రాక పోవటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.మెదక్ జిల్లా పాపన్నపేట మండల కేంద్రంలో సెల్ పోన్ టవర్లు ఏర్పాటు చేసిన మొదట్లో అంగు ఆర్భాటంతో బాగానే పనిచేసిన సెల్ ఫోన్ల సిగ్నల్స్ ప్రస్తుతం అంతంత మాత్రంగా పనిచేస్తున్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. సెల్ ఫోన్ టవర్లు దాదాపు రెండు మూడు కిలోమీటర్ల మేరకు సైతం సిగ్నల్స్ అందక వినియోగ దారులు నానా అవస్థలు పడుతున్నట్లు ప్రజలు అంటున్నారు.దీని మూలంగా ఇంటర్ నెట్ సెంటర్ లలో సిగ్నల్స్ రాక డిగ్రీ,ఇంటర్,టెన్త్ చదివే విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపార వర్గాల వారు మండల కార్యాలయాల్లో పనుల నిమిత్తం వచ్చే ప్రజలుతీవ్ర అవస్థలు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.వ్యాపార లావాదేవీల కోసం పోన్ పే,గూగుల్ పే ద్వారా డబ్బులు వేయాలంటే పోన్ కాసేపు చక్కర్లు కొడుతూ గిరగిరా తిరుగుతుందని దుయ్యబట్టారు.ఇప్పటికైనా సంబంధిత టెలికాం సంస్థలు తమ తమ వినియోగ దారులకు నాణ్యమైన సేవలందించాలని కోరుతున్నారు.



## మహాశివరాత్రి జాతరలో భక్తులకు ఇబ్బందులు కలగవద్దు





- భారతీయ జనతా పార్టీ పాపన్నపేట మండల శాఖ నాయకులు

పాపన్నపేట, ప్రతినిధి ఫిబ్రవరి 10:(తెలంగాణ పత్రిక)

పాపన్నపేట మండలంలోని శ్రీ ఏడుపాయల వనదుర్గ భవాని జాతర ఏర్పాట్లను పాపన్నపేట మండల బిజెపి నాయకులు పరిశీలించారు. అనంతరం మీడియా సమావేశం నిర్వహించారూ. అధ్యక్షులు సంతోష్ చారి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం భారతీయ జనతాపార్టీ నాయకులు ఏడుపాయలల్లో కలియ తిరుగుతూ అక్కడ ఉన్నటువంటి లోటుపాట్లను అధికారంలో ఉన్న పాలన యంత్రాంగానికి తగు సలహాలు సూచనలు చేయడం పరిపాటి అని వాటిని పరిగణలోకి తీసుకొని భక్తులకు ఏ విధమైన అసౌకర్యాలకు గురికాకుండా చూసుకోవాల్సిన బాధ్యత పరిపాలన యంత్రాంగానికి ఉందని గుర్తు చేశారు. అదేవిధంగా పది సంవత్సరాల లోఒక్కసారి కూడా అమ్మవారిని దర్శించుకోకుండా 100 కోట్లు ఏడుపాయల అభివృద్ధికి ఇస్తున్నట్టుగా ప్రకటించి అప్పటి ముఖ్య మంత్రి కాలగర్భంలో కలిసిపోయారని ఇప్పుడు ఉన్న ముఖ్యమంత్రి అమ్మవారి వద్దకు విచ్చేసి అమ్మవారి సాక్షిగా 35 కోట్ల రూపాయలు నిధులు విడుదల చేస్తున్నానని అబద్ధాలు చెప్పి సాక్షాత్తు అమ్మవారికి షటగోపం పెట్టిన పరిస్థితిని బిజెపి నాయకులు ఎండ కట్టారు. ఇన్ని సంవత్సరాల నుండి బిజెపి పోరాటాలు చేస్తున్న గాని కనీసం భక్తులకు నిలువ నీడ కూడా కరువైందని ఒక డార్మెటరీ నిర్మాణం చేయాలని ఎంతో కాలం నుండి మొరపెట్టుకున్న ప్రభుత్వాలు వినలేని పరిస్థితి ఉందని, పారిశుద్ధ్య లోపం కొట్టొచ్చినట్టుగా కనిపిస్తుందని, ఆడవారికి బట్టలు మార్చుకునే గదులు కూడా సరిపోయే పరిస్థితి లేదని, మరుగుదొడ్ల నిర్మాణం కూడా అంతంత మాత్రమే ఉందని, తక్షణమే ఎమ్మెల్యే గారు, పాలన యంత్రాంగం స్పందించి దూర ప్రాంతాల నుండి లక్షలాదిగా విచ్చేసే భక్తులకు ఏ రకమైన అసౌకర్యం కలగకుండా చూడాల్సిన బాధ్యత వారి మీద ఉందని శాశ్వత ప్రాతిపదికన డార్మెటరీ నిర్మాణం చేయకపోతే రానున్న రోజుల్లో భారతీయ జనతా పార్టీ పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు. భక్తులు సమర్పించే ఆదాయం కావాలి కానీ వాళ్ల సౌకర్యాలు పట్టవా అని అడిగారు, అదేవిధంగా పార్కింగ్ కూడా చాలా పెద్ద సమస్యగా మారిందని పార్కింగ్ సమస్య లేకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఒక్క భక్తుడు కూడా నీళ్లలో మునిగి చనిపోకుండా చూడాల్సిన బాధ్యత పాలకవర్గానిదే అని ఒకవేళ ఈసారి కూడా ఒక్క భక్తుడు మరణించిన పూర్తి బాధ్యత ప్రస్తుత ప్రభుత్వానికి పాలన యాత్రంగానిదేనని బిజెపి నాయకులు దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు దుర్గయ్య శంకరయ్య చంద్రయ్య బాలయ్య మండల ప్రధాన కార్యదర్శి లక్ష్మణరావు నాగభూషణం మైనార్టీ మోర్చా అధ్యక్షులు గౌస్ కార్యదర్శులు వడ్ల చంద్రశేఖర్ రాజు సంతోష్ గౌడ్ బీజేవైఎం మండల నాయకులు శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

## శివరాత్రి జాతర బందోబస్తు ఏర్పాట్ల పై ట్రాఫిక్ అధికారుల పరిశీలన

పటాన్చెరు నియోజకవర్గం ఫిబ్రవరి 10 తెలంగాణ పత్రిక


శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయంలో రానున్న మహాశివరాత్రి జాతర బందోబస్తు ఏర్పాట్ల నేపథ్యంలో ఆలయ చైర్మన్ సుధాకర్ యాదవ్‌తో కలిసి అడిషనల్ డీసీపీ, ఏసీపీతో పాటు ఇద్దరు ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్లు పార్కింగ్ ప్రాంతాలను పరిశీలించారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని వాహనాల పార్కింగ్, ట్రాఫిక్ క్రమబద్ధీ కరణ పై అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. జాతర సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా సమర్థవంతమైన చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు.



# గాజుల రామారంలో భూకంపం వదంతులు ఆందోళనలో ప్రజలు

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 10:

గాజులరామారం పరిసర ప్రాంతాల్లో భూకంపం సంభవించిందన్న వదంతులు మంగళవారం ఉదయం తీవ్ర కలకలం సృష్టించాయి. ఒక్కసారిగా పెద్ద శబ్దం, భూమి కంపించినట్లు అనిపించడంతో ప్రజలు భయంతో ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. గాజులరామారం, మెట్కానీ గూడ, జీడిమెట్ల ఆదర్శ్ నగర్ ప్రాంతాల్లో మంగళవారం ఉదయం 10:17 గంటల సమయంలో అకస్మాత్తుగా పెద్ద శబ్దం వినిపించింది. కొన్ని సెకన్ల పాటు భూమి అదిరినట్లు అనిపించడంతో స్థానికులు భూకంపమే జరిగిందేమోనన్న అనుమానంతో తీవ్ర భయాందోళనకు గురయ్యారు. పెద్ద శబ్దంతో పాటు కాళ్ల కింద నేల కదిలినట్లు అనిపించడంతో ఏమి జరిగిందో తెలియక పలువురు ప్రజలు ఇళ్ల నుంచి బయటకు వచ్చి వీధుల్లోకి పరుగులు తీశారు. కొద్దిసేపటికి ఈ విషయం గాజులరామారం పరిసర కాలనీల్లో వేగంగా వ్యాపించడంతో భూకంపం వచ్చిందన్న వదంతులు దావానంలా చెలరేగాయి. ఈ ప్రాంతాల్లో గతంలో విస్తారంగా క్వారీ గుంతలు ఉండగా, వాటిని పూడ్చి అనేక కాలనీలను ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ప్రస్తుతం ఉన్న చాలా కాలనీలు కూడా పది నుంచి ఇరవై సంవత్సరాల క్రితం వరకూ క్వారీ ప్రాంతాలుగానే ఉన్నాయని స్థానికులు పేర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో ఎక్కడైనా భారీ భవనాల నిర్మాణం కోసం బ్లాస్టింగ్ జరిగి ఉంటే, దాని ప్రభావంతోనే ఈ శబ్దం రావడంతో పాటు భూమి కంపించినట్లు అనిపించి ఉండవచ్చన్న



అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ ఘటనపై ప్రగతినగర్‌లో ఉన్న సునామీ హెచ్చరికల కేంద్రం ప్రతినిధులను సంప్రదించగా, తమ వద్ద ఎలాంటి భూకంప సంకేతాలు రిక్టర్ స్కేల్‌పై నమోదు కాలేదని స్పష్టం చేశారు. భూకంపం సంభవించలేదని, క్వారీలు లేదా భారీ నిర్మాణ పనుల కోసం నిర్వహించే బ్లాస్టింగ్ కారణంగానే ఇలాంటి అనుభూతి కలగవచ్చని వారు వివరించారు. అధికారికంగా భూకంపం లేదన్న సమాచారం రావడంతో ప్రజలు ఊపిరి పీల్చుకున్నప్పటికీ, క్వారీల నిర్మాణ పనుల వల్ల భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు మళ్లీ జరగవచ్చన్న ఆందోళనను స్థానికులు వ్యక్తం చేస్తున్నారు.

# పెన్షనర్లకు కనీస వేతనం 9 వేలు ఇవ్వాలి

**- పెన్షనర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు నారాయణ రెడ్డి**

**- భవిష్య నిధి ప్రాంతీయ కార్యాలయం ముందు పెన్షనర్ల సంఘం ఆధ్వర్యంలో ధర్నా, వినతి పత్రం అందజేత**

పటాన్చెరు నియోజకవర్గం ఫిబ్రవరి 10 తెలంగాణ పత్రిక

పెన్షనర్లకు కనీస వేతనం తొమ్మిది వేలు ఇవ్వాలని పెన్షనర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు నారాయణరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అల్ ఇండియా యునైటెడ్ యాక్షన్ కమిటీ అఫ్ ఈపి ఎఫ్ పెన్షనర్స్ అసోసియేషన్ (ఏఐయు ఏసిఈపిఎ) కమిటీ మరియు రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు పోరాట ఎజెండాలో భాగంగా, టిఏపీ ఆర్ పిఎ జిల్లా కమిటీ మూడు రోజుల ధర్నా కార్యక్రమంలో భాగంగా రెండవ రోజు జిల్లా కమిటీ సభ్యులతో పాటు ఈపిఎఫ్ పెన్షనర్స్ ఆధ్వర్యంలో మంగళవారం పటాన్ చెరు పట్టణంలోని భవిష్య నిధి ప్రాంతీయ కార్యాలయం ముందు ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ధర్నా నిర్వహించారు అనంతరం భవిష్యనిది ప్రాంతీయ కార్యాలయం ఉప కమిషనర్ సురేంద్ర రావుకు వినతిపత్రం అందజేశారు. అనంతరం పెన్షనర్స్ ఉద్దేసించి రాష్ట్ర అధ్యక్షులు నారాయణ రెడ్డి మాట్లాడుతూ లక్షలాది ఈపీఎఫ్ పెన్షనర్లకు గౌరవప్రదమైన పెన్షన్ ప్రయోజనాన్ని కల్పించడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, పెన్షనర్ల కుటుంబాలు కనీస అవసరాలు తీరక అత్యంత



దయనీయ బతుకులు వెల్లదీస్తున్నారని వాపోయారు. పెన్షనర్లు చేస్తున్న విజ్ఞప్తులు, ధర్నాలు, ఉద్యమాలు, ఆందోళనలు కేంద్ర ప్రభుత్వ వైఖరిలో మార్పు రాకపోవడం శోచనీయమన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం ఆలోచించి పెన్షన్ల హింస వేతనం పెంచాలని లేనిపక్షంలో దేశవ్యాప్త ఉద్యమాలు చేపడతామని ఈ సందర్భం గా హెచ్చరించారు.టిఏపీ ఆర్ పిఎ జిల్లా ప్రధాన కార్యదర్శి బి. రామారావు, జిల్లా వైస్ ప్రెసిడెంట్స్ జె. వెంకటరెడ్డి,ఎం. దేవేంద్రా చారి, ఎం సత్యన్నారాయణ పాటి ,సెక్రటరీస్ బిఎల్ నాయుడు,టి ప్రభాకరరావు, సినియర్ పెన్షనర్‌లు తదితరులు పాల్గొన్నారు.

# మిడ్ మానేర్ ముంపు బాధితుల సమస్యలు పరిష్కారం అవుతాయా

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 10, తెలంగాణ పత్రిక

మిడ్ మానేర్ ముంపు బాధితుల సమస్యలు పరిష్కారం కావటం లేదు. 2005లో మిడ్ మానేర్ ప్రాజెక్టు ముంపునకు గురైన కొదురుపాక గ్రామ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని బాధితులు డిమాండ్ చేస్తున్నారు.

**నష్టపరిహారం మరియు పట్టా ప్యాకేజీలు**

18 సంవత్సరాలు నిండిన యువతకు రూ. 2,04,000 నష్టపరిహారం మరియు రెండు గంటల ప్లాట్ ఇవ్వాలని అప్పటి ప్రభుత్వం హామీ ఇచ్చింది. అయితే ఇప్పటికీ చాలా కుటుంబాలకు నష్టపరిహారం మరియు పట్టా ప్యాకేజీలు అందలేదని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**అక్రమాల ఆరోపణలు**

కొదురుపాక గ్రామంతో సంబంధం లేని రాజస్థాన్, మహారాష్ట్ర వంటి ఇతర రాష్ట్రాల వారికి పట్టా ప్యాకేజీలు అందాయని బాధితులు ఆరోపిస్తున్నారు. అర్హులైన స్థానికులను పక్కన పెట్టి బయటి వారికి పట్టాలు ఇవ్వడం పట్ల వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ వ్యవహారంలో అక్రమాలు జరిగినట్లు బాధితులు ఆరోపిస్తుండగా, కొంతమంది బయటి వ్యక్తులు పట్టా ప్యాకేజీ కోసం లంచం ఇచ్చినట్లు చెప్పుకోవడం ఆందోళన కలిగిస్తోంది.

**ప్రభుత్వం జోక్యం చేసుకోవాలి**

ఈ పరిస్థితిపై ప్రభుత్వం దృష్టి సారించి, నిజమైన ముంపు బాధితులకు న్యాయం చేయాలని బాధితులు డిమాండ్ చేస్తున్నారు. పట్టా ప్యాకేజీలు అందని వారికి వెంటనే అందించాలని, సంబంధం లేని వారికి ఇచ్చిన పట్టాలను రద్దు చేయాలని



వారు కోరుతున్నారు.

**బాధితుల ఆవేదన**

“మా తాతలు, ముత్తాతల కాలం నుంచి ఈ ప్రాంతంలోనే జీవిస్తున్నాము. మా భూములు, ఇళ్లు సర్వస్వం కోల్పోయి రోడ్డున పడ్డాము. ఇప్పుడు ఉండటానికి ఇల్లు లేక, కుటుంబ ప్యాకేజీ రాక, కిరాయి ఇళ్లలో ఉంటూ పని లేక, అప్పులపాలై బిక్కుబిక్కుమంటూ జీవిస్తున్నాము‘‘ అని బాధితులు వాపోతున్నారు.

**పరిష్కారం కోసం పోరాటం**

మిడ్ మానేర్ ముంపు బాధితులు తమ సమస్యల పరిష్కారం కోసం పోరాటం కొనసాగిస్తున్నారు. ప్రభుత్వం తమ సమస్యలను పరిష్కరించి, న్యాయం చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

## మున్సిపాలిటీ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగానికి 18 రకాల గుర్తింపు కార్డుల్లో ఏదైనా తప్పనిసరి

**- జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**

ఏటూరునాగారం, ఫిబ్రవరి 10 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:

ములుగు కొత్త మున్సిపాలిటీ పరిధిలో ఈ నెల 11 తేదీన జరగనున్న మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో, ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించు కునేందుకు పోలింగ్ కేంద్రాలకు వెళ్లే సమయంలో ఓటర్ స్లిప్పుతో పాటు 18 రకాల గుర్తింపు కార్డుల్లో ఏదైనా ఒకటి తప్పనిసరిగా వెంట తీసుకురావాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.తెలిపారు. ఓటర్ల సౌకర్యార్థం ఎన్నికల కమిషన్ అనుమతించిన గుర్తింపు కార్డులలో ఏదైనా ఒకటిని చూపించి ఓటు హక్కును వినియోగించుకోవచ్చని ఆయన స్పష్టం చేశారు. అనుమతించిన 18 రకాల గుర్తింపు కార్డులు ఇవి: ఓటర్ గుర్తింపు కార్డు. ఆధార్ కార్డు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ జాబ్ కార్డు. ఫోటోతో కూడిన పోస్టాఫీస్ / బ్యాంక్ పాస్‌బుక్. కార్మిక మంత్రిత్వ శాఖ జారీ చేసిన హెల్త్ ఇన్సూరెన్స్ స్మార్ట్ కార్డు. డ్రైవింగ్ లైసెన్స్. పాన్ కార్డు. ఫోటోతో కూడిన ఎస్సీ / ఎస్టీ / బీసీ కుల ధృవీకరణ పత్రాలు. భారతీయ పాస్‌పోర్టు. ఫోటోతో కూడిన పెన్షన్ డాక్యుమెంట్ కేంద్ర / రాష్ట్ర ప్రభుత్వాలు జారీ చేసిన ఉద్యోగ గుర్తింపు కార్డు. ఎంపీ / ఎమ్మెల్యే / ఎమ్మెల్సీ అధికారిక గుర్తింపు కార్డు. దివ్యాంగుల గుర్తింపు కార్డు. పట్టాదార్ పాస్ పుస్తకం. రేషన్ కార్డు. ఫోటోతో కూడిన ఆయుధ లైసెన్స్ స్వాతంత్ర్య సమరయోధుల ఐడీ కార్డు ఆర్జీఐ ద్వారా జారీ చేయబడిన ఎన్‌పీఆర్ స్మార్ట్ కార్డు. పై గుర్తింపు కార్డులలో ఏదైనా ఒకటి చూపించి ప్రతి అర్హత కలిగిన ఓటరు తన ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి / కలెక్టర్ దివాకర టి.ఎస్. కోరారు.

## పుష్కర ఘాట్లను ఫీల్డ్ విజిట్ చేసి పూర్తి నివేదిక సమర్పించాలి.

**- గోదావరి నది పుష్కరాలు2027 ఏర్పాట్ల పై సమీక్ష సమావేశం.**

**- జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**

ఏటూరునాగారం, ఫిబ్రవరి 10 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:

పుష్కర ఘాట్లను ఫీల్డ్ విజిట్ చేసి పూర్తి నివేదిక సమర్పించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులను ఆదేశించారు. జూలై 2027లో నిర్వహించనున్న గోదావరి నది పుష్కరాల ఏర్పాట్ల పై మంగళవారం ములుగుజిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.తన ఛాంబర్లో సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ములుగు జిల్లాలోని గోదావరి నది పుష్కర ఘాట్లైన ముళ్ళకట్ట, రామన్నగూడెం, మంగపేట, వెంకటాపురం ప్రాంతాల్లో ఉన్న ఘాట్ల వివరాలు, అక్కడ చేపట్టవలసిన పనులపై సమగ్ర సమాచారం అందించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. గోదావరి నదీ తీర ప్రాంతంలో పుష్కరాల సందర్భంగా భక్తులకు సౌకర్యాలు కల్పించేలా ముందస్తు ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. పుష్కర ఘాట్లను ఫీల్డ్ విజిట్ చేసి పూర్తి నివేదికతో తదుపరి సమావేశంలో చర్చించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ సి హెచ్ మహేందర్ జి, ఆర్డీఓ జిల్లా పంచాయతీ అధికారి, జిల్లా ఫైర్ అధికారి, నీటిపారుదల శాఖ, వైద్య, పర్యాటక శాఖ, ఆర్‌డబ్ల్యూఎస్, డీపీఆర్ఓ, పోలీస్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## సహాజ వనరులైన మట్టిని దోచుకుంటున్న పట్టించుకోని అధికారులు!

**- సిపిఐఎంఎల్ లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 10 తెలంగాణ పత్రిక :

జిల్లాలోని చిట్యాల మండలంలోని నవాబుపేట శివారుకు సంబంధించిన టేకులబోడుగుట్టకు సంబంధించి కొంతమంది అక్రమంగా మట్టిని తరలిస్తు గుట్టనులూటి చేస్తున్న చూసి చూడనట్లుగా అధికారులు వ్యవహరించడంతో ఇష్టానుసారంగా వారి దందా కొనసాగుతుందని ఫిర్యాదు చేసిన పట్టించుకునే వారే లేరని ఆరోపించారు.అక్రమార్కులు వారు తీసుకున్న పర్మిషన్ కంటే ఎక్కువ మొత్తంలో మట్టిని తరలిస్తూ సహజ వనరులను దోచుకుంటున్నారని తెలిపారు. ప్రభుత్వ అధికారులు పట్టించుకోకుం ఆయన ఆరోపించారు. అక్రమ మట్టి తరలింపు విషయం అధికారులకు తెలిసినా కూడా నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్ల సహజ వనరుల లూటీ తో భవిష్యత్తులో పర్యావరణం దెబ్బతింటుందని దాంతో మానవ మనుగడకు ముప్పు ఏర్పడుతుందన్నారు. పర్యావరణముప్పుతో సకాలంలో వర్షాలు కురవక పంటలు పండక మానవ జీవనానికి ప్రమాదం వాటిల్లుతుందని తెలిపారు. టేకుల బోడు గుట్టను అక్రమంగా పట్టాలు చేయడం దాని పక్కన ఉన్న విస్తారంగా ఉన్న భూములపై సర్వే నిర్వహించి ప్రభుత్వ భూములను కాపాడాలని మట్టి అక్రమార్కుల దందాపై తక్షణమే చర్యలు చేపట్టి వారి పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## మృతుడి కుటుంబానికి ఎస్ఆర్ ఫౌండేషన్ ఆర్థిక సహాయం అందజేత



కామారెడ్డి ,ఫిబ్రవరి 10, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా బిబిపేట మండలం ఉప్పార్పల్లి గ్రామానికి చెందిన పిట్ల రాజయ్య మరణించడంతో, వారి ఖర్మకాండల నిమిత్తం ఎస్సార్ ఫౌండేషన్ (సుభాష్ రెడ్డి) ద్వారా కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ సభ్యులు కుటుంబానికి తమ సానుభూతిని తెలియ జేసి, ఇలాంటి సమయంలో అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప్పార్పల్లి గ్రామ సర్పంచ్ , వార్డు సభ్యులు, జనగామ గ్రామ ఉప సర్పంచ్ స్వామి, ఎస్సార్ ఫౌండేషన్ సభ్యులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ వీరగోని రాజ్ కుమార్ ఆధ్వర్యంలో గీసుగొండ గ్రామంనుండి కోతుల తరలింపు



పరకాల/గీసుకొండ/ ఫిబ్రవరి 10 తెలంగాణ పత్రిక

గీసుగొండ గ్రామంలో సర్పంచ్ వీరగోని రాజ్ కుమార్ సారథ్యంలో కోతుల తరలింపు కార్యక్రమం విజయవంతంగా ప్రారంభించబడింది. ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ కోట ప్రమోద్ ,స్థానిక పాలకవర్గ సభ్యులు, గ్రామ ప్రజలు, పంచాయతీ కార్యదర్శి రాజేంద్ర ప్రసాద్ పాల్గొన్నారు. క్రమం పద్ధతిగా, సర్పంచ్ వీరగోని రాజ్ కుమార్ నాయకత్వంలో గ్రామ ప్రజల భద్రత కోతుల బెడద తొలగించడం ప్రధాన లక్ష్యంగా పెట్టి, ముందస్తుగా ఆ కోతులను పట్టే సిబ్బందికి కొంత ప్రోత్సాహక నిధులు సమకూర్చడం జరిగింది. ఈ చర్య ద్వారా కార్యక్రమం సక్రమంగా, భద్రతతో ప్రజల సౌలభ్యాన్ని కాపాడుతూ కొనసాగించబడింది. సర్పంచ్ వీరగోని రాజ్ కుమార్ సమన్వయ నైపుణ్యం, ప్రజల పట్ల ఉన్న నిబద్ధత భద్రతా చర్యల పట్ల జాగ్రత్త ఇది మరోసారి స్పష్టం గా చూపించింది. గ్రామస్థులు సురక్షితంగా, సక్రమంగా కోతుల తరలింపును చూడగలిగేలా ఏర్పాట్లు చేయడం ద్వారా సర్పంచ్ వ్యక్తిగత ప్రతిబద్ధత ప్రతిబింబించింది. ఈ కార్యక్రమం విజయవంతంగా సాగినందుకు, గ్రామ ప్రజలు, పాలకవర్గ సభ్యులు, పంచాయతీ కార్యదర్శి సమస్త సిబ్బంది సంతృప్తి వ్యక్తం చేశారు.

# గ్రామాభివృద్ధికి అధికారులు సహకరించాలి



ముధోల్:10 ఫిబ్రవరి(తెలంగాణ పత్రిక)

గ్రామాభివృద్ధికి అధికారులు సహకరించాలని ముధోల్ మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ షబానా- ఎజాజోద్దీన్ అన్నారు.నియోజకవర్గ కేంద్రమైన ముధోల్ లో మంగళవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన గ్రామ సభకు సంబంధిత శాఖలాధికారులు గైర్హాజరు కావడంతో సర్పంచ్ మండిపడ్డారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గ్రామాభివృద్ధి సంబంధిత శాఖల అధికారులతోనే సాధ్యమవుతు ఒదన్నారు. ముఖ్య శాఖలైన రెవెన్యూ, ఉపాధి హామీ,పి ఆర్, హెల్త్, హార్టికల్చర్,విద్యుత్ తోపాటు తదితరశాఖల అధికారులు హాజరు కాకపోవడం ఏమిటని అన్నారు. గ్రామ ప్రజల సమస్యలను గ్రామసభలోనే పరిష్కరించ వచ్చని అన్నారు. అధికారులు సమన్వయంతో కలిసి పనిచేస్తేనే గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దా గలుగుతామని కోరారు.

# శ్రీ రంగాపురం పట్టణ కేంద్రానికి బస్సు సౌకర్యం కల్పించండి

- శ్రీ రంగపూర్ గ్రామ సర్పంచ్ మద్దిలేటి



10 ఫిబ్రవరి(తెలంగాణ పత్రిక)

TGSRTC వనపర్తి డిపో DM ని కలిసిన వనపర్తి జిల్లా కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు, టిపిసిసి బిసి విభాగం ఉపాధ్యక్షులు రాజేంద్ర ప్రసాద్ యాదవ్ మరియు శ్రీ రంగపూర్ గ్రామ సర్పంచ్ మద్దిలేటి. మంగళవారం TGSRTC వనపర్తి డిపో మేనేజర్ దేవేందర్ గౌడ్ ని కలిసి మండల కేంద్రానికి బస్సు సౌకర్యం కల్పించాలని వినతిపత్రం అందచేశారు. మండల ప్రజలకు మరియు ఎంతో ప్రసిద్ధి చెందిన శ్రీశ్రీశ్రీ రంగనాయక స్వామి వారి దేవాలయం ఉంది అక్కడికి ప్రతిరోజూ ఎంతో మంది భక్తులు వస్తుంటారు కానీ బస్సు సౌకర్యం లేక చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కావున ప్రభుత్వం వెంటనే చొరవ చూపి మండల కేంద్రానికి బస్సు సౌకర్యం కల్పించాలని వారిని కోరారు. మేనేజర్ మాట్లాడుతూ కచ్చితంగా మండల కేంద్రానికి బస్సులు వచ్చే విధంగా కృషి చేస్తానాని హామీ ఇచ్చారు.వారితో పాటు శ్రీ రంగపూర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు యం.గంగాధర్ యాదవ్ గారు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సిద్ధరామేశ్వర స్వామి ఆలయంలో దర్శన సమయపాలన బోర్డ్ సౌకర్యాలపై భక్తుల వినతి



భిక్కనూరు ఫిబ్రవరి 10 (తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి)

భిక్కనూరు పట్టణంలోని ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రం శ్రీ సిద్ధరామేశ్వర స్వామి స్వయంభు లింగ మహాక్షేత్రంలో భక్తుల సౌకర్యం కల్పించే విధంగా దర్శన సమయపాలన తెలియజేసే అధికారిక సమయపాలన బోర్డు ఏర్పాటు చేయాలని ప్రస్తుతం ఉన్న సౌకర్యాల లోపాలను సరిచేయాలని స్థానిక భక్తులు దేవాలయ శ్రీధర్ దృష్టికి తీసుకొచ్చారు, ఈ ప్రసిద్ధిగాంచిన దేవాలయంలో సమయపాలన చూచికు బోర్డులేక భక్తులు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని సమయం గురించి స్పష్టత లేకుండా టికెట్ కౌంటర్ కూడా నిర్ణీత సమయానికి తెచ్చుకోకుండా పోవడం వల్ల భక్తులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని అదేవిధంగా ఆలయ ప్రాంగణంలోని సరైన వసతులు లేకపోవడం వల్లభక్తులు ముఖ్యంగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వారికి తీవ్ర అసౌకర్యం గురవుతున్నారు, ఈ విషయాన్ని ఎవరికి వ్యతిరేకంగా కాకుండా భక్తుల సౌకర్యం కోసం ఆలయ పున!నిర్మాణ కమిటీ శ్రద్ధ వహించి భక్తుల కోసం అని ఏర్పాట్లు చేయాలని, స్థానిక టీజీవీబీ మండల అధ్యక్షుడు దేవుని భరతరాజ్ ముదిరాజ్ ప్రతినిధులు కలిసి దేవాలయ ఈవో శ్రీధర్ కు వినతి పత్రం అందజేశారు.

# బ్యాలెట్ బాక్సుల పంపిణీ కేంద్రాలను పరిశీలించిన జిల్లా ఎస్పీ

- ప్రజలు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి
- ఎస్పీ రోహిత్ రాజు

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 10



జిల్లాలోని కొత్తగూడెం కార్పొరేషన్,ఇల్లందు,అశ్వారావుపేట మున్సిపాలిటీలకు బుధవారం జరగనున్న పోలింగ్ నేపథ్యంలో పటిష్టమైన పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు తెలిపారు. ఇందులో భాగంగా పాల్వంచలోని అనుబోస్ ఇంజనీరింగ్ కళాశాల నందు ఏర్పాటు చేసిన బ్యాలెట్ బాక్సుల పంపిణీ కేంద్రాలను జిల్లా ఎస్పీ పరిశీలించారు.అక్కడ విధులలో ఉన్న అధికారులు,సిబ్బందికి పలు సూచనలు చేశారు ఎలాంటి అవాంఛనీయ సంఘటన లు చోటు చేసుకోకుండా పోలింగ్ కేంద్రాల వద్ద 1200 మందితో భద్రతా ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు.నిబంధనలను ఉల్లంఘించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.పోలింగ్ కేంద్రాల పరిసరాలలో నిరంతర నిఘా కొరకు ప్రత్యేక బృందాలను నియమించడం జరిగిందన్నారు.ఓట్ల లెక్కింపు కేంద్రమైన పాల్వంచ అనుబోస్ కళాశాల పరిసర ప్రాంతాలను డాగ్స్ స్క్వాడ్, బాంబుస్క్వాడ్‌తో నిరంతరం తనిఖీలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని అన్నారు. ప్రజలు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు.

# దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె జయప్రదం చేయండి కార్మిక సంఘాలు

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి తెలంగాణ పత్రిక 10/02/26



ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె జయప్రదం చేయాలని సిఐటియూ, టియూసిఐ, ఐఫ్‌టియూ జిల్లా అధ్యక్షులు ఉప్పేర్ నరసింహ, సి.హనుమంతు, జమ్మిచెడు కార్తీక్ కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు.మంగళవారం జిల్లా కేంద్రంలోని స్థానిక సిఐటీయు జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీజేపీ అనుసరిస్తున్న కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఫిబ్రవరి 12న 10 కేంద్ర కార్మిక సంఘాలు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు పిలుపునిచ్చాయని తెలిపారు. జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీలలో ఈ సమ్మె జరుగుతుందని సమ్మెలో కార్మిక వర్గం అధిక సంఖ్యలో పాల్గొని బిజెపి అనుసరిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా నిరసనను వ్యక్తం చేయాలని కోరారు. కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని, ఉత్పత్తి చేసిన సంపద శ్రమజీవులకే దక్కాలని, సంపదను వికేంద్రీకరించాలని, ప్రభుత్వ రంగ సంస్థల మూసివేత ఆపాలని, కాంట్రాక్ట్ అండ్ అవుట్సోర్సింగ్ వ్యవస్థను రద్దుచేసి ప్రతి ఒక్క కార్మికుని ప్రభుత్వ ఉద్యోగిగా గుర్తించాలని, అంతవరకు కనీస వేతనం 26,000 అమలు చేయాలని, పెరుగుతున్న నిత్యవసర వస్తువుల ధరలు తగ్గించాలని, కార్మికులు ప్రజల కొనుగోలు శక్తిని పెంచాలని, విత్తన విద్యుత్ బిల్లులకు సవరణలు ఆపాలని, తదితర అనేక డిమాండ్లతో ఈ దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బిజెపి అధికారంలోకి వచ్చిన గత 12 సంవత్సరాల కాలంలో పెట్టుబడిదారులు కార్పొరేట్ శక్తులకు లక్షల కోట్ల రుణాలను మాఫీ చేస్తూ, పేద మధ్య తరగతి, కార్మికులకు వ్యతిరేకమైన విధానాల అనుసరిస్తున్నదని తెలిపారు. కార్మికులకు భద్రత కల్పించకుండా, సంక్షేమాలు అమలు చేయకుండా నిర్బంధ నియంతృత్వ దౌర్జన్యపూరిత విధానాలతో శ్రమ దోపిడిని నిరాటంకంగా కొనసాగించడానికి చేస్తున్న విధానాలకు వ్యతిరేకంగానే ఈ సమ్మెను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 12 నిర్వహించే జాతీయ సార్వత్రిక సమ్మె చారిత్రాత్మకమైనదని, ఈ సమ్మెల ప్రతి కార్మికుడు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో జిల్లా కార్యదర్శి కృష్ణ, హలీం పాషా పాల్గొన్నారు.

# కన్నీటి సంద్రంలో కమ్మని ఓదార్పు

- నిజమైన ప్రజానాయకత్వం అంటే ఇది.....
- కొమ్మాలలో బాలకిషోర్ రెడ్డి మానవీయ స్పందన!

పరకాల/గీసుకొండ/ ఫిబ్రవరి 10 తెలంగాణ పత్రిక







గీసుగొండ మండలం లోని కొమ్మాల గ్రామాన్ని వరుస విషాదాలు కుదిపేసిన వేళ.. ఆ బాధిత కుటుంబాలకు "మేమున్నాం" అంటూ కొండంత ధైర్యాన్ని అందించారు అల్లం బాలకిషోర్ రెడ్డి .నాయకుడంటే.. నీడలా తోడుండేవాడు! వరుస మరణాలతో పుట్టెడు దుఃఖంలో ఉన్న గాదం కొమ్మాలు, తాళ్లపల్లి సమ్మక్క, బస్కే సరోజన, సాయిలి మల్లక్క, ఉంద్రాటి లక్ష్మి, వలుగుల కాంతమ్మ, బొడిగె వెంకట నర్సు కుటుంబాలను పరామర్శించి, మానవత్వాన్ని చాటుకున్నారు.ఆర్థిక భరోసా జిల్లా నాయకులు అల్లం మర్రెడ్డి చేతుల మీదుగా, బాలకిషోర్ రెడ్డి తరఫున 7 బాధిత కుటుంబాలకు 35,000 (ఒక్కొక్కరికి 5,000) తక్షణ ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కలిసి నడిచిన ప్రజాప్రతినిధులు- నాయకులు,ఈ కష్ట సమయంలో గ్రామ సర్పంచులు, ఉప సర్పంచులు వార్డు సభ్యులు రాజకీయాలకు అతీతంగా ఏకతాటి పై నిలిచి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కొమ్మాల గ్రామ సర్పంచ్ కన్నెబోయిన యమునా ప్రవీణ్ యాదవ్ , ఉప సర్పంచ్ బట్టమేకల శివకుమార్ , దసురు తండా సర్పంచ్ కేలోతు అమృత బిక్షపతి వార్డు సభ్యులు & నాయకులు మండల రవి, జూలూరి సుమన్, బస్కే మనీ, గుల్లపల్లి బుచ్చిబాబు, తంగేళ్ల పెళ్లి యశ్వంత్, సాంబయ్య, రాజిరెడ్డి, సాయిలి మధు, మాధసి రాంబాబు, తుప్పరి వికాస్, ఉదయ్ ఇతర యువజన నాయకులు కొమ్మాల గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. పదవులు ఉన్నా లేకపోయినా.. ప్రజల గుండెల్లో నిలిచేవాడే నిజమైన నాయకుడు. రాజకీయాలకు తావు లేకుండా, మానవత్వమే ప్రాణంగా అల్లం బాలకిషోర్ రెడ్డి చేసిన ఈ సహాయం గ్రామ ప్రజల హృదయాలను హత్తుకుంది.విషాదంలో వెన్నంటే ఉంటూ.. ధైర్యాన్ని నింపిన "అల్లం" సైన్యం! అల్లం బాల కిషోర్ రెడ్డి యువ సైన్యం

# మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిల తోనే కోదాడ సర్వముకాభివృద్ధి

- కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించండి
- వ్యవసాయ మార్కెట్ చైర్ పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్

కోదాడ : ఫిబ్రవరి 10 (తెలంగాణ పత్రిక)



కోదాడ పట్టణంలో జరిగే మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేస్తున్న కౌన్సిలర్ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోదాడ పట్టణ ప్రజలను వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్ కోరారు. మంగళవారం చైర్పర్సన్ మాట్లాడుతూ. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి నాయకత్వం లో జవహర్ నవోదయ ఇంటిగ్రేటెడ్ స్కూల్, నూతన బస్ స్టేషన్, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, 20 కోట్ల రూపాయలతో తాగునీటి సమస్య పరిష్కారం కోర్టు భవనం 100 పడకల ఆసుపత్రి అదేవిదంగా రోడ్ల వెడల్పు అంతర్గత సిసి రోడ్లు చేయడమే కాకుండా కోదాడలో ప్రశాంతమైన వాతావరణం ప్రజలు జీవించే విధంగా చూస్తూ యువకులను గంజాయి కి అలవాటు కాకుండా మహమ్మారిని తరిమి కొట్టి కోదాడలో అవినీతికి తావు లేకుండా అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నారని చైర్పర్సన్ తెలిపారు తాగునీరు సాగునీరు విద్యా వైద్యం శాంతి భద్రతల పరిరక్షణతో కోదాడని అగ్రగామిగా నిలుపుతారన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సన్న బియ్యం రేషన్ కార్డు ఉచిత కరెంటు ఉచిత బస్సు 500 రూపాయలకే వంటగ్యాస్ రైతులకు రుణమాఫీ 70 వేల పైచిలుక ఉద్యోగ అవకాశాలు కల్పించి తెలంగాణ రాష్ట్ర ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమానికి పట్టణ ప్రజలు పట్టం కట్టాలని చైర్పర్సన్ ప్రకటనలో కోరుతూ తెలిపారు.

# 28వ వార్డులో రజిని భారతి గెలుపు ఖాయమే

- ప్రజాసేవే ధ్యేయంగా గతంలో నర్సంపేట సర్పంచ్ గా సేవలు
- స్వయంకృషి పట్టుదలతో అనేక సంక్షేమ,మహిళా సాధికారిత కార్యక్రమాలు
- 28 వ వార్డును కౌన్సిలర్ గా ఆశీర్వదించండి..మోడల్ వార్డుగా అభివృద్ధి చేస్తా..
- నర్సంపేట 28 వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చిలువేరు రజిని భారతి రమేష్



నర్సంపేట ఫిబ్రవరి 10 తెలంగాణ పత్రిక

వరంగల్ జిల్లా నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలో జరుగుతున్న ఎన్నికలలో 28వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి చిలువేరు రజినీ భారతి రమేష్ గెలుపు ఖాయమే అయ్యింది. ప్రజాసేవే ధ్యేయంగా గత 30 సంవత్సరాలుగా రజని భారతి రమేష్ కుటుంబం నర్సంపేట పట్టణంలో సుపరిచితులే. గతంలో నర్సంపేట మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గా రజినీ భారతి ప్రజలకు అనేక విధాలుగా సేవలు అందించారు. తన భర్త వ్యాపారవేత్త చిలువేరు రమేష్ సహకారంతో స్వయంకృషి పట్టుదలతో ప్రజలకు సేవలు చేస్తూ... అనేక మహిళ సమన్వయ సమితి, సంక్షేమ,మహిళా సాధికారిత కార్యక్రమాలు నిర్వహించి ఉత్తమ మహిళగా రజనీభారతి ప్రశంసలు పొందారు. చిలువేరు రజినీ భారతి రమేష్ కుటుంబం నిత్యం ప్రజల వెంట ఉంటూ వారికి చేదోడువాదోడుగా సహకారాలు చేస్తున్నారు. అధికార కాంగ్రెస్ పార్టీ నుండి కౌన్సిలర్ అభ్యర్థిగా 28వ వార్డులో బరిలోకి దిగిన రజనీభారతి గత వారం రోజులుగా గడపగడపన ప్రచారం చేపట్టగా ఆ వార్డు ప్రజలు ఆమెకు స్వాగతాలు పలుకుతూ రజనీ భారతి గెలుపుకు మద్దతుపలికారు. 28వ వార్డులో కాంగ్రెస్ పార్టీతో కలిపి ప్రముఖ పోటీ ఉన్నప్పటికీ రజిని భారతి వైపే ప్రజలు మొగ్గుచూపుతూ ఆమె గెలుపు ఖాయమే అని ప్రజలు మద్దతు తెలుపుతున్నారు.

**28వ వార్డు ప్రజల అభివృద్దే నా లక్ష్యం..**

నా వార్డు ప్రజల అభివృద్ధే లక్ష్యమని 28 వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చిలువేరు రజిని భారతి రమేష్ తెలిపారు. గతంలో నర్సంపేట మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గా ప్రజలు అవకాశం ఇస్తే.. వారి అభివృద్ధే లక్ష్యంగా ఎనలేని సేవలు అందించానని అన్నారు. నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఇప్పటికే రూ.80 కోట్ల నిధులతో ప్రధాన అంతర్గత సిసి రోడ్లు డ్రైనేజీలను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ క్రమంలో 28 వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా చెయ్యి గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదిస్తే పట్టణంలోని అన్ని వార్డులలో.. 28వ వార్డును మోడల్ వార్డుగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని వార్డు ప్రజలకు హామీ ఇచ్చారు.ప్రజల నుండి ఏలాంటివి ఆశించకుండా వార్డు ప్రజలకు ఇందిరమ్మ ఇండ్లతో పాటు అన్ని సంక్షేమ పథకాలు అందించేందుకు పూర్తి స్థాయిలో ఎమ్మెల్యే మాధవరెడ్డి సహకారంతో అందిస్తానని,చెయ్యి గుర్తుకు ఓటేసి ఆశీర్వదించాలని 28వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చిలువేరు రజిని భారతి రమేష్ ప్రజలను కోరారు.

# భారత్ అమెరికా వ్యవసాయ, వాణిజ్య ఒప్పందాన్ని వ్యతిరేకిద్దాం

- ఉపాధి హామీ చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలి.
- వ్యవసాయం రంగం లో స్వామీనాథ్ సిఫారసులను అమలు చేయాలి
- తెలంగాణ ప్రజా ఫ్రంట్ కరీంనగర్ జిల్లా ప్రధానకార్యదర్శి అయిందాల అంజన్న



వీణవంక ప్రతినిధి, ఫిబ్రవరి 10( తెలంగాణ పత్రిక)

ఫిబ్రవరి 12న జరగనున్న సార్వత్రిక సమ్మెకు తెలంగాణ ప్రజా ఫ్రంట్ కరీంనగర్ జిల్లా కమిటీ సంపూర్ణ మద్దతు తెలుపుతుంది. కేంద్ర ప్రభుత్వం అమెరికాతో కుదుర్చుకున్న వ్యవసాయ, వాణిజ్య ఒప్పందం దేశ రైతాంగానికి తీవ్ర నష్టం కలిగించేలా ఉందని వారు ఓ ప్రకటనలో తెలిపారు. అమెరికాలో పండించిన పత్తి, సోయాబీన్, మొక్కజొన్న, పప్పుధాన్యాలు, పాలు తదితర ఉత్పత్తులపై దిగుమతి సుంకాన్ని పూర్తిగా సున్నాకు తగ్గించడం ద్వారా భారత రైతులను మార్కెట్ నుంచి తప్పించే కుట్ర జరుగుతోందని విమర్శించారు. అమెరికా ప్రభుత్వం అక్కడి రైతులకు భారీ సబ్సిడీలు ఇస్తూ వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేస్తుంటే, మన దేశంలో మాత్రం రైతులకు గిట్టుబాటు ధరలు లేవని, మోదీ ప్రభుత్వం స్వామినాథన్ కమిషన్ సిఫారసులు అమలు చేయడం లేదని ఆరోపించారు. దేశంలో దాదాపు 20 కోట్ల రైతు కుటుంబాలు వ్యవసాయంపై ఆధారపడి ఉన్నాయని,రోజుకు సగటున 31 మంది రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్న పరిస్థితుల్లో ఈ ఒప్పందం గ్రామీణ ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. మూడు వ్యవసాయ చట్టాల రద్దు సమయంలో ఇచ్చిన హామీలు ఇప్పటివరకు అమలు కాలేదని, కొత్త విబిజీఆర్ఏంజీ బిల్లు ఎత్తి వేసి పాత చట్టం ప్రకారం ఉపాధి హామీ పథకాన్ని యధావిధిగా కొనసాగించాలని దానికి బడ్జెట్ పూర్తిగా కేంద్రమే భరించాలని, విత్తన బిల్లు, 2025 విద్యుత్ సవరణ బిల్లు, నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. 12న జరగనున్న సార్వత్రిక సమ్మెలో రైతులు, వ్యవసాయ కూలీలు, కార్మికులు,ప్రజాస్వామిక వాదులు, విద్యార్థులు, మేధావులు, మహిళలు అన్ని వర్గాల శ్రామిక ప్రజలు పాల్గొని కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలని, సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని ప్రజలను కోరారు.

# దొంగతనం కేసులో ఇద్దరు నిందితుల అరెస్ట్






- 30 తులాల వెండి ఆభరణాలు స్వాధీనం

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 10, తెలంగాణ పత్రిక

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం వరదవెల్లి గ్రామంలో జరిగిన దొంగతనం కేసును పోలీసులు ఛేదించారు. ఈ కేసులో ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు వేములవాడ రూరల్ సి.ఐ శ్రీనివాస్ తెలిపారు.వరదవెల్లి గ్రామానికి చెందిన కొంకటి తిరుపతి ఇంట్లో 07-02-2026 తెల్లవారు జామున గుర్తుతెలియని వ్యక్తులు తాళం పగులగొట్టి ఇంట్లోకి చొరబడి వెండి పూజా వస్తువులు, ఆభరణాలు దొంగిలించారు. ఈ ఘటనపై బాధితుడు బోయినిపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, ఎస్.ఐ రమాకాంత్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. సంఘటనా స్థలంలో లభించిన ఆధారాలు, సాంకేతిక పరిజ్ఞానం ఆధారంగా పోలీసులు నిందితులను గుర్తించారు. వారిలో ఏ-1: కంచు శివ శంకర్ (20), తండ్రి: కృష్ణ, వృత్తి: మొబైల్ రిపేర్ షాప్ ఉద్యోగి, ముస్త్యాల గ్రామం, చేర్యాల మండలం, సిద్దిపేట జిల్లా. ఏ-2: సామల్ల బాలకిషన్ (30), తండ్రి: దేవయ్య, వృత్తి: టీ స్టాల్ నిర్వాహకుడు, సంజీవయ్య నగర్, సిరిసిల్ల (ప్రస్తుతం వేములవాడ సుబాష్‌నగర్)గా గుర్తించారు. బోయినిపల్లి ఎస్.ఐ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక బృందాలు గాలింపు చేపట్టగా, కోదురుపాక చౌరస్తా వద్ద బస్సు కోసం వేచి ఉన్న సమయంలో నిందితులను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి 30 తులాల వెండి ఆభరణాలు స్వాధీనం చేసుకుని, న్యాయస్థానంలో హాజరుపరచి రిమాండ్‌కు తరలించారు. త్వరితగతిన కేసును ఛేదించిన ఎస్.ఐ రమాకాంత్, ఫింగర్ ప్రింట్ ఎస్.ఐ క్రాంతి, సిబ్బంది కోటి, లక్ష్మీనారాయణ, సుధాకర్, వెంకటేష్‌లను వేములవాడ రూరల్ సి.ఐ ప్రత్యేకంగా అభినందించారు.ఈ సందర్భంగా సి.ఐ మాట్లాడుతూ, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, గ్రామాల్లో అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

## ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి

- జిల్లా ఎన్నికల అధికారి & జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

కామారెడ్డి, ఫిబ్రవరి 10, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



2వ సాధారణ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో బుధవారం (11వ తేదీ) జరగనున్న పోలింగ్ రోజున కామారెడ్డి జిల్లాలో బిచ్కుంద, ఎల్లారెడ్డి ,బాన్సు వాడ, కామారెడ్డి మున్సిపాలిటీల పరిధిలో అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును తప్పక వినియోగి ంచుకోవాలని కామారెడ్డిజిల్లా ఎన్నికల అధికారి,జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. ఎన్నికల కోసం నోటిఫై చేయబడిన ప్రాంతాల్లో ఉన్న ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలు, దుకాణాలు, కర్మా గారాలలో పనిచేసే ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించుకు నేందుకు వీలుగా వేతనంతో కూడిన సెలవు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. అలాగే, అన్ని ప్రభుత్వ కార్యాలయాలు , స్థానిక సంస్థలకు స్థానిక సెలవు ప్రకటించడం జరిగిందని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో భాగస్వాములుగా ప్రతి ఓటరు బాధ్యతగా తమ ఓటు హక్కును వినియోగించు కోవాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

## హంగార్గలో అఖండ హరినామ సప్తహ ప్రారంభం



పోతంగల్ తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 10.

పోతంగల్ మండలంలోని హంగర్గా గ్రామంలోని బీసీ కాలనీ (గుట్ట) హనుమాన్ ఆలయం వద్ద అఖండ హరినామ సప్తహా కార్యక్రమం అత్యంత భక్తిశ్రద్ధల మధ్య వైభవంగా ప్రారంభమైంది. ఏడు రోజుల పాటు నిరంత రాయంగా సాగే ఈ ఆధ్యాత్మిక ఉత్సవం కోసం ఆలయ పరిసరాలను భక్తులు శోభాయమానంగా తీర్చిదిద్దారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో భజన మండలి సభ్యులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని తాళాలు, మృదంగ వాయిద్యాలతో హరినామ సంకీర్తనలు చేపట్టారు. భక్తి పారవశ్యంతో సాగిన ఈ కీర్తనలు ఆధ్యాత్మిక వాతావరణాన్ని నింపాయి. ఈ సప్తహా ముగిసే వరకు ప్రతిరోజూ ప్రత్యేక పూజలు, సామూహిక భజనలు మరియు ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ పవిత్ర కార్యక్రమంలో గ్రామ ప్రజలందరూ పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని స్థానిక సర్పంచ్ నీరడి ఉదయ్ భాస్కర్ భక్తులకు గ్రామస్తులకు కోరారు.

## ఫోరెన్సిక్ ల్యాబ్ అగ్ని ప్రమాదం.. ఓటుకు నోటు కేసు డాక్యుమెంట్ల పై స్పందించిన డీజీపీ




తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 10.

నాంపల్లిలోని ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్‌లో ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదంపై విచారణ జరుగుతోందని తెలంగాణ రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి తెలిపారు. ఈ ప్రమాదం ఎలా జరిగిందో విచారణ జరుపుతున్నామని అన్నారు. ఓటుకు నోటు కేసులో కీలకమైన ఫైల్స్ తగలబడిపోయాయనే ప్రచారంలో వాస్తవం లేదని అన్నారు. 2015 నాటి ఈ కేసులో ఆధారాలను 2021లోనే కోర్టుకు సమర్పించినట్లు తెలిపారు. ఫోన్ ట్యాపింగ్ కేసులోనూ అన్నీ పరిశీలించాకే నివేదికలు ఇచ్చామని అన్నారు. రేపు తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. పోలింగ్ కేంద్రాల్లో 100 శాతం వెబ్ కాస్టింగ్ ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఓటర్లు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. తెలంగాణ రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల పోలింగ్‌కు అన్ని ఏర్పాట్లు చేశామని, హైదరాబాద్ మినహా రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికల కోడ్ అమల్లో ఉందని డీజీపీ వెల్లడించారు. బందోబస్తు కోసం ఇతర శాఖల నుంచి మూడు వేల అదనపు బలగాలను రప్పించామని అన్నారు. ఎన్నికల నేపథ్యంలో ఇప్పటి వరకు 1,183 లైసెన్స్ ఆయుధాలను స్వాధీనం చేసుకున్నామని... 4,318 మందిని బైండోవర్ చేశామని, 398 మందికి నాన్-బెయిల్ వారెంట్లు జారీ చేశామని వెల్లడించారు. నాలుగు రాష్ట్రాల సరిహద్దుల్లో 20 చెక్ పోస్టులను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రాష్ట్రంలో 55 చెక్ పోస్టులు ఉన్నాయని అన్నారు. ఇప్పటి వరకు రూ.3.09 కోట్ల నగదును స్వాధీనం చేసుకున్నామని డీజీపీ తెలిపారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘనకు సంబంధించి 142 కేసులు నమోదు చేశామని అన్నారు. 181 ఫ్లయింగ్ స్క్వాడ్‌లను సిద్ధం చేశామని అన్నారు. మక్తల్‌లో బీజేపీ అభ్యర్థి మహదేవప్ప ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులకు ఫిర్యాదు అందిందని, కేసు నమోదు చేసుకుని, దర్యాప్తు చేస్తున్నామని అన్నారు.